Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 49 Issue No : 49 | శనివారం Saturday | మే 23, 2026 23 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana





# సమాచార శాఖనా మజాకానా..



» సమాచార శాఖను చెండాలం చేశారు.. » ఆ చెండాలాన్ని ఇతరులపై నెట్టేసారు..

» నా పని అయిపోయిందని వెళ్లిపోయారు..
» సమాచార శాఖతో ప్రత్యక్ష సంబంధాలు తెగిపోయాయి..
» కానీ సమాచార శాఖ గ్రూపుల్లో మాత్రం అమ్మగారు ఉన్నారు.. » ఉద్యోగం అయిపోయాక కూడా అన్ని ఆమెకు తెలుస్తున్నాయి.. » ఇందులో రహస్యం లేకపోయిన... » వాళ్ళు వెలగబెట్టిన తీరు అమోఘం కదా.. » ఇక ఎన్టీఆర్ జిల్లాను సంతగా చేసి.. » సన్మానాలు చేయించుకుని సర్వీస్ ముగించుకున్నా.. » జర్నలిస్ట్ కోసం ఏర్పాటు చేసిన గ్రూపుల్లో వారుండలా.. - అంటే ఇంకా వారి పెత్తనం ఉంటుందని అనడంలో తప్పుందా.. » జోన్2 మాజీ ఆర్జేడీ స్వర్ణలత, ఎన్టీఆర్ జిల్లా మాజీ ఉద్యోగి వివి ప్రసాద్ ల ప్రస్థానం ఉండాల్సిందే నా.. » గ్రూపుల్లో ఉన్న జర్నలిస్ట్ లలో కొన్ని గూడుపుఠానీలున్నా.. » బాధ్యత గల అధికారులు రిమోవ్ చేయలేదు.. » నైతిక బాధ్యత వహించి వారు తప్పుకోలేదు.. » ఇవన్నీ ప్రశ్నించే వాడే తప్పుడు వాడవుతుంటుంటే.. » దొంగే దొంగ దొంగ అన్నట్లు కాదా అని అనకూడదా.. - అలా అనడం కూడా అంతా నేరమేనా..
» ఆహా ఓహో అని చప్పట్లు కొట్టాలేమోమరీ... » అలా కొడితే కలం గులాం గిరి చేసి నట్లే కాదా..
» వారి వారి శాఖలో ఎన్ని తప్పులైన జరగచ్చు.. » ఆదేమిటని అడగడమే అన్యాయం అవుతుంటే..
» ఈ కలమెందుకు కట్టెలలో కాల్చడానికా.. » కలానికెంత కానీ కాలమొచ్చేనో..




(రామమోహన్ రెడ్డి)

సత్యం వద అని వేదం చెబుతుంది. అంటే సత్యమునే చెప్పుము అని అర్థం. సత్యవాక్పరిపాలన కోసం శ్రీరాముడు పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం చేశాడు. హరిశ్చంద్రుడు సత్యం కోసం భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. ఆధునిక యుగంలో కూడా సత్యానిని ఉన్న ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ. వీరు నేటికీ మనకు ఆదర్శప్రాయులు. సత్యం పలకడం వల్ల తాత్కాలిక కష్టాలు ఎదురైనా చివరికి విజయం మాత్రం తథ్యం. అసత్యవాది క్షణిక సుఖాలను, భోగాలను అనుభవించవచ్చును. అది కొన్నాల్లు మాత్రమే. చివరకు వారు కష్టాలపాలు పడక తప్పదు. మహాభారతంలో శకుంతలోపాఖ్యానంలో సత్యాన్ని గురించి నన్నయ ఒక మంచి పద్యం చెప్పాడు.

దాని సారాంశం: మంచి నీటితో నిండిన నూతులు వంద కంటే ఒక బావి మంచిది. అలాంటి వంద బావుల కంటే ఒక మంచి క్రతువు మేలు. అలాంటి వంద క్రతువుల కంటే ఒక మంచి కొడుకు చాలు. అలాంటి వందమంది కొడుకుల కంటే ఒక సత్య వాక్యం మేలు అని నిజానికి ఉన్న గొప్పదనాన్ని వివరించాడు. అని శకుంతల దుష్యంతునికి సత్యవాక్పరిపాలన గురించి వివరిస్తుంది. నిజం మాట్లాడడానికి మించిన దైవత్వం లేదు. నిజం పలకడానికి ధైర్యం కావాలి.కానీ ఇక్కడ చెప్పబోయేవారికి అది లేదని చెప్పచ్చు. అధికారం అనేది ఒక వ్యక్తి యొక్క ఉన్నత అధికారి నుండి పొందిన నిర్దిష్ట ఆమోదాన్ని సూచిస్తుంది మరియు దీని దృష్ట్యా ఒక వ్యక్తి సంఘంలో పనిని పూర్తి చేయడానికి అర్హత కలిగి ఉంటాడు.

2వ పేజీలో..

## ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడి..

» దక్షిణ లెబనాన్‌లో ఆరుగురు మృతి



బీరూట్ : ఇజ్రాయిల్ సైన్యం లెబనాన్‌పై దాడుల్ని కొనసాగిస్తూనే ఉంది. శుక్రవారం తెల్లవారు జామున దక్షిణ లెబనాన్‌పై వైమానిక దాడి జరిపి ఆరుగురిని హతమార్చినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.


2 లో



## ఉమర్ ఖలీద్‌కు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : జెఎన్‌యు నేత ఉమర్ ఖలీద్ కు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం మూడు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ ప్రతిభా ఎం. సింగ్, జస్టిస్ మధు జైన్ లతో కూడిన ధర్మాసనం ఆయనకు మూడు రోజుల బెయిల్ జారీ చేసింది.


2 లో



## ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో భారత్‌లోనే 50

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 50 నగరాలు భారత్ లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ 50 నగరాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలుగా నమోదైనట్లు వాయు నాణ్యత, వాతావరణ సూచిక (ఎక్యూఐ) తెలిపింది. దేశంలోని ఉత్తర, మధ్య మరియు తూర్పు ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు విజృంభించడంతో..

- మిగతా 2లో..



## ఎవరెస్ట్ రికార్డు విషాదాంతం

ఇద్దరు భారతీయులు మృతి

ఖాట్మాండు : ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ ను ఒక్క రోజులోనే 274మంది అధిరోహించిన రికార్డు విషాదాంతంగా ముగిసింది. ఈ బృందంలో ఉన్న ముగ్గురు భారతీయుల్లో ఇద్దరు మరణించినట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వారిని అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేలుగా గుర్తించినట్లు తెలిపారు.

వివరాలు 2 లో

# మా బ్రాండ్ జాబ్ క్రియేషన్.. మీ బ్రాండ్ గొడ్డలి

## బ్రాండ్ సీబీఎన్ వల్లే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరుగులు

» మాటిచ్చి చేతల్లో చూపే నాయకత్వంవల్లే పెట్టుబడుల వెల్లువ » క్లీన్ ఎనర్జీ వినియోగించడమే కాదు.. దేశానికి ఎగుమతి చేస్తాం » సేల్ సోలార్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,కడప/ జమ్మలమడుగు: ఈరోజు కేవలం ఒక సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మాత్రమే కాదు, దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణ కలగలిసిన వేడుక అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3వేలకోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ సేల్ వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "మా నాన్న ఉత్తరం రాశారు.. మా తాత కల కన్నారు.. నేను ఆత్మలతో మాట్లాడాను అంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి." రెండిం టికీ ఎంతో తేడా ఉందని అన్నారు.

2లో..



# ఎండ తీవ్రతను బట్టి సెలవులు

» రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు.

తీవ్రస్థాయి ఎల్ నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించు కోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో

2వ పేజీలో..



# అన్ని ఆలయాల్లోనే పీఎన్జీ గ్యాస్ వాడకం తప్పనిసరి

అద్దెకు ఉండే వారికి పీఎన్జీ వాడకంలో సరళంగా నిబంధనలు

» పీఎన్జీ గ్యాస్ విస్తరణపై వివిధ శాఖల ఉన్నతాధికారులు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఎల్పీజీ గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా పీఎన్జీ వైపు ప్రజల్ని మార్చే ప్రక్రియ వేగంగా జరగాలి. దీనికి ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా పీఎన్జీ గ్యాస్ కంపెనీల యాజమాన్యాలకు సహకారం అందిస్తుంది. గ్యాస్ కంపెనీలు దీన్ని అందిపుచ్చుకొని ప్రజల్లో మార్పు తెచ్చేలా ప్రచారం ముమ్మరం చేయాలని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ సూచించారు. మారుతున్న కాలానికి తగినట్లుగా ప్రజలు పైపులైన్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వైపు మరలుతున్నారని, దీన్ని మరింత వేగవతం చేసేలా గ్యాస్ కంపెనీలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పీఎన్జీ గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం మంత్రివర్యులు సచివాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

- మిగతా 2లో..

## మా బ్రాండ్ జాబ్ క్రియేషన్..
# మీ బ్రాండ్ గొడ్డలి

**రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు**

మంత్రి లోకేష్ మాట్లాడుతూ...రికార్డ్ టైమ్ లో సేల్ ప్రాజెక్ట్ పూర్తి అయింది. ఇది స్థానిక రైతుల విజయం, జమ్మలమడుగు యువత విజయం. మీ సహకారం వల్లనే ఈ ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి అయింది. రాష్ట్రం మొతం జమ్మలమడుగు వైపు చూస్తోంది.
ఈరోజు ఇతర నియోజకవర్గాల వాళ్ళు మాకు కూడా ఇటువంటి కంపెనీలు వస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ఇక్కడ మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేసింది మనమే. ఇప్పుడు రాజూ తీసుకువచ్చింది మనమే. అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో - ఎన్‌టిపిసి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చింది మనమే. సేల్ రావడం వల్ల రైతులకు లబ్ధి జరిగింది, యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కంపెనీలు తీసుకురావాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది ఒక్క మన బ్రాండ్ సీబీఎన్ గారికి మాత్రమే సాధ్యమని అన్నారు.

**విజయానికి మూడు మెట్లు**

పెట్టుబడుల సాధన, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనలో ఏపీ విజయానికి ముఖ్యమైన మూడు కారణాలున్నాయి. అవి ఏంటంటే.. మొదటిది - బ్రాండ్ సీబీఎన్. "పెట్టుబడిదారులు ఇప్పుడు మేము ఎంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రాగలం?" అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇచ్చిన మాటను చేతల్లో చూపే నాయకత్వంతో నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. రెండవది - స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతాం. నిర్ణయాలు వేగంగా తీసుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినప్పుడే విధానాలకు విలువ ఉంటుంది. ఈ ప్రాజెక్టే అందుకు నిదర్శనం. ప్రాజెక్ట్ భూమిపూజ నుండి ప్రారంభోత్సవం వరకు రికార్డు స్థాయిలో 11 నెలల్లో పూర్తయింది. మూడవది - డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం మరింత వేగవంతమైంది. మాది డబుల్-ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రప్రభుత్వ దార్శనికతకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడైనప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుంది.

**ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం**

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోంది. ఆధునిక ఆర్థిక వృద్ధి ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వం కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల ఎకో సిస్టమ్స్ ను నిర్మిస్తున్నాయి. రాజూ నాయకత్వంతో మొట్టమొదటి సంభాషణ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సంఘం సమావేశం సందర్భంగా జరిగింది. అది పునరుత్పాదక ఇంధనానికి సంబంధించిన సమావేశం కూడా కాదు. కానీ ఆరోజు ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను నిర్మించాలనే తమ ప్రణాళికల గురించి రాజూ నాయకత్వం ఎంతో ఉద్వేగంగా మాట్లాడింది. వారి ఉద్దేశాన్ని నేను వెంటనే గ్రహించాను. రెన్యువబుల్ ఎనర్జీలో ఫలితాలను సాధించాలన్న రాజూ సంస్థ దీర్ఘకాలిక ఆలోచన, వారి తపనను నేను పసిగట్టగలిగాను.

**స్థానిక సమాజంతో కలసి ముందడుగు**

పంజాబ్ లీడర్ షిప్ నేతృత్వంలో పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు నిర్వహించగలదా? అనే ప్రశ్న నాలో మెదిలింది. సేల్ బృందం అమరావతికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని, నన్ను కలిశారు. క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధమై, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో రావడం నా ప్రశ్నకు జవాబు దొరికింది. రాజూ బృందం చక్కగా స్థానిక సమాజం, ప్రజలతో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థులు, రైతులు, స్థానిక యంత్రాంగం, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులతో కలిసికట్టుగా పనిచేశారు. వారు క్షేత్రస్థాయికి వచ్చి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని, స్థానికుల సహకారంతో ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టును విజయవంతం చేసింది.

**రికార్డువేగంతో ప్రాజెక్టు పూర్తి**

సేల్ 3,000 కోట్ల పెట్టుబడి పెట్టి, 2,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఎంఎహెచ్‌పి 1, ఎంఎహెచ్‌పి 2 భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం 11 నెలల్లో వేగవంతంగా పూర్తయి రికార్డు సృష్టించింది. పంజాబ్, రాజస్థాన్‌లోని సేల్ సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అధునాతన టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్ ఏర్పాటుచేశారు.

**11లక్షల టన్నుల కర్బన ఉద్గారాల తగ్గుదల**

ఈ ఒక్క ప్రాజెక్ట్ ద్వారానే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన విద్యుత్, సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాతో కుదిరిన 25 ఏళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం జాతీయ గ్రిడ్‌లోకి సరఫరా అవుతుంది. ఈ విద్యుత్ గుజరాత్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, భారతదేశానికి ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. రాజూ బృందం మొత్తానికి, ముఖ్యంగా పంజాబ్ నుండి వచ్చిన మన సోదర సోదరీమణులకు నేను చెప్పేది ఒక్కటే. "తుస్సీ కమాల్ కర్ దిట్టా...చక్ దే ఫట్టే!" ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని కుటుంబ సభ్యులుగా స్వాగతిస్తోంది. క్రమశిక్షణ, పట్టుదల, వేగంతో ఎలా సాధించగలమో మీరు ఆచరణాత్మకంగా నిరూపించారు.

**నిర్మాణ సమయంలోనే వెయ్యిమందికి ఉపాధి** : ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ-ఉపాధి లభించింది. వీరిలో 80 శాతం మంది స్థానికులే. వీరి ఆదాయాలు మెరుగయ్యాయి. చుట్టుపక్కల గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించాయి. అన్నింటికన్నా ముఖ్యంగా, దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా 760 మంది రైతులు, వారి కుటుంబాలు లబ్ధి పొందాయి.

**వ్యవసాయ వ్యర్థాల నుంచి విద్యుత్** : రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వ్యర్థాల నుండి దాదాపు 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేవి రాజూ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో ఇవి వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి.

**మరిన్ని పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం**

సేల్ బృందం వారి రాబోయే ఐపీవో ప్రయాణంలో, భారతదేశం అంతటా వారి భవిష్యత్ విస్తరణ ప్రణాళికలలో గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. నిరాటంకమైన కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ కోసం మన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలన్నీ పూర్తి మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సేల్ సంస్థకు ఏ మద్దతు కావాలన్నా నేను ఒక్క వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సేల్ సేల్ కో-ఫౌండర్ & డైరెక్టర్ సుఖ్ భీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సీఈవో లక్షిత్ అవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంఛార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాచార శాఖనా
# మజాకానా..

నిర్వాహక సామర్థ్యాలకు ఇది ముఖ్యమైనది. అధికారం లేకుండా, ఏ వ్యక్తి తన బాధ్యతలను పూర్తి బాధ్యతతో పూర్తి చేయలేడు ఇక అధికార దుర్వినియోగం అంటే...ఎవరైనా తమ పదవిని ఉపయోగించి ఇతరులను నియంత్రించడం, భయపెట్టడం లేదా దురుసుగా ప్రవర్తించడం జరిగినప్పుడు అధికార దుర్వినియోగం జరుగుతుంది. ఇది పక్షపాతం, అన్యాయమైన క్రమశిక్షణ, బహిష్కరణ లేదా బలవంతం రూపంలో కనిపించవచ్చు. కాలక్రమేణా, ఈ ప్రవర్తన నమ్మకాన్ని దెబ్బతీస్తుంది, నైతిక స్థైర్యాన్ని తగ్గిస్తుంది మరియు సంస్థలను చట్టపరమైన, ప్రతిష్ఠాపరమైన ప్రమాదాలకు గురి చేస్తుంది.ఇక్కడ వీరిద్దరి వాలకం వల్ల అవి జరిగాయని కచ్చితంగా అనవచ్చును. అధికార దుర్వినియోగం బెదిరింపు కాదా అంటే దానికి బెదిరింపుకు చట్టపరమైన నిర్వచనం లేనప్పటికీ, దానిని ఒక వ్యక్తి లేదా సమూహం నుండి వచ్చే అవాంఛనీయ ప్రవర్తనగా వర్ణించవచ్చు, అది: అభ్యంతరకరమైనది, భయపెట్టేది, దురుద్దేశపూర్వకమైనది లేదా అవమానకరమైనది. ఒకరిని బలహీనపరిచే, అవమానించే, లేదా శారీరకంగా లేదా మానసికంగా హాని కలిగించే విధంగా అధికారాన్ని దుర్వినియోగం చేయడమే అంటారు.ఇది నూటికి నూరు శాతం వీరు చేసారని అనడానికి బోలెడు ఉన్నాయి. అవినీతి అనేది అవినీతి యొక్క చర్య మరియు ప్రభావం, అనగా ఇది వ్యక్తిగత లాభం కోసం వ్యవస్థ యొక్క క్రమాన్ని నైతికంగా మరియు క్రియాత్మకంగా ఉద్దేశపూర్వకంగా విచ్ఛిన్నం చేసే ప్రక్రియ. అవినీతిపరులు చట్టవిరుద్ధమైన చర్యకు పాల్పడటమే కాకుండా, అలాంటి చర్యలకు ఇతరులపై ఒత్తిడి తెస్తుంది లేదా బలవంతం చేస్తుంది.
బ్లాక్ న్యాయ నిఘంటువు ప్రకారం లంచం ఏ రూపంలో జరిగినా నేరంగానే నిర్వచిస్తారు. లంచం డబ్బుల రూపంలో గానీ లేదా బహుమతుల రూపంలో గానీ ఉంటుంది. సహాయ చర్యలు, ఆస్తి రూపంలో లేదా ఇతర విధాలుగా సహాయం చేస్తానని మాటివ్వడం కూడా లంచం పరిధిలోకి వస్తాయి. లంచాలు తీసుకోవడానికి అలవాటు పడిన వ్యక్తిని 'లంచగొండి' అంటారు అధికారంలో ఉన్నవారు అందరూ అవినీతిపరుడని చెప్పలేను, కానీ ఎక్కువ శాతం అవినీతిపరులుగాను, అవినీతిని ప్రోత్సహించే వారు గాను, అవినీతిని ఉపేక్షించేవారుగాను కచ్చితంగా ఉంటారు. అవినీతి & అధికారం అనేవి, ఒక తల్లి పిల్లలు లాంటివి వాటిని వేరు చేసి చూడటం దాదాపు కష్టం రెండు కూడా దుష్ట లక్షణాలు. అయినప్పటికీ అధికారంతో అనేక గొప్ప కార్యక్రమం చేసిన మహానుభావులు కూడా ఉన్నారు.ఇక్కడ వీరేమి గొప్ప కార్యక్రమం చేసిన వారి జాబితాలోకి పరిగణనలోకి తీసుకోవడం కుదరనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఇంతకీ ఎవరా ఇద్దరు...ఇద్దరూ అని ఇన్ని సార్లు ఇన్ని రకాలుగా చెప్పబడుతూ ఉన్నారంటే వారిలో ఒకరు జోన్-2 ఆర్జేడీ గా ఉంటూ సీనియర్ జేడీ ఉన్నా నాటి ప్రభుత్వం లో సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తన స్వలాభం కోసం ఇంచార్జ్ అడిషనల్ డైరెక్టర్ గా కట్టబెట్టితే అనేక మంది పబ్లిషర్స్ జీవితాల్లో నిప్పులు పోసి ఉద్యోగ విరమణ చెందిన స్వర్ణలత ఇంకొకరు తన ఉద్యోగ ప్రస్థానం మొదలు పదవీ విరమణ వరకు ఉమ్మడి కృష్ణా జిల్లా వదలి ఇతర జిల్లాలకు స్థానచలనం లేకుండా ఓ వైపు కులం, మరోవైపు ఉద్యోగ సంఘాల మద్దతుతో ఏలుబడి సాగించి రాష్ట్రంలో నే ఏ జిల్లాలో అమలుకు సాధ్యం కానీ అక్రిడేసన్ లను అంగడిలో సరుకు ను చేసి అయిన వారికి అన్నం కానీ వారికి సున్నం పెట్టిన వేమూరి ప్రసాద్ లు. మాజీ ఏడీ స్వర్ణలత, ఎన్టీఆర్ జిల్లా మాజీ ఉద్యోగి వేమూరి ప్రసాద్ ల హవ్వా ఉద్యోగం నుంచి విరామం చెందిన వారి హవ్వా కొనసాగుతూ ఉందంటే సమాచార శాఖ ఉన్నతాధికారులు ఎంత అచేతనంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.ఎలా అంటే గత ప్రభుత్వం పేద పీట వేసిందన్న స్వామి భక్తితో కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అధికారిక మెయిల్ నుంచి వైసీపీ లో కీలక నేత కు కావాల్సిన సమాచారం చెరవేయడం కారణంగా సమాచార శాఖ పై కోర్టు కేసులకు కారణం అయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓ కీలక అధికారి అనధికారికంగా పై సమాచారాన్ని సమాచార శాఖ ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. అలాంటి అధికారి 2022లో అర్హత కలిగిన పత్రిక లను ఎంప్యానెల్మెంట్ కు నోటిఫికేషన్ ఇవ్వగా అప్పటి నుండి నేటి వరకు ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే అనేక దరఖాస్తులు తీసుకుని దాదాపుగా ఐదు సంవత్సరాలుగా అలసత్వం వహించి ఇక సమాచార శాఖతో ప్రత్యక్ష సంబంధం ఉండదని తన ఆధిపత్యం అహంకారం తో కూడిన అవినీతి కుదరదని చివరి 72 గంటలలో మేడం స్వర్ణలత కు అయోచిత లబ్ధి చేకూర్చిన పదహారు దరఖాస్తులపై కమిటీ కంటే ముందుగానే విచారణ, నివేదికను ఇచ్చి నోట్ ఫైల్ సంతకాలు చేసి సంచితో సన్మానాలు చేయించుకుని స్వర్ణలత మేడం వెళ్ళినా కూడా రాష్ట్ర స్థాయి సమాచార శాఖ గ్రూపుల్లో ఇంకా మేడం స్వర్ణలత ను అడ్మిన్ గా కొనసాగిస్తూ ఉన్నారంటే ప్రభుత్వం లో ఇక్కడ మాత్రమే ఇలాంటి సంప్రదాయం ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఇక వేమూరి ప్రసాద్ పత్రిక సంపాదకులకు అక్రిడేషన్ జీవో నెంబర్ 84 గుది బండగా మారి ఆ జీవో పై హైకోర్టులో అనేక కేసులు ఉన్నా ఎన్టీఆర్ జిల్లాలో మాత్రం అర్హత లేకున్నా అతను ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారి కాక పోయిన అడ్డదిడ్డంగా రాష్ట్ర సమాచార శాఖ పరిధిలో లేని మీడియం క్యాటగిరి సృష్టించి అక్రిడేషన్స్ కార్డులు అడ్డగోలుగా కట్టబెట్టి అయోచిత లబ్ధి పొంది ఆ ఉద్యోగం నుండి విరామం తీసుకున్నాక కూడా ఆయన అధికారిక మీడియా గ్రూపు లలో వ్యక్తిగత ఫోన్ నెంబర్ తో కొనసాగుతూ ఉండడం చూస్తుంటే అలా కొనసాగడం కేవలం సమాచార శాఖ కు మాత్రమే వర్తిస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
**పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... "** అని "ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గ వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ ఇంకా "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్పువాని కంటే తక్కువ వాడురా" అని ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు." అని నిష్కర్షగా చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వేంకటేశ్వర రావు లాంటి పెద్దలు చెప్పిన నీతిని కూడా పాటించక ఆయన ఏ లక్షణాలు ఉండకూడదో అవే లక్షణాలను అణువణువునా అవపోషన చేసుకున్న కులాల ముసుగు వేసుకుని కలం పేరుతో తాము కూడా పబ్లిషర్స్, ఎడిటర్స్ అని చెలామణి అవుతూ చెంచాగిరి తమ ఉనికి కోసం ఉన్న యూనియన్ ఎందుకు పనికిరాక పోతే చెప్పేది శ్రీరంగ నీతులు వెళ్ళేది ఆ గుడిసెలలోకి అన్న చందాన తన కులపొల్లను తన మోచితి కింద ఉంటూ ఇతరుల మోచేతి నీరు త్రాగడానికి ఏ మాత్రం సిగ్గు ఎగ్గు లేని వారు ఉండరు ఉండటం మూలాన ఇలాంటి అధికారుల అడ్డగోలు విదానాలు ఇప్పటికి కాదు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయని సందేహ పడాల్సిన అవసరం లేదని స్పష్టం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవికతను తెలియపరుస్తూ ప్రశ్నించే పత్రిక లపై తప్పుడు పిర్యాదు లు తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి ని చూసి జాలి పడక తప్పని పరిస్థితి.ఇవన్నీ వాస్తవాలని చెప్పడానికి ఇప్పటికే వీరి అధికార దుర్వినియోగం పై ముఖ్యమంత్రి కార్యాలయం వరకు అనేక ఫిర్యాదులు వెళ్లగా మరి కొన్ని కోర్ట్ మెట్లక్కి విచారణ దశలో ఉన్నాయన్నది అందరికీ తెలిసిందే.

# ఎండ తీవ్రతను బట్టి సెలవులు

ఉన్నవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామని తెలియచేశారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**పచ్చదనం పెంపుపై దృష్టి** : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగు నీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని.. ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు వివరించారు. గడచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే... పచ్చదనం పెరుగుతుందని... తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వచ్చే వారం రోజుల పాటు నిత్యం ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అన్ని ఆలయాల్లోనే పీఎన్జీ గ్యాస్ వాడకం తప్పనిసరి

సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రవాణాశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం ప్రత్యామ్నాయ గ్యాస్ ఏర్పాటు చర్యలను వేగంగా ప్రజలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజలు వంట గ్యాస్ విషయంలో ఏ మాత్రం ఇబ్బంది కలగకూడదనే కృత నిశ్చయంతో ప్రభుత్వం పని చేస్తోంది. దీనికి రాష్ట్రంలో పీఎన్జీ గ్యాస్ నిర్వహణ చేస్తున్న 5 కంపెనీలు సిద్ధంగా ఉండాలి. పీఎన్జీ గ్యాస్ విస్తరణను వేగవంతం చేయాలి. ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో గ్యాస్ విస్తరణకు అవసరమైన అనుమతులను ప్రభుత్వం వేగంగా ఇస్తోంది. విస్తరణలో ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకొస్తే, దాన్ని అత్యంత వేగంగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. పీఎన్జీ ఫిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు అవసరం అయ్యే స్థలాలను లీజు పద్ధతిలో సత్వకం కేటాయించేలా చూస్తాం. కంపెనీలు సైతం విస్తరణతో పాటు ప్రజల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించేలా పనిచేయాలి.

**యువతను నైపుణ్యం.. ఉపాధి బాట చూపాలి** : పీఎన్జీ గ్యాస్ విస్తరణలో మానవ వనరుల కొరత లేకుండా ఉండాలంటే యువతను దీనిలో భాగస్వామ్యం చేయాలి. ముఖ్యంగా ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఇతర నైపుణ్య సంస్థల్లో ఉన్న యువతకు పీఎన్జీ గ్యాస్ టెక్నికల్ స్కిల్స్ పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి. ఏపీ స్కిల్ డవలప్మెంట్ ఆధ్వర్యంలో దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ప్రతి జిల్లా నుంచి 15 రోజులకు ఒక బ్యాచ్ లో 100 మంది యువతను తీసుకొని, వారికి వారం రోజుల పాటు ఉచిత వసతి, భోజనం, ఉపకార వేతనం అందించి పీఎన్జీ స్కిల్స్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా యువతకు ఉపాధి బాట చూపించినట్లు అవుతుంది. దీనిలో పీఎన్జీ గ్యాస్ కంపెనీలను అనుసంధానం చేసుకొని ముందుకు వెళితే, మానవ వనరుల కొరతను అధిగమించవచ్చు. యువతకు గ్యాస్ కంపెనీల ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందనే భరోసా ఇవ్వొచ్చు. దీనిపై జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రచార జాతలు, ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. గ్యాస్ కంపెనీలు దీనిపై లీడ్ తీసుకోవాలి.

**మహిళా సంఘాల ద్వారా ప్రచారం** : పీఎన్జీ గ్యాస్ వాడకం ద్వారా ఇంట్లోనే సులభంగా గ్యాస్ ఎలా దొరుకుతుంది..? ఎంత మేర డబ్బు ఆదా అవుతుంది..? భద్రత ఎంత బాగుంటుంది అనే పాజిటివ్ అంశాలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలి. ప్రభుత్వ యంత్రాంగాలు దీనిలో భాగస్వామ్యం కావడంతో పాటు సెర్ప్, మెప్మా అధికారులకు దీనిపై ప్రత్యేక ఆదేశాలు ఇస్తాం. దీంతో పాటు మహిళా సంఘాల ద్వారా పీఎన్జీ ఉపయోగాలు మహిళలకు తెలిసేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్యాస్ కంపెనీలు సైతం మహిళా సంఘాలతో సమన్వయం చేసుకొని, పీఎన్జీ విస్తరణలో వారికి సైతం తగిన ప్రోత్సాహకం అందించాలి. దీనివల్ల చైతన్యం రావడంతో పాటు మరింత చురుగ్గా మహిళా సంఘాలు పనిచేయ డానికి అవకాశం ఉంటుంది. ప్రసార, సమాచార శాఖ ద్వారా ప్రత్యేకమైన ప్రచార కార్యక్రమాలు అన్ని జిల్లాల్లో నిర్వహించి పీఎన్జీ విస్తరణ వేగవంతం చేస్తాం.

**అన్నదానం జరిగే ఆలయాలకు పీఎన్జీ తప్పనిసరి** : రాష్ట్రంలో అన్నదానం జరిగే పెద్ద ఆలయాలకు కచ్చితంగా పీఎన్జీ తప్పనిసరి. అక్కడ ఈ ఏర్పాట్లు వేగవంతం చేయాలి. ఇప్పటికే కొన్ని ఆలయాలు పీఎన్జీ వైపు మారాయి. మరికొన్ని ఆలయాలకు ఉన్న చిన్నపాటి సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తాం. గౌరవ ముఖ్యమంత్రిగారు కచ్చితంగా రాష్ట్రంలోని ప్రతి పెద్ద ఆలయానికి పీఎన్జీ గ్యాస్ కనెక్షన్ ఉండాలని ఆదేశించారు. దుర్గగుడి, శ్రీకాళహస్తి ఆలయాల్లో చిన్నపాటి సమస్యలు ఎదురయ్యాయి. దీన్ని వేగవంతంగా పరిష్కరించాలని దేవాదాయశాఖ కమిషనర్ ని ఆదేశించాం. పీఎన్జీ గ్యాస్ కంపెనీలు సైతం ఆలయాల్లో వేగంగా కనెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేసుకోండి. స్థలాలు అందుబాటులో లేని పక్షంలో అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూస్తాం.

**అద్దెకు ఉండే వారికి ప్రత్యేక మార్గదర్శకాలు** : ఇళ్లలో అద్దెకు ఉండేవారికి పీఎన్జీ గ్యాస్ కనెక్షన్ వాడకం, ఎల్పీజీ గ్యాస్ కు వచ్చే రాయితీ సులభంగా అందుకునే నిబంధనలు సరళంగా ఉండేలా చూస్తాం. ప్రతి ఏటా పీఎన్జీ గ్యాస్ వాడే వారికి కూడా రూ.2,400లు దీపం-2 పథకం రాయితీ అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయన చెప్పిన దాని ప్రకారం ఇప్పటికే నిబంధనలు సిద్ధం చేశాం. దీన్ని మరింత సరళంగా, ఎవరికీ ఇబ్బంది లేకుండా పీఎన్జీ గ్యాస్ వాడుకునేలా నిబంధనలు తీసుకొస్తాం. అద్దెకు ఉండేవారికి ఎల్పీజీ గ్యాస్ తో పాటు పీఎన్జీ అందుబాటులో ఉండే వాటిని ఎలా ఉపయోగించుకోవాలి..? ప్రభుత్వ రాయితీ ఎలా పొందాలి..? అనే విషయాల పట్ల స్పష్టత ఇస్తాం. ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో గ్రూపు హౌస్ లు, అపార్ట్ మెంట్లు, విల్లాలు, ప్రత్యేక సమూహాలకు వేగంగా పీఎన్జీలు విస్తరించేలా కంపెనీలు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి. మళ్లీ 15 రోజుల్లో పీఎన్జీ గ్యాస్ కంపెనీల పనితీరు మీద సమీక్ష చేస్తాను. కచ్చితంగా అన్ని కంపెనీల విస్తరణలో పురోగతి కనిపించాలి." అని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు , పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నపూర్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పీఎన్జీ గ్యాస్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడి..

ఇజ్రాయిల్ సరిహద్దుకు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న దక్షిణ లెబనాన్‌లో అనుమానాస్పదమైన కదలికలు ఉన్నట్లు గుర్తించి వైమానిక దాడి జరిపినట్లు ఇజ్రాయిల్ సైన్యం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ దాడిలో ఇద్దరు మృతి చెందారు. మృతుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయని ఇజ్రాయిల్ సైన్యం పోస్టులో పేర్కొంది. కాగా, దక్షిణ లెబనాన్‌లోని వైద్య శిబిరంపైనా ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. టైర్ జిల్లాలోని హనౌయియా పట్టణంలో ఉన్న ఇస్లామిక్ హెల్త్ అథారిటీ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని శుక్రవారం తెల్లవారుజామున జరిపిన వైమానిక దాడిలో నలుగురు మరణించినట్లు లెబనాన్ జాతీయ వార్తా సంస్థ (ఎన్‌ఎన్‌ఎ) ధృవీకరించింది. ఈ దాడిలో ఇద్దరు పారామెడిక్స్‌కి గాయాలయ్యాయని ఎన్‌ఎన్‌ఎ నివేదించింది.

## ఉమర్ ఖలీద్‌కు మధ్యంతర బెయిల్

తన మామగారి 40 రోజుల కార్యక్రమం (చెహ్లమ్) హాజరయ్యేందుకు, తన తల్లి శస్త్రచికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ కోరుతూ ట్రయల్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఖలీద్ బెయిల్ పిటిషన్ను తిరస్కరిస్తూ మే19న ట్రయల్ కోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఉమర్ ఖలీద్ ఢిల్లీ హైకోర్టుకు వెళ్లారు. 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో అదుపులోకి తీసుకున్న ఖలీద్ పై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసింది.

## ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో భారత్ లోనే 50

మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోయినట్లు నివేదిక తెలిపింది. ఒడిశాలోని బలాంగిర్ 45డిగ్రీల ఉష్ణోగ్రతతో అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. ఆ తర్వాత 44డిగ్రీల ఉష్ణోగ్రతతో చంద్రాపూర్, ప్రయాగ్‌రాజ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్‌లలోని పలు నగరాలు నిలిచాయి. అయితే ఈ జాబితాలో సగానికి పైగా నగరాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉండటం గమనార్హం. వారణాసి, బందా, బరేలీ, అయోధ్యల్లో మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 42డిగ్రీల నుండి 43 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఎపి, తెలంగాణల్లో భీమవరం, ఆదిలాబాద్, జగిత్యాలలు ఈ జాబితాలో నిలిచాయి. వాయువ్య, మధ్య భారతదేశ వ్యాప్తంగా వారంరోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో పలు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది.

## ఎవరెస్ట్ రికార్డు విషాదాంతం

వారు ఎవరెస్ట్ నుండి కిందకు దిగుతుండగా తీవ్ర అలసటకు గురయ్యారని, గైడ్ లు ఎంతగా ప్రయత్నించినప్పటికీ కాపాడలేకపోయారని ఎక్స్ పెడిషన్స్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ ప్రధాన కార్యదర్శి రిషి భండారి పేర్కొన్నారు. సందీప్ ఆరే గురువారం మరణించారని, అయితే అరుణ్ కుమార్ తివారీ ఎప్పుడు మరణించారనే అంశంపై స్పష్టత లేదని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి వుందని అన్నారు. బుధవారం ముగ్గురు భారతీయులతో కలిపి మొత్తంగా 274మంది బృందం ఎవరెస్టు అధిరోహించి కొత్త రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఒకే రోజు అత్యధిక సంఖ్యలో అధిరోహించడంతో ఇది సరికొత్త రి కార్డుగా నిలిచింది. వారిలో ముగ్గురు భారతీయులు తులసి రెడ్డి పాల్పునూరి, అజయ్ పాల్ సింగ్ ధాలివాల్, సందీప్ ఆరే లు ఉన్నారు. గురువారం భారత్ కు చెందిన లక్ష్మీ కాంత్ మండల్ కూడా ఈ శిఖరాన్ని చేరుకున్నారని ప్రకటించారు.

# రెవెన్యూ సమస్యల రహిత గ్రామాలే లక్ష్యం

**- గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కృషి**
**- ప్రణాళికతో ప్రత్యేక గ్రీవెన్స్, నాలుగు సందర్శనలు కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామస్థాయిలోనే వేగంగా పరిష్కరించి, రెవెన్యూ సమస్యల రహిత గ్రామాల నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి రెడ్డిగూడెంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)తో పాటు ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మొత్తం 57 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 23 అర్జీలు, గృహనిర్మాణం, పంచాయతీరాజ్ శాఖలకు ఆరు చొప్పున అర్జీలు అందాయి. ఆర్ అండ్ బీకి సంబంధించి 5, విద్యాశాఖకు 3, మైనింగ్, పోలీసు, డీఆర్‌డీఏ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, పశుసంవర్ధక, పౌర సరఫరాలు, ఎస్‌ఈ - పీఆర్, రవాణా, ఏపీఎస్ ఆర్టీసీ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ విభాగాలకు ఒక్కో అర్జీ అందింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన రెవెన్యూ సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారమైతే ప్రజలకు సమయం, వ్యయం తగ్గడమే కాకుండా పరిపాలనపై నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు. జీడీడీపీ, కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) తదితరాల్లో జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో ఎ.కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.. అయినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, బి.మురళీకృష్ణ (భారత జాతీయ కాంగ్రెస్), ఏదుపాటి రామయ్య (తెదేపా), గాలంకి వెంకటేశ్వరరావు (బీఎస్పీ), జగడం శ్రీనివాసరావు (జనసేన పార్టీ), కందుల పరమేశ్వరరావు (ఏఏపీ), యార్లగడ్డ ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ) తదితరులు పాల్గొన్నారు.

## బడిపిలుస్తోంది.. భవిష్యత్తుకు బాటలు వేస్తోంది..

**- ఇంటింటికీ విద్యా వెలుగులను తీసుకొస్తున్న కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రతి చిన్నారి బడిబాట పట్టి విద్యను అందుకొని ఉన్నత భవిష్యత్తు సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "బడిపిలుస్తోంది" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం రెడ్డిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బడిపిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. బడిలో చేరిన చిన్నారులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వయసు గల ప్రతి బాలబాలిక బడిలో చేరేలా అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయిలోని సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపేలా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్య ద్వారా కుటుంబంలో వెలుగులు నింపడమే "బడిపిలుస్తోంది" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధం చట్టాల పటిష్ట అమలు..



**- అధికారులు సమన్వయంతో పనిచేయండి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో గోవధ నిషేధం, జంతు సంక్షేమ చట్టాలను పటిష్టంగా అమలుచేసేందుకు సమన్వయ శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం రెడ్డిగూడెంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్, ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టాల అమలులో రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా జంతు వధపై చట్టపరంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. లైసెన్సు లేని వధ శాలలో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించకూడదని.. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ యాక్ట్-1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, ఆర్డీవో ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**పెడనలో వైభవంగా మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక**
**వారంలోనే 150 కుటుంబాల 22-A భూ సమస్యకు శాశ్వత పరిష్కారం**
**కూటమి ప్రభుత్వంలో ప్రజల సంతృప్తే ముఖ్యం: ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రతి నియోజకవర్గంలో నెలలో 4 శుక్రవారాలు మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పెడన నియోజకవర్గ కేంద్రంలోని ఫంక్షన్ హాలులో జేసీ ఎం. నవీన్, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను కలెక్టర్ ఎంతో ఓపికగా ఆలకించి, సంబంధిత అధికారులను పిలిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విడతలో జిల్లా యంత్రాంగం మొత్తం 44 అర్జీలను స్వీకరించింది.మీకోసం వేదికకు వచ్చిన ప్రధాన అర్జీలు - వివరాలుపాఠశాలల ప్రహరీ బిల్లుల కృత్తివెన్ను మండలం పల్లెపాలెం, లక్ష్మీపురం, నీలిపూడి గ్రామాల్లో 4 నెలల క్రితం నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడల బిల్లులు వెంటనే చెల్లించాలని నాగిడి చెన్నకేశవరావు అర్జీ సమర్పించారు.పారిశుధ్య సమస్యలపై పెడన పట్టణం 20వ వార్డులో మున్సిపల్ కార్మికులు నెలల తరబడి చెత్త, మురుగు కాలువల పూడికలు తీయడం లేదని, ట్యాక్సులు కడుతున్నా పట్టించుకోవడం లేదని వార్డు నివాసితులు మురాల ప్రసాద్, గూడవల్లి వెంకటేశ్వరమ్మ, రహమతుల్లా ఖాన్ ఫిర్యాదు చేశారు.మత్స్యకారుల జీవనోపాధి - కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం మత్స్యకార సహకార సంఘం సభ్యులు తిరుమలశెట్టి మార్కండేయులు బృందం స్పందిస్తూ.. 191 సర్వే నంబరులోని 75 ఎకరాల బీడు భూమిని తమ సంఘానికి ఇస్తే శ్రమదానంతో చెరువులుగా మార్చుకుని చేపలు, రొయ్యల సాగు చేసుకుంటామని, అలాగే జెట్టి నిర్మాణానికి మరో 2 ఎకరాలు కేటాయించాలని కోరారు.ఒంటరి మహిళా పింఛన్ పెడన మండలం కట్టుపల్లికి చెందిన వృద్ధురాలు బంగారు సుమిత్ర తనకు ఒంటరి మహిళా పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

దివ్యాంగ పింఛన్ కోసం పెడన 21వ వార్డు బ్రహ్మపురానికి చెందిన నిరుపేద చేనేత కార్మికురాలు వాసా దారేశ్వరి తనకు పెద్దపేగు క్యాన్సర్ వచ్చిందని, నెలకు ₹15 వేలు ఖర్చవుతోందని, తన పరిస్థితిని ప్రతిబింబిస్తూ దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. గూడూరు మండలం తరకటూరు పాలెంలో 10 ఇళ్లకు గాను తాగునీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని కోన నాంచారమ్మ తదితరులు అర్జీ ఇచ్చారు. మాట నిలబెట్టుకున్న కలెక్టర్ వారంలోనే 22-A భూ సమస్య పరిష్కారంఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకే నియోజకవర్గంలో వరుసగా 4 శుక్రవారాలు జిల్లా యంత్రాంగమంతా అక్కడే ఉండి సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు.గత శుక్రవారం పెడన వచ్చినప్పుడు దాదాపు 150 కుటుంబాలు 11 ఎకరాల 92 సెంట్ల భూమి 22-A (నిషేధిత భూముల) జాబితాలో ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. కేవలం ఒకే ఒక్క వారంలో ఆ సమస్యను పరిష్కరించి, ఈరోజు వారందరికీ క్లియరెన్స్ ఉత్తర్వులు అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.— డీకే బాలాజీ, జిల్లా కలెక్టర్ఇంకా రాబోయే రెండు శుక్రవారాలు కూడా పెడనలోనే మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజల సంతోషమే కూటమి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఈ ప్రజా దర్బార్ జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల సంతృప్తికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా జటిలంగా ఉన్న 22-A భూ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించిన జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఈ సువర్ణావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ గోడపత్ర ఆవిష్కరణఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ (జూన్ 21) గోడపత్రాన్ని (పోస్టర్) జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుండి ఒక నెల రోజుల పాటు యోగా మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ యోగాను భాగస్వామ్యం చేసుకుని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో సాంబశివరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా భూగర్భ జల అధికారి బిందు శ్రీ, ఎన్టీఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ డాక్టర్ సతీష్, ఆర్టీసీ డీఎం పెద్దిరాజు, సర్వే ఏడీ లక్ష్మణ బాబు, డీఎల్‌పీఓ రజావుల్లా, ఆయుష్ డాక్టర్లు వాహిని, భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.



## పెడన నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

**-ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**
**-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ వివిధ శాఖల అధికారులు**

ప్రజాభూమి ప్రతినిధి, పెడన
పెడన నియోజకవర్గం తోటమూల పెడన ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, గ్రామీణాభివృద్ధి సంబంధిత అంశాలు మరియు ఇతర సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కలెక్టర్ తెలియజేశారు. ప్రజలు తమ వినతి పత్రాలను అందజేయగా, కాగిత కృష్ణ ప్రసాద్ వాటిని సానుకూలంగా స్వీకరించి, సమస్యలను త్వరితంగా పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు.వేసవి నీటి సమస్యపై ప్రత్యేక దృష్టివేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఎక్కడా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. "ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నీటి సరఫరా సజావుగా ఉండేలా చూడాలి. వేసవి ఎండలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇది ముఖ్యమైన బాధ్యత అని అయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ప్రజా దర్బార్‌లో అధికారులు ఎమ్మెల్యే నిర్దేశాలను అమలు చేయడానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు చేర్చుకోవడం సాధ్యమవుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ ప్రజా దర్బార్ కూడా అయన ప్రజా సేవా తపనను మరోసారి ప్రతిబింబించింది.

## ముగిసిన శానిటేషన్ వర్కర్ల ప్రత్యేక శిక్షణా తరగతులు



**కార్మికుల ఆరోగ్య రక్షణే ధ్యేయం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని శానిటేషన్ పబ్లిక్ హెల్త్ వర్కర్ల నైపుణ్యాలను పెంచేందుకు నిర్వహించిన నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. స్థానిక వీవీఎస్ గ్రాండ్ వేదికగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాల్ రావుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ శిక్షణా శిబిరం కొనసాగింది. ఆధునిక పద్ధతులు - సాంకేతిక శిక్షణనగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా, పారిశుధ్య కార్మికులకు ఆధునిక పారిశుధ్య నిర్వహణ పద్ధతులపై ఈ నాలుగు రోజుల్లో ప్రత్యేక సాంకేతిక శిక్షణ ఇచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నగర పారిశుధ్యాన్ని ఏ విధంగా మెరుగుపరచాలో నిపుణులు వివరించారు.వ్యక్తిగత రక్షణ పరికరాల (పీపీఈ) కిట్లపై పూర్తి అవగాహనకార్మికులు విధుల్లో ఉన్నప్పుడు వారి ఆరోగ్య రక్షణే అత్యంత ప్రధానమని అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వ్యక్తిగత రక్షణ పరికరాల (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ - పీపీఈ) కిట్లను ఏ విధంగా ధరించాలి, వాటిని ఎలా సురక్షితంగా నిర్వహించాలనే అంశాలపై కార్మికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ముగింపు సందేశంనగర ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైనదని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా కార్మికులు క్షేత్రస్థాయిలో మరింత సురక్షితంగా, సమర్థవంతంగా తమ విధులు నిర్వహించడానికి వీలవుతుందని వారు ఆకాంక్షించారు.హాజరైన ప్రముఖులుఈ ముగింపు కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కృష్ణా జిల్లా డైరెక్టర్ నాగమణి, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు ఏకాంత్ నాయక్, గోపి, ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్లు శివ ప్రసాద్, మహేష్, మరియు నోడల్ పర్సన్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం గర్వకారణం ఏపీ లాసెట్ లో 8వ ర్యాంక్ సాధించిన ప్రొఫెసర్ లుక్కా శ్రీనివాస్ రావు కుమార్తె..

## కొనకళ్ళ సోదరుల ఘన సన్మానం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక ప్రొఫెసర్ లుక్కా శ్రీనివాస్ రావు కుమార్తె రాష్ట్ర స్థాయి ఏపీ లాసెట్ ఫలితాలలో 8వ ర్యాంక్ సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఘన విజయం సందర్భముగా మన ప్రియతమ నాయకులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మరియు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు , వారి సోదరు లు రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య విద్యార్థినిని, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సోదరులు మాట్లాడుతూ.. కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్



సాధించడం మచిలీపట్నానికే గర్వకారణమని కొనియాడారు. ఉన్నత ఆశయాలతో చదివి న్యాయవాద రంగంలో ఆమె మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో ప్రజలకు గొప్ప సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

శనివారం 23, మే 2026


## కోట మండలంలోని ఎరువుల దుకాణాలు తనిఖీ!

### రైతులకు అవసరానికి సరిపడా ఎరువులు నిలువలు ఉన్నాయి

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోట మండలంలో గల సొసైటీలు మరియు రిటైల్ డీలర్ షాపులను మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆకస్మికంగా శుక్రవారం నాడు తనిఖీ నిర్వహించారు . కామవరపుకోట, తడికలపూడి లో గల షాపులను తనిఖీ చేస్తూ ముఖ్యంగా యూరియా, డి ఏ పి అమ్మకాల గురించి, వాటి నిల్వలు, రైతులకు ఇస్తున్న బిల్లులు, స్టాకు రిజిస్టర్లు,ఇన్వాయిసులు గురించి వారు తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా యూరియా, డి ఏ పి ఎరువులకు సంబంధించి అనధికారికంగా మళ్లింపు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవసరం ఉన్న రైతులకు మాత్రమే ఎరువులు అమ్మకం చేయాలని ఆయన తెలిపారు. సహకార సంఘాల కార్యదర్శులు మరియు రిటైల్ ఎరువుల యజమానులతో నిబంధనల మేరకు మాత్రమే ఎరువుల విక్రయాలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వలు చేయడం వంటివి చేయరాదని తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు కూడా చివరి దఫా వరకు కూడా ప్రతి ఒక్కరికి అన్ని రకాల ఎరువులు అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అవసరం మేరకు సూచించిన మోతాదు మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం మండలంలో సహకార సంఘాల వద్ద గల యూరియా= 88-860 టన్నులు,



డి ఏ పి =34.050 మరియు రిటైల్ డీలర్స్ వద్ద గల యూరియా =224.800 టన్నులు, డి ఏ పి =42.700 టన్నులు ఎరువులను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. అవసరం మేరకు రైతులకు తప్పని సరిగా సిఫార్సు చేసి యూరియా డి ఏ పి ఎరువులు ఇవ్వడం జరుగుతుందని, రైతులు అధైర్య పడవద్దని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## పేకాట స్థావరంపై ఎస్ఐ పద్మవల్లి రైడింగ్

- ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు
- 43 వేల రూపాయలు నగదు స్వాధీనం
- ఎస్సై వల్లి పద్మ



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోట మండలం కే ఎస్ రామవరం లో గురువారం సాయంత్రం పేకాట శిబిరంపై దాడి నిర్వహించినట్లు తడికలపూడి ఎస్సై వల్లి పద్మ తెలిపారు. ఈ దాడులలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 43,560 రూపాయల నగదు, నాలుగు మోటార్ సైకిల్ నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్టేషన్ పరిధిలో పేకాట, జూద క్రీడలు ఆడే వారిపై నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## వైఎస్ఆర్సిపి బూత్ లెవెల్ అత్యవసర సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోట మండలంలోనీ కామవరపు కోట పంచాయతీ చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు ఆదేశాలు మేరకు వైస్సార్సీపీ పార్టీ అత్యవసర బూత్ సమావేశం మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో సాయిన కనకరాజు ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల



సత్యనారాయణ మండల వైస్ ప్రెసిడెంట్ మేడంకి చిన్న టౌన్ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ స్టేట్ డాక్టర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ కప్పగంతుల రామకృష్ణ అవధానులు స్టేట్ కల్చర్ విభాగ అధ్యక్షులు సాయిన కనకరాజు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్ మండల ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం మండల బూత్ అధ్యక్షులు మానుకొండ దేవరాజు స్టేట్ ఎస్టి సెల్ కార్యవర్గ సభ్యులు భీమిరెడ్డి వెంకన్నబాబు మండల స్పీ సెల్ అధ్యక్షులు సిద్దిరాజు పంచాయతీ వింగ్ అధ్యక్షులు జోడాల వెంకట్ మండల గ్రీవెన్స్ అధ్యక్షులు మేడంకి బుజ్జి మండల సోషల్ మీడియా కన్వీనర్ పీటర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజకుమార్ విలేజ్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ ప్రశాంత్ సుబ్బు యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ నాగేశ్వరావు వ్యాఖ్యలను ఖండించిన రెడ్డి అప్పలనాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

జనసేన పార్టీపై ప్రొఫెసర్ నాగేశ్వరావు చేసిన వ్యాఖ్యలను ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి, నిధులు, ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాలపైనే చర్చిస్తారని, వ్యక్తిగత రాజకీయాల కోసం కాదన్నారు. జలజీవన్ మిషన్, గిరిజన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలో జాతీయ స్థాయి అవార్డులు వంటి అంశాలు పవన్ కళ్యాణ్ నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం నష్టపోయిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వ్యవస్థలను గాడిలో పెడుతోందన్నారు. ప్రజల్లో పవన్ కళ్యాణ్ గారికి పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ విశ్లేషకుడిగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని, తప్పుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని నాగేశ్వరావును డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, కావూరి వాణిశ్రీ, దోనేపూడి లోవరాజు, కస్తూరి సాయి తేజస్విని, వీరంకి పండు పాల్గొన్నారు.

## యూరియా, డీఏపీ ఆంక్షలు ఎత్తివేయాలి : రైతు సంఘం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



ఖరీఫ్ సీజన్‌లో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉంచాలని, వాటి అమ్మకాలపై విధించిన ఆంక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు పవర్‌పేట అన్నే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి యూరియా, డీఏపీ వినియోగాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు. వ్యవసాయేతర అవసరాలకు ఎరువుల వినియోగాన్ని అరికట్టవచ్చని, కానీ రైతుల వ్యవసాయ అవసరాలపై ఆంక్షలు విధించడం సరైంది కాదన్నారు. ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం, పంటల సరళిని బట్టి ఎరువుల అవసరం పెరుగుతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన మోతాదులో ఎరువులు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఏలూరు వన్‌టౌన్ సీఐగా కె రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె రామకృష్ణ శుక్రవారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నూజివీడు రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు వన్‌టౌన్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులు,సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ కె రామకృష్ణ మాట్లాడుతూ వన్‌టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు భద్రతాభావం కల్పించేలా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, నేరాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించి సమస్యలను నేరుగా తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తూ, పారదర్శకమైన పోలీసింగ్‌కు కట్టుబడి ఉంటానని సీఐ రామకృష్ణ స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా ప్రభుత్వం వారి పక్షాన నిలబడి పరిష్కారం చూపుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బడేటి చంటి తెలిపారు. శుక్రవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆయన స్వీకరించారు. బాధితుల సమస్యలను ఓపికగా విని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నగర అధ్య క్షులు చోడే వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా ఇప్పటికే అనేక సమస్యలకు పరిష్కా రం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్,కార్యదర్శి రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యేకు వినతిపత్రం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



నగరంలోని 19వ డివిజన్ సుందరయ్య కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సుందరయ్య కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి వినతిపత్రం అందజేశారు. కాలనీలో మిగిలిపోయిన రోడ్ల నిర్మాణం, 300 మీటర్ల మంచినీటి పైపులైన్ పూర్తి, పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు ప్రారంభించడం, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డు నిర్మాణం, వీధి లైట్లు ఏర్పాటు, 25 అడ్డరోడ్ల నిర్మాణం, గోదావరి జలాల సరఫరా వంటి సమస్యలను పరిష్కరించాలని కమిటీ కోరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ వీధి లైట్ల ఏర్పాటు తక్షణమే చేపడతామని, మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు బి. సోమయ్య, అధ్యక్షులు వెంపటాపు శంకర్రావు,కార్యదర్శి పిల్లి రాజు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేతపై తీవ్రస్థాయిలో మండిపడ్డ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

**ప్రజాభూమి ప్రతినిధి-తుని**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి తీరుపై టీడీపీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిన్న జగన్ నిర్వహించిన రెండు గంటల ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ప్రయోజనాల గురించి కానీ, ప్రజల బాగోగుల గురించి కానీ ఎక్కడా ప్రస్తావించకపోవడం ఆయన నైజానికి దర్పణం పడుతోందని విమర్శించారు. కేవలం సొంత డబ్బా కొట్టుకోవడానికి, టీడీపీపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నీలాపనిందలు వేయడానికే ఆయన మీడియాను అడ్డుపెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీకి నాయకత్వం వహిస్తున్న ఆయనలో రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడా కనిపించలేదని తూర్పారబట్టారు. శత్రువులను హతమార్చడం, ఆస్తులు దోపిడీ చేయడం అనే విష సంస్కృతి కడప జిల్లాలో ఫ్యాక్షన్‌కు మూల పురుషుడైన తాత రాజారెడ్డిదని యనమల గుర్తుచేశారు. రాజారెడ్డి జీన్స్, ఫ్యాక్షనిజం నిండుగా ఉన్న జగన్.. బుద్ధిమంతుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తి తనను తాను నీతిమంతుడిగా చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బెంగుళూరు ప్యాలెస్ నుంచి ఏపీ రాజకీయాల వైపు తొంగిచూసిన జగన్.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించిన అవినీతి సామ్రాట్ అని విమర్శించారు. అవినీతికి పాల్పడి జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని, దీనిపై దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీలు ఇప్పటికే 11 ఛార్జిషీట్లు వేశాయని యనమల పేర్కొన్నారు. ఈ అవినీతి చిట్టాలపై విచారణ ఎదుర్కోకుండా ఉండేందుకు జ్యుడీషియల్‌ను సైతం తప్పుదోవ పట్టిస్తూ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.



గతంలో ప్రజలు ఒక్కసారి అధికారమిస్తే తన విధ్వంసకర పాలనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయనలో ఏ మార్పు కనిపించలేదని, రాష్ట్రానికి భవిష్యత్తు ఉండకూడదన్నదే జగన్ ఏకైక అజెండాగా కనిపిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పారిశ్రామికవేత్తలకు మోకాలడ్డుతున్నారని ఆరోపించారు. చట్టసభల్లో సీట్లు ఎన్ని ఉన్నాయన్నది ముఖ్యం కాదని, ఒక్క సీటు ఉన్నా సభకు వెళ్లి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన బాధ్యత ఉంటుందని యనమల స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్లని వారు తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి మళ్లీ ప్రజా తీర్పు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత తల్లిని, చెల్లిని రోడ్డు కీడ్చిన నేర చరిత్ర ఉన్న జగన్‌కు ప్రతిపక్ష పాత్ర పోషించే అర్హత లేదని, వివేక సినిమా చూస్తే ఆయన అవలక్షణాలు స్పష్టంగా తెలుస్తాయని యనమల రామకృష్ణుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## అన్నవరం దేవస్థానంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచండి

- బకాయిలుగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించండి
- అన్నవరం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏర్పాటు
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు

**ప్రజాభూమి ప్రతినిధి- అన్నవరం**

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కింద పనిచేస్తున్న సుమారు 500 మంది కార్మికులకు నేటికీ సుమారు గత 53 రోజులుగా వేతనాలు లేవని దీంతో కార్మికులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం అన్నవరం ఈఓ కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు గార్కి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అంతకుముందు హరిహర సదన్, శివ సదన్, ప్రకాష్ సదన్, తూర్పు గోపురం, పడమర గోపురం పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల పనిచేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని అనంతరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కొండ దిగువన యున్న శ్రీ రాఘవేంద్ర రెసిడెన్స్ ఫంక్షన్ హాల్ లో యూనియన్ ప్రారంభ సభ బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది మరో వారం రోజుల్లో నిర్మాణ సమావేశం వేసుకుని నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ



రెక్కాడితే డొక్కాడని కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఆయన అన్నారు కనీస వేతన చట్ట ప్రకారం వీరికి 21,000 జీతం ఇవ్వాలని కానీ 12,600 మాత్రమే ఇస్తున్నారని ఇది ఏ మాత్రం సరిపోదని మధు అన్నారు ఒకటో తారీకు ఎప్పుడు వస్తాదా ఎప్పుడు జీతం తీసుకోవాలా అని ఎదురుచూస్తున్న మహిళల్లో ఇప్పటివరకు వేతనాలు మంజూరు చేయడంలో బిల్లు పెట్టడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కనబడుతుందని ఆయన



అన్నారు. తొందర్లోనే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఏఐటీయూసీ భావిస్తుందని లేని పక్షంలో రాష్ట్ర ఎండోమెంట్ కమీషనర్ రామచంద్ర మోహన్ కు స్వయంగా కలిసి ఈ సమస్యలు వినిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ. ఐ. టి.యు.సి నాయకులు సత్తి బాలకృష్ణమూర్తి, శానిటేషన్ వర్కర్ మొగలి శ్రీనివాస్, వరలక్ష్మి, సుజానమ్మ ,దేవి, సత్యవతి, రేఖ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వివాదాలు లేని గ్రామాలుగా రూపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం.

- ప్రజలు నుండి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలి.
- తొలి రోజు అర్జీలు 246.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం నిడమర్రు గ్రామానికి సంబంధించిన రెండవ విడత “ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు” కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొని, సంయుక్తంగా ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాల్లో దశలువారీగా రెవెన్యూ వివాదాలు లేని గ్రామాలుగా రూపొందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించుటకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టిపెట్టామని అన్నారు. గ్రామ ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిష్కారంపై అధికార్లు ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు ప్రతి గడపకు చేరేలా అధికారులు కృషిచెయ్యాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఒక్కసారి వచ్చిన అర్జీని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఒకసారి వచ్చిన అర్జీ సక్రమంగా పరిష్కారం కాకుండా మరలా వచ్చినట్లయితే ఆయా అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రెండవ విడత “వన్ మంత్ - వన్ విలేజీ - ఫోర్ విజిట్స్” కార్యక్రమం గ్రామసభలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొనుట మాకు ఎంతో సంతోషం కలిగిందని, నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. గ్రామ ప్రజలు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చూపినట్లయితే గ్రామ ప్రజలు సమస్యలు తగ్గుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలు సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఇందుకు అధికార్లు మంచి సహకారం అందించాలని కోరారు.

ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని. నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామనివాసి బరే కుటుంబరావు, వై.వెంకటస్వామిలు పెరిగిన జనాభాకు ఉన్న ఓహెచ్ఆర్ ట్యాంకు సరిపోవటం లేదని అది శిథిలావస్థకు చేరిందని, రెండవ ఓహెచ్ఆర్ ట్యాంకు మంజూరు చెయ్యాలని కోరారు, నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ నివాసి తన్నీడి విజయకుమార్ యుపి ప్రాథమిక పాఠశాల ప్రాంతాల్లో సీసీ రోడ్డులు, డ్రైనేజీ నిర్మాణాలు చెయ్యాలని కోరారు, నిడమర్రు మండలం పెదనిండ్రకోలను గ్రామనివాసి సి.హెచ్.వెంకటేశ్వర రావు శివాలయం చెరువుకు రక్షణ కొరకు గోడనిర్మాణం చేపట్టాలని కోరారు, నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామనివాసి వాకమూడి ఇంద్రకుమార్ మా స్వర్ణగ్రామ సచివాలయంలో వెల్ఫేరు అసిస్టెంటు, డిజిటల్ అసిస్టెంటు రెండు పోస్టులు భర్తీచెయ్యాలని, వాటరు కొరకు క్రొత్త పైపులైను మంజూరు చెయ్యాలని కోరారు, నిడమర్రు మండలం అడవికొలను గోలి పుండరీకాక్షుడు తాడేపల్లిగూడెం నుండి అడవికొలనుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, యంపిపి ధనికొండ ఆదిలక్ష్మి, జిల్లా, నియోజక వర్గం, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# రొయ్యల ధర తగ్గించడం నిరసిస్తూ రాస్తారోకో

- ఉరితాళ్ళుతో ఆక్వా రైతుల వినూత్న నిరసన
- రోడ్డుపై రొయ్యలను పడవేసి నిరసన







ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రొయ్యల ధర కిలో 1 కి రూ. 50/- తగ్గించి కొనుగోలు చేయడాన్ని నిరసిస్తూ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వై జంక్షన్ రహదారిపై శుక్రవారం ఆక్వా రైతులు రాస్తారోకో నిర్వహించారు. రొయ్యలను రహదారిపై పడవేసి నిరసన వ్యక్తం చేశారు. ఉరితాళ్లు మెడకు వేసుకుని వినూత్న రీతిలో కూడా నిరసన వ్యక్తం చేశారు. దీంతో రహదారి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ రొయ్యల ప్రాసెసింగ్, సీడ్, ఫీడ్ ప్లాంట్ల యజమానులు అక్వా రైతులను తీవ్ర నష్టాలు ఊబిలోకి గెంటేస్తున్నారని వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగి రొయ్యల సాగు రైతులును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రొయ్యల సాగు రైతులంతా ఐక్యత తో పోరాడి సమస్యలను సాధించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.రెండు మూడు రోజుల్లో అమలాపురంలో రాష్ట్రస్థాయి ఆక్వా రైతుల సంఘం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆ సమావేశంలో క్రాప్ హాలిడే గురించి ప్రధానంగా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వందల కోట్లు రూపాయల్లో రాయితీలు ఇస్తున్నామని ప్రకటించినప్పటికీ అవి రైతులకు ఏమాత్రం అందడం లేదని విమర్శించారు. ఆక్వా రైతులను మోసగిస్తున్న మాఫియా వ్యవస్థ పై ఉక్కు పాదం మోపి, రైతన్నకు గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆక్వా రైతులకు సహక రించ క పోతే రాబోయే కాలం లో రొయ్యల దాన ధరలు పెంచిన, ఫీడ్ ప్లాంట్లను, రొయ్యల ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్న ప్రాసెసింగ్ యూనిట్లను ముట్టడిస్తామని గాంధీ భగవాన్ రాజు తో పాటు పలువురు ఆక్వా రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బోనం వెంకట నరసయ్య, రుద్ర రాజు సత్యనారాయణ రాజు,పి సత్యనారాయణ రాజు, ఇంటి శ్రీరాముడు, బొప్పన హరి కిషోర్, చంటి రాజు, ఎం జాన్ దేవిద్రాజు, శ్రీనివాస రాజు, చిలుకూరి బాలాజీ తదితరులు పాల్గొని మాట్లాడారు.పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజక వర్గాల అక్వా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో

# ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

## అర్జీలకు వేగంగా పరిష్కారం అందించాలి

ప్రజాభూమి ప్రతినిధి - తుని

"ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమం కింద అందిన అర్జీలకు వేగంగా తగ్గిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం వరుసగా రెండో సారి శుక్రవారం తుని నియోజకవర్గం తుని ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో ఎన్.శ్రీధర్, డీడీవో శ్యామల తదితరులతో కలిసి హాజరై, తుని నియోజకవర్గం పరిసర ప్రాంత ప్రజల నుంచి నేరుగా అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, భూరికార్డులు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, పంట నష్టం, సీసీ రోడ్లు, డ్రైన్స్, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికల్లో షెడ్ ఏర్పాటు, విద్యుత్తు వంటి అంశాలపై 82 అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారాల అందించాలని ఆదేశించారు. గత వారంలో ప్రజల నుంచి సేకరించిన అర్జీల పరిష్కారం పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో "ఒక నెల



- ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు దోహద పడుతుందన్నారు. ప్రజలు నేరుగా అధికారులను కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి అందిన అర్జీలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల్లో నమోదైన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి స్థాయిని పెంచేలా తగిన పరిష్కార నివేదికలు ఇవ్వాలన్నారు. వచ్చేవారం జరిగే కార్యక్రమం నాటికి ఈ అర్జీల పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తుని తహసీల్దార్ జీవీఎస్.ప్రసాద్, ఎంపీడీవో జి. మరిడయ్య, అన్ని శాఖల డివిజన్, మండల స్థా ఓయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్య వేధింపుల కేసులో రెండేళ్ల జైలు



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

భార్యను అదనపు కట్నం కోసం వేధించిన కేసులో నిందితుడు బొల్లిగర్ల కొండలుకు నూజివీడు ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఓ. అనూష రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో అప్పటి ఎస్ఐ డి. చంద్రశేఖర్ దర్యాప్తు చేపట్టగా, ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. ప్రసన్న వాదనలు వినిపించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ జ్యోతి బస్ సాక్షులను కోర్టులో హాజరుపరిచి విచారణ పూర్తి చేశారు.

### రావులపాలెం బస్టాండ్ ఎదుట

# ఇన్ గేట్ ప్రధాన రహదారి మూసివేతతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## తక్షణమే రహదారి ఓపెన్ చేయాలని ప్రజల విజ్ఞప్తి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం బస్టాండ్ ఇన్ గేట్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిని ఇటీవల మూసివేయడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అంబేద్కర్ నగర్, ఇందిరా కాలనీ, గొంతలమ్మ పేట, ఎంప్లాయిస్ కాలనీ, ఆదిలక్ష్మి నగర్, కొత్త కాలనీ తదితర ప్రాంతాల ప్రజలకు ఈ రహదారి ప్రధాన రాకపోకల మార్గంగా ఉండటంతో సమస్యలు మరింత పెరిగాయి. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణికులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తూ ఉండగా, రహదారి మూసివేత కారణంగా ప్రజలు చాలా దూరం తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు అధికమై వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా, బస్టాండ్ పరిసర ప్రాంతంలోని సర్వీస్ రోడ్డులోనే బస్సుల రాకపోకలు, పార్కింగ్ నిర్వహించడం వల్ల పాదచారులకు నడవడానికి కూడా స్థలం లేక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డుపై ఎప్పటికప్పుడు బస్సులు నిలిపివేయడం వల్ల ప్రమాద భయం నెలకొంది. అత్యవసర సేవలపైనా ఈ రహదారి మూసివేత ప్రభావం చూపుతోంది. ఈ జంక్షన్‌కు ఇరువైపులా ఆసుపత్రులు ఉండటంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సకాలంలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని



ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులు, సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హైవే, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసి రావులపాలెం బస్టాండ్ ఇన్ గేట్ ఎదురుగా మూసివేసిన ప్రధాన రహదారిని తక్షణమే తిరిగి ఓపెన్ చేయాలని, అలాగే సర్వీస్ రోడ్డులో బస్సుల పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్ బి ఎస్ కే అమలుపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన

## పీహెచ్‌సీ ర్యాలీ పరిధిలో సేవలపై సమగ్ర సమీక్ష.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) అమలుపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన బుధవారం నిర్వహించబడింది. ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర తెలిపారు. పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, విశాఖపట్నానికి చెందిన ప్రతినిధి డాక్టర్ రమణ యడ్ల 'మల్టీ సెంట్రిక్ స్టడీ'లో భాగంగా పీహెచ్‌సీ-ర్యాలీని సందర్శించి ఆర్ బి ఎస్ కే కార్యక్రమం అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ-ర్యాలీలో ఆర్ బి ఎస్ కే స్క్రీనింగ్ రిజిస్టర్లు, రిఫరల్ రిజిస్టర్లు, ఫాలోఅప్ రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ వివరాలను పరిశీలించారు. అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో 0-6 సంవత్సరాల పిల్లల స్క్రీనింగ్, గ్రోత్ మానిటరింగ్, పోషకాహార లోపాల గుర్తింపు రికార్డులను పరిశీలించి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్‌ఓ) అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ కింద పిల్లల ఇంటింటి స్క్రీనింగ్, 4 డిఎస్ గుర్తింపు, డి ఈ ఐ సికు రిఫరల్స్ ప్రక్రియపై సిబ్బందితో చర్చించారు. 104 మొబైల్ హెల్త్ టీమ్ ద్వారా పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్, స్పాట్ మేనేజ్‌మెంట్, రిఫరల్ లింకేజీలను సమీక్షించి వాహన లాగ్‌బుక్, కేస్ షీట్లను పరిశీలించారు. పీహెచ్‌సీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రమణ యడ్ల, చిన్నారుల ఆరోగ్య పరీక్షల రికార్డులు, హైరిస్క్ కేసుల గుర్తింపు, డి ఈ ఐ సికు రిఫరల్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశా, ఏఎన్ఎం, ఏ డబ్ల్యు డబ్ల్యు, సిహెచ్‌ఓలు, మొబైల్ హెల్త్ టీమ్‌ల సమన్వయంతో ఆర్ బి ఎస్ కే కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందని డాక్టర్ రమణ యడ్ల ప్రశంసించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి మూల్యాంకన ప్రక్రియతో జిల్లా స్థాయి పరిశీలన ముగిసినట్లు డిఎం ఎ హెచ్‌ఓ డాక్టర్ ఎం. దుర్గారావు దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ఎ ఎన్ సి డి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత, పీహెచ్‌సీ వైద్యాధికారి, డి ఈ ఐ సిమేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్లో మంత్రి నిమ్మల సాదాసీదా ప్రయాణం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబులు ఇచ్చిన ఇంధనం పొదుపు పిలుపుకు స్పందిస్తూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముందుకు సాగుతున్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న నిమ్మల నేడు నో వెహికల్ డే పాటిస్తూ, ఉదయం పాలకొల్లులోని తన నివాసం నుంచి సైకిల్‌పై బయలుదేరిన మంత్రి, రైల్వే స్టేషన్‌కు చేరుకుని టికెట్ తీసుకుని పాసింజర్ రైలులో ఉదయం 6 గంటలకు విజయవాడకు ప్రయాణమయ్యారు. ట్రైన్‌లో సాధారణ ప్రయాణికుడిగా ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులను పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రయాణికుడు ఇచ్చిన టిఫిన్ చేస్తూ సరదాగా గడిపారు.విజయవాడ లోని రామవరప్పాడు రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి సైకిల్‌పై మంగళగిరి





లోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి బయలు దేరారు.18 కి. మీ సైకిల్ తొక్కుకుంటూ తాడేపల్లి చేరుకోగా, మార్గ మధ్యలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారు కలవగా, ఆయనను కూడా సైకిల్ పై ఎక్కించుకుని, పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో కలసి మీడియా తో మాట్లాడరు.

## దెందులూరులో ఆన్‌లైన్ మహానాడు ఏర్పాట్లు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడును ఈ నెల 28, 29 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.ఏలూరు జెడ్పీ అతిథి గృహంలో జరిగిన సమీక్షా సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఇంధన పొదుపులో భాగంగా అధిష్టానం ఆన్‌లైన్ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నప్పటికీ కార్యకర్తల్లో ఎలాంటి నిరుత్సాహం లేకుండా పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించాలని సూచించారు. మహానాడు వీక్షణ కేంద్రాలకు వచ్చే పార్టీ శ్రేణుల కోసం ప్రత్యేక భోజనాలు, చల్లని మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, షెడ్లు, కూలర్ల వంటి సౌకర్యాలు కల్పించాలని నేతలకు ఆదేశించారు.అలాగే క్లస్టర్ల వారీగా బాధ్యతలు పంచుకుని సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్ సుధాకర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు

"వైయస్సార్సీపి గవర్నమెంట్ లో మాస్కులు, పీపీఈ కిట్లు అడిగినందుకే వేధింపులకు" గురై అసువులు బాసిన సుధాకర్.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట


కరోనా కష్టకాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యుల రక్షణ కోసం మాస్కులు, పీపీఈ కిట్లు కోరినందుకే డాక్టర్ సుధాకర్‌ను అప్పటి జగన్ ప్రభుత్వం వేధించి ఆయన మరణానికి కారణమైందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆత్రేయపురం మండలం తాడిపూడి వంతెన వద్ద మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలంగి రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్ పాలనలో ఒక ఉన్నత విద్యావంతుడైన వైద్యుడిని కూడా గౌరవించకుండా మానసికంగా, శారీరకంగా వేధించి పిచ్చివాడిగా ముద్ర వేసి హింసించారని విమర్శించారు. కరోనా సమయంలో వైద్య సిబ్బంది భద్రత కోసం అవసరమైన సామగ్రి కోరడమే ఆయన చేసిన తప్పుగా మారిందన్నారు. ఒక డాక్టర్ ప్రాణానికి కూడా విలువలేని పరిస్థితి అప్పటి పాలనలో నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు వైసీపీ పాలనలో నిత్యకృత్యంగా మారాయని ఆరోపించిన ఆయన, 2014--19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో అమలు చేసిన అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని కూడా నిలిపివేసి దళిత యువతకు అన్యాయం చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాల పునరుద్ధరణతో పాటు అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని మళ్లీ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వట్లూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

రుణాలు విడుదల చేయడంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

దళితసేన ఫిర్యాదు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ఏలూరు నగరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏలూరు రీజినల్ మేనేజర్ పక్కల కాళి దాసుని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ రీజినల్ మేనేజర్ ఏలూరు వారి కార్యాలయం కలసి పిఎంఈజీపి పథకం లో రుణమును విడుదల చేయుట లోవీధి నిర్వహణలో లో తీవ్ర నిర్లక్ష్యం ,జాప్యం ఆ లక్ష్యం కారణంగా సుమారు 6 నెలల నుండి సుమా రు 25-30 సార్లు దళిత హిళను బ్యాంకు చుట్టూ తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వట్లూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముత్యాల ఝాన్సీ రాణి పెదవేగి మండలం మహిళా అధ్యక్షురాలు రెమల్లే స్వర్ణకమలం పాల్గొన్నారు.

## డ్రైవర్లు యూనిఫాం ధరించాలి



ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి వాహనాలు నడపాలని కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. భగత్ సింగ్ ఆటో యూనియన్ ఏర్పడిన నూతన కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు మాత్రమే వాహనాలు నడపాలని ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని ఆయన సూచించారు .వాహనంలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్ నియమ నిబంధనలు పాటించాలి అని అన్నారు ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు ముదిగొండ ఖాదర్, ఉపాధ్యక్షులు సూర్యం, అశోక్, వలి ,శ్రీను రవి, ఏఐటీయూసీ కుక్కునూరు కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కూరాకుల బాబురావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 23 మే 2026


## జీవవైవిధ్య చిత్రలేఖన పోటీలలో పోలీస్ పిల్లల ప్రతిభ

**విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోడైవర్సిటీ -- 2026) పురస్కరించుకొని నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలలో పోలీస్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న "పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్" నుండి ఈ పోటీలలో ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా, ముగ్గురు విద్యార్థులు టాప్ బహుమతులను కైవసం చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు "జీవవైవిధ్యం" అనే అంశంపై ఈ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇందులో పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు జూనియర్ కేటగిరిలో తమ కుంచెతో పర్యావరణ స్పృహను చాటిచెప్పి క్రింది బహుమతులను సాధించారు. సస్మిత్ (6వ తరగతి): పోటీలలో అత్యంత విశిష్ట ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి తో పాటు రూ. 500 నగదు పురస్కారాన్ని అందుకున్నాడు. ఎం. ధనుష్ (6వ తరగతి): తన సృజనాత్మకతతో ద్వితీయ బహుమతి ని సొంతం చేసుకున్నాడు. పి. వేదాంత సాయి (6వ తరగతి): ఉత్తమ ప్రతిభకు గాను కన్సొలేషన్ బహుమతి కి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొంది, సమ్మర్ క్యాంప్‌కు పోలీస్ కుటుంబానికి గర్వకారణంగా నిలిచిన విజేత విద్యార్థులను జిల్లా ఎస్పీ పి. జగదీష్ శుక్రవారం తమ చాంబర్ నందు ప్రత్యేకంగా పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ప్రశంసిస్తూ... పోలీస్ పిల్లల సృజనాత్మకతను, దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఈ సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతోందని, ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన పిల్లలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ హిందూపురం సాధించుకుందాం

### -సమీక్ష సమావేశంలో మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్వచ్ఛ హిందూపురం సాధనలో అందరూ కూడా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమిషనర్ తన ఛాంబర్ లో పట్టణ వ్యాప్తంగా ఉన్న రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలో నాలుగు వారాలపాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు తమ వంతుగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించాలని కోరారు. దీంతోపాటు ఆయా అసోసియేషన్ ప్రతినిధులు, సంఘాలలో కూర్చొని ప్రతి ఒక్కరికి స్వచ్ఛ హిందూపురంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జెసిబి, ట్రాక్టర్ అసోసియేషన్ ఒక్కరోజు ఆరు గంటల పాటు వాహనాలను పట్టణ పరిశుభ్రత కోసం వినియోగించాలని కోరారు. వాహనాలను సమకూర్చుకుని ముందుకు వస్తే మునిసిపల్ అధికారులు, కార్మికులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి పట్టణ పరిశుభ్రత కోసం కృషి చేద్దామన్నారు. పూల మార్కెట్ వ్యాపారులు మార్కెట్ లో ఎక్కడపడితే అక్కడ వాడి పోయిన పూలను వేయకుండా చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని అందులో వేయాలన్నారు. శనివారం మార్కెట్ ఆవరణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొంటారని, అన్ని అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని స్వచ్ఛ హిందూపురంపై అవగాహన పెంచుకొని పట్టణ సుందరీకరణకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్, జామియా మసీదు ముతవల్లి అస్లాం, రోటరీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

### -మౌలిక సదుపాయాల పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు పరిశీలించారు. వార్డులో పర్యటిస్తూ రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు తమ వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను సురేంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ బాలాజీ, స్థానిక మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల రీడింగ్ మోసాలపై విచారణ జరపాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ వ్యాప్తంగా పెట్రోల్ బంకుల రీడింగ్ మోసాలపై అధికారులు వెంటనే విచారణ చేయాలని భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు అత్తార్ బాబా డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిప్యూటీ తహసిల్దార్ మహేష్ కు వినతిని అందించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వరుసగా పెంచడం, ఫిట్‌నెస్ ఛార్జీలు అధికంగా విధించడం, స్పేర్ పార్ట్స్‌పై జీఎస్టీ అమలు చేయడం వల్ల ఇప్పటికే రవాణా రంగానికి చెందిన డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉపాధి కోల్పోయి అల్లాడుతున్నారని భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో హిందూపురంలోని పలు పెట్రోల్ బంకుల్లో డిజిటల్ రీడింగ్‌లో తేడాలు ఉండటంతో వాహనదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రవాణా రంగాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, పెరుగుతున్న ఇంధన ధరలు, పన్నుల భారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

- **పాల్గొన్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**
- **రాబోయే 15 నుండి 20 నెలల్లో రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రాయదుర్గం మండలంలోని ఉడేగోళం గ్రామంలో 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, కలెక్టర్, జెసి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామాన్ని ఎంచుకోవడం అదృష్టమని, ప్రతి శుక్రవారం నాలుగు వారాలపాటు జిల్లా కలెక్టర్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, దీంతో ఈ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలందరూ అధికారులతో సహకరించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతుంటాయని, ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఆ విలేజ్ సర్వేయర్, మండల్ సర్వేయర్, మండల్ సిబ్బంది అందరూ కూడా ఆ ఒక్క రోజు పూర్తిగా గ్రామంలోనే ఉంటారన్నారు. అదే కాకుండా వారు తర్వాత మళ్లీ అదే గ్రామానికి వస్తారన్నారు. సుమారుగా జిల్లా వ్యాప్తంగా ఖచ్చితంగా ఒక సంవత్సరంలో ప్రతి ఒక్క గ్రామంలోనూ కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో కొన్ని గ్రామాల్లో ఎక్కడైతే ఎక్కువ గ్రీవెన్స్ ఉన్నాయో, ఆ గ్రామాలని ముందుగా ఎంపిక చేసుకోమని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క గ్రామాన్ని కూడా సుమారు ఒక సంవత్సరం సమయం లోపల విజిట్ చేసుకొని... నిజాయితీగా సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఎక్కడైతే గ్రీవెన్స్ ఎక్కువ ఉన్నాయో ఆ గ్రామాలని ఎంపిక చేసుకొని సంబంధిత తహసిల్దార్ ఆ ఒక్క గ్రామానికి వెళ్ళడం జరుగుతుందని, రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు వెళ్ళినప్పటికీ ఏవైతే మనం పరిష్కారం చేయగలుగుతామో, అవన్నీ ఖచ్చితంగా పరిష్కారం చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏవైతే పరిష్కారం చేయలేమో, అలాంటివి కూడా అక్కడ ఉన్న ప్రజలకు చెప్పడానికి అవకాశం వస్తుందన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాబోయే 15 నుండి 20 నెలల్లో రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం మన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక గ్రామం – నాలుగు సందర్శనలు కార్యక్రమం శరవేగంగా సాగుతోందన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు, ఈ కార్యక్రమానికి చాలా వ్యత్యాసం ఉందని, గతంలో గ్రామాల నుంచి అర్జీలు తీసుకుని తహసిల్దార్ లేదా ఆర్డీఓ ఆఫీసుల్లో పరిష్కరించేవారని, కానీ ఇప్పుడు, సమస్యల పూర్తి నివారణ కోసం ప్రతివారం ఒక తహసిల్దార్ ఒకే గ్రామాన్ని వరుసగా నాలుగు వారాల పాటు సందర్శిస్తారన్నారు. మొదటి వారం గ్రామంలో ముందస్తుగా దండోరా వేయించి ప్రచారం కల్పిస్తారని, ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి, వారికి రసీదులు అందజేస్తారన్నారు. రెండో, మూడో వారంలో స్వీకరించిన అర్జీలను ఒక వారం వ్యవధిలో వీలైనంత వరకు పరిష్కరించి, తదుపరి వారాల్లో మళ్లీ అదే గ్రామానికి వెళ్లి పురోగతిని సమీక్షిస్తారన్నారు. నాల్గవ వారం తహసిల్దార్ తన టీంతో (విలేజ్ సర్వేయర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ సిబ్బంది) కలిసి గ్రామంలోనే ఉండి, సాధ్యమైన అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని, ఒకవేళ సాంకేతిక లేదా చట్టపరమైన కారణాల వల్ల ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే, ఆ విషయాన్ని నేరుగా గ్రామస్తుల సమక్షంలోనే దరఖాస్తుదారునికి స్పష్టంగా వివరిస్తారన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 50 శాతం పైగా రీ-సర్వే పనులు పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో రాబోయే సంవత్సరంలోగా రీ-సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు వారాలుగా ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే 32 గ్రామాల్లో తహసిల్దార్లు రెండు విడతల సందర్శనలను పూర్తి చేశారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారులు కూడా ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం ఒక గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక్కొక్క తహసిల్దార్ పరిధిలో 15 నుండి 20 రెవెన్యూ గ్రామాలు ఉంటాయని, రాబోయే 15 నుండి 20 నెలల కాలంలో ప్రతి గ్రామాన్ని ఈ కార్యక్రమం కింద కవర్ చేస్తామని చెప్పారు. మొదటి విడతగా జిల్లాలోనే అత్యధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని "రెవెన్యూ గ్రీవెన్స్ లేని గ్రామం"గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యం : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వజ్రకరూరు మండలంలోని రూపా నాయక్ తండా (వెంకటం పల్లి తాండా) లో ఆర్ డి టి పాఠశాల ప్రాంగణంలో గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తీ ఆ బా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ప్రజలకు సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా "జన్ భాగిదారి సబ్సే దూర్ సబ్సే పహ్లే" ద్వారా జిల్లాలో కనీస మౌలిక వసతులు లేని తాండాలను గుర్తించడం జరిగిందని అందులో భాగంగా ప్రస్తుత తండాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. అరులైన వారు ప్రభుత్వ పథకాలు పెన్షన్లు, గృహాలు, రేషన్ కార్డులు, జాబ్ కార్డులు హెల్త్ కార్డు తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 18 నుండి 25 వరకు పిఎం జన జాతీయ గ్రామ ఉద్కర్ష అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎంపికైన గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను ఇతర అభివృద్ధి పనులు కల్పించడం గిరిజనులలో ఆర్థిక సాధికారత కల్పించుట గిరిజనుల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుట ఆరోగ్యకరమైన జీవితం కల్పించుట తదితర అంశాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతున్నదన్నారు. రూపా నాయక్ తండాలో పీఎం ఏవై కింద 88 గృహాల ప్రతిపాదనలు జరిగాయని అలాగే పంచాయతీరాజ్ శాఖ ద్వారా 62 సిసి రోడ్లు పనులకు సంబంధించి సుమారు రూ.68.8 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా జలజీవన్ మిషన్ సంబంధించి మూడు పనులకు ప్రతిపాదించినట్లు తెలిపారు అలాగే 440 ఇళ్లకు సోలార్ సౌకర్యం కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 0. నుండి 40 ఏళ్ల వయసు వరకు 1605 మంది విద్యార్థులకు సికిసేల్ ఎనిమియా ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నూతనంగా 2 అంగన్వాడి భవన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ శాఖలైన ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యం, గృహ నిర్మాణం మత్స తదితర శాఖ అధికారులు ఆయా పథకాలను సద్వినియం చేసుకోవాలని గిరిజన తండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శైలజ, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, స్కిల్ దెవలప్మెంట్ ఆఫీసర్ ప్రతాపరెడ్డి , పంచాయతీరాజ్ డి ఈ రసూల్ , పంచాయతీ నోడల్ ఆఫీసర్ డా. కృష్ణమూర్తి నాయక్, డిప్యూటీ ఎంపీడీవో గౌస్, మత్స శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్ , డిపిఎంయు గోపి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురు ప్రసాద్, డిప్యూటీ హెచ్ ఈ ఓ సత్యనారాయణ, స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్, తులసీదాస్ నాయక్, గోపాల్ నాయక్, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరని ఉద్యోగ హామీ -బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి

### -4వ రోజు నిరసనలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పురపాలక సంఘంలో గత మూడు దశాబ్దాలుగా విధులు నిర్వహించి విశ్రాంతి పొందిన కార్మిక కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగ హామీలను అధికారులు విస్మరించారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీఆర్ రాము ఆరోపించారు. విశ్రాంతి పొందిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ ఉద్యోగాలను బాధిత కుటుంబాలకు కాకుండా ఇతరులకు కేటాయించడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న కార్మికుల నిరసన కార్యక్రమం శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు విధులు పూర్తిచేసుకుని మునిసిపల్ కమిషనర్ ఛాంబర్ ముందు పెద్దఎత్తున ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆప్కాస్‌లో పనిచేసిన పలువురు కార్మికులు రిటైర్డ్ కావడం, మరికొందరు మృతి చెందడం జరిగిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని గత ఏడాది నుంచే మున్సిపల్ అధికారులను కోరుతున్నామని తెలిపారు. ప్రస్తుత కమిషనర్ మల్లికార్జునతో పలుమార్లు చర్చలు జరిపామని, నెల రోజుల క్రితం 25 మందిని అదనపు కార్మికులుగా తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఆ హామీని అమలు చేయకుండా, బాధిత కుటుంబాలను పక్కనపెట్టి ఇతరులను పనిలోకి తీసుకోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలను అంగట్లో సరకుల్లా అమ్ముకుంటున్నారా అంటూ సీఐటీయూ నాయకులు ప్రశ్నించారు. కార్మిక కుటుంబాలు న్యాయం కోరితే కమిషనర్ నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని, తన ఇష్టం వచ్చిన వారిని పనిలోకి తీసుకుంటానంటూ మాట్లాడటం బాధాకరమని తెలిపారు. కమిషనర్ వైఖరి కారణంగానే కార్మికులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, కమిషనర్ వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ సంఘం కార్యదర్శి మురళి, సహాయ కార్యదర్శి మల్లయ్య, కోశాధికారి చంద్రశేఖర్, నాయకులు శ్రీరాములు, మంజు, రామాంజనప్ప, బాబయ్య, కుమార్, హనుమంతు, మహిళా నాయకులు కవిత, మహేశ్వరమ్మ, గంగరత్న, ఈశ్వరమ్మ, షీలా తదితరులు పాల్గొన్నారు.

## కాలువలతో పాటు రహదారుల నిర్మాణం చేపట్టండి

### -కమిషనర్ ను కోరిన ముద్దిరెడ్డిపల్లి వాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో మురుగు కాలువలతో పాటు రహదారుల నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు శుక్రవారం టిడిపి నాయకులు బండారు బాలాజీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, టిడిపి నాయకులు బండారు బాలాజీ మాట్లాడుతూ, పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అయితే ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలోని సుభాష్ నగర్, దుర్గమ్మ గుడి వీధి ప్రాంతాలలో సుమారు 500 కుటుంబాలు 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని, పలుమార్లు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. అయితే ఇప్పటివరకు ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమైనారని, ఎమ్మెల్యే బాలకృష్ణ పట్టణాభివృద్ధిలో భాగంగా విరివిగా నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తున్నప్పటికీ తమ ప్రాంత అభివృద్ధిలో అధికారులు సవితి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మురుగు కాలువలతో పాటు రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఎమ్మెల్యే బాలకృష్ణ ఇప్పటికే ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలలో తాము అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు రోజుల్లో ఆయా ప్రాంతాలను పరిశీలన చేసి అభివృద్ధి పనులను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తో పాటు ఆ ప్రాంత ప్రజలు రూపా, సరోజమ్మ, అరుణ, రామాంజనేయులు, అనిల్ కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## సీఎం యాదమరి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

### -ట్రయల్ రన్ నిర్వహించిన చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాదమరి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ మరియు బందోబస్తు ఏర్పాట్లపై చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేక దిశా నిర్దేశం చేశారు.యాదమరి మండలంలో జరుగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్న నేపథ్యంలో కాన్వాయ్ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.చిన్నారెడ్డిపల్లి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన హెలికాప్టర్ దిగే ప్రదేశం నుంచి సభా ప్రాంగణం, ఆరోగ్య కేంద్రం వరకు ట్రయల్ రన్ నిర్వహించి, కాన్వాయ్ సిబ్బంది విధులు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణపై సూచనలు చేశారు.కాన్వాయ్‌లో విధులు నిర్వహించే ప్రతి డ్రైవర్, రోప్ పార్టీ, పైలట్ వాహన సిబ్బంది అత్యంత అప్రమత్తంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వాహనాల మధ్య తగిన దూరం పాటిస్తూ నిర్ణీత వేగ పరిమితిలోనే ప్రయాణించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన మార్గమంతా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక మళ్లింపు మార్గాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాన్వాయ్ ప్రయాణించే సమయంలో సాధారణ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందికి ఆదేశించారు.సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్య కూడళ్లు, వాహనాల నిలిపే ప్రదేశాలు మరియు రహదారి వెంట సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల పట్ల అలసత్వం వహించకుండా, తమకు కేటాయించిన బాధ్యతలను అప్రమత్తంగా నిర్వర్తించి ఎలాంటి భద్రతా లోపాలు జరగకుండా చూడాలని ఎస్పీ తుషార్ డూడి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా ఐపీఎస్, అదనపు ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఏఆర్ అదనపు ఎస్పీ దేవదాస్, చిత్తూరు ఎస్డీపీఓ జె. వెంకటనారాయణ, పోలీసు అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులతో ప్రకృతి విలయతాండవం

### నేలకొరిగిన అరటి చెట్లు - దిక్కు తోచని స్థితిలో రైతన్న - దాదాపు నాలుగు కోట్ల రూపాయల పంట నష్టం



ప్రజాభూమి,పులివెందుల

ఉరుములు, మెరుపులు,భారీగా ఈదురు గాలుల తో ప్రకృతి విలయ తాండవం చేసి రైతు కంట కన్నీరు నింపింది. రైతులు అప్పుల బాధ నుంచి కోలుకుంటాం అని అనుకునే లోపే మరింత అప్పుల్లోకి నెట్టింది. ఈ ప్రకృతి విలయ తాండవాల తో రైతులు విల విలలాడిపోతున్నారు. గురువారం అర్ధరాత్రి వేచిన భారీ ఈదురుగాలులకు పులివెం దుల మండలంలోని నల్లపు రెడ్డి పల్లె,నల్లగొండ వారి పల్లె, ఈ కొత్తపల్లె,మల్లికార్జునపురం తదితర గ్రామాలలో దాదాపు 170 హెక్టార్లలో అరటి చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ సంఘటనతో దాదాపు రైతులకు నాలుగు కోట్ల రూపాయల మీద నష్టం వాటిల్లినట్లు ఉద్యానవన అధికారులు అంచనాలు వేశారు. గత సంవత్సరములో అరటి పంట దిగుబడి బాగా వచ్చిన రైతులకు ఫలితం లేకుండా పోయింది.అరటి ధర పతనం అవడంతో వ్యాపార స్తులు అడిగిన ధరకు అరటి ఇవ్వలేక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పుల ఊబిలోకూరుకు పోయారు. టన్ను ధర 2000 రూపాయలకు కూడా కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు ముందుకు రాకుండా పోయారు. అప్పట్లో రైతులు పంటను విక్రయించకుండా తోటలోనే వదిలేశారు. ఈ సంవత్సరం అరటి ధర భారీగా పెరగడంతో తమ చేసిన అప్పులు తీరుతాయి అనుకునే లోపే ప్రకృతి రైతన్న పై విలయ తాండవం చేసింది. దీంతో అరటి పంట పూర్తిగా దెబ్బతినింది. రైతుల పరిస్థితి అతివృష్టి ,అనావృష్టిగా మారిందని, తమ కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

రైతన్నను ఆదుకునే దిక్కెవరు

ప్రకృతి విలయతాండవంతో రైతుల పండించిన అరటి పంట నేల కొరగడంతో ఆ దృశ్యాన్ని చూసిన రైతన్న నీకు దిక్కు ఎవరన్నా అంటూ రైతుల పట్ల బాధను వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్స రాలుగా రైతులు నష్టపో నష్టపోతున్నప్పటికీ ఉద్యానవన అధికారులు అంచనావేసి ప్రభుత్వా నికి నివేదికలు పంపుతున్నారే గాని ప్రభుత్వం నుంచి చిల్లి గవ్వ కూడా రాలేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరము పెట్టిన పెట్టుబడి కూడా రాక పోవడంతో, తాము వడ్డీలు కూడా చెల్లించ లేకుండా ఉన్నామని, ఈ పరిస్థితిని చూస్తుంటే అసలు చెల్లించే పరిస్థితి కనపడడం లేదని, తమకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## టక్కోలిలో కిషోర బాలికలకు ఆర్థిక నిర్వహణపై అవగాహన

### -పొదుపు మంత్రం నేర్పిన సిడిపిఓ శోభారాణి

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సిద్ధవటం సెక్టార్ పరిధిలోని టక్కోలు అంగన్వాడి కేంద్రంలో కిషోర బాలబాలికల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'కిషోర వికాసం సెషన్ – 7' లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్. శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై, ఆర్థిక నిర్వహణ అంశంపై పిల్లలకు, తల్లులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా సిడిపిఓ శోభారాణి మాట్లా డుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు. డబ్బు అనేది జీవితంలో మన అవసరాలను తీర్చే ఒక సాధనం మాత్రమేనని, అదే అంతిమ లక్ష్యం కాకూడదని ఆమె స్పష్టం చేశారు. సంపాదించిన డబ్బును తెలివిగా, ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలమని సూచించారు. ప్రతిరోజూ కొంత మొత్తాన్ని పొదుపు చేసే అలవాటు చేసుకోవడం వల్ల, భవిష్యత్తులో వచ్చే ఆకస్మిక అవసరాలకు ఆ డబ్బు ఎంతగానో సహాయపడుతుందని వివరించారు. డబ్బును దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించాలని, ఏ వస్తువు కొనుగోలు చేయాలన్నా ముందే ఒక చిన్న ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి అమ్మాయి చిన్నతనం నుంచే స్వయంసమృద్ధి సాధించాలనే ఉద్దేశంతో, వారానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని పొదుపు చేయడం ప్రారంభించాలని సూచించారు. ఇందుకోసం సొంతంగా వారపు బడ్జెట్‌ను రాసుకుంటూ, తమ ఖర్చులను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని బాలికలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి దేవి, శ్రీవిద్య, దీపతో పాటు స్థానిక అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలబాలికలు మరియు వారి తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారా లోకేష్‌ను కలిసిన చేనేత సొసైటీ ప్రతినిధులు

'నేతన్న భరోసా' అమలుకు వినతి

ప్రజాభూమి, సిద్ధవటం: కడప జిల్లాలో గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్ప గారి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సిద్దవటం మండలం, మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్ గ్రామానికి చెందిన శ్రీ భద్రావతి భావనారాయణ చేనేత సొసైటీ సభ్యులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంత్రితో వారు సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే ఆగస్ట్ 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. 'నేతన్న భరోసా' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి ?25,000 ఆర్థిక లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రావతి భావనారాయణ చేనేత సొసైటీ అధ్యక్షుడు జింకా శ్రీనివాసులు, జొన్నాదుల శ్రీనివాసులు, శ్రీరామదాసు ఆంజనేయులు, బిట్టా రాజేంద్ర తదితర ముఖ్య నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు. తమ సమస్యలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని సొసైటీ ప్రతినిధులు తెలిపారు.



## ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

### - దోమల నివారణతోనే వ్యాధులకు అడ్డుకట్ట
### - జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఖాజా మౌనద్దీన్

ప్రజాభూమి, వేముల

దోమల నివారణకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ సూచించారు. వేముల పీహెచ్‌సీ పరిధిలోని వేల్పుల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'డ్రై డే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ తీవ్ర ఎండల కారణంగా అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు తగినంత మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుంటూ ఆరోగ్యంపైశ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండాచూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవ చ్చున్నారు.వాటర్ ట్యాంకులు, కూలర్లు, పూల కుండీలలోని నీటిని తొలగించి ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలని కోరారు. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయని, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ నరేష్, సీహెచ్ఓ వీణాకుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరుణించి కాపాడమ్మా చౌడమ్మ తల్లి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులపట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు సమీపంలోని చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలిం గ చౌడేశ్వరి దేవస్థానం లో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన అధిక జ్యేష్ఠ మాసము మొదటి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామిఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషము లకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహ కులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడి బియ్యము, కుంకు మార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు, పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము.కష్టాలలో ఉన్నపు డు అమ్మను స్మరించిన కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్ర మంలో ఆలయ నిర్వాహకులు , భక్తదులందరూ పాల్గొన్నారు.

## బాల లక్ష్మి నారాయణ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు



ప్రజాభూమి, లింగాల

లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన బాల లక్ష్మీనారాయణ (48 సంవత్సరాలు) శుక్రవారం మరణించడం తో ఆయన భార్య నారాయణమ్మ, కుమారుడు వంశీకృష్ణ,కుమార్తెలు భార్గవి,వాసంతి, అన్న లింగాల మండల విద్యా శాఖ అధికారి రామక్రిష్ణయ్యలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడం తో లక్ష్మీనారాయణ పార్థివ దేహం నుండి రఘురామ్ కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఒక మనిషి మరణానంతరం మట్టిలో కలసిపోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేక బాధ పడుతూ ఉన్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసేలా జీవించే నేత్రదానం అనే బృహత్కార్యం తో అంధ రహిత సమాజం కోసం ప్రతి కుటుంబం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యా య బృందం సభ్యులు క్రిష్ణారెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



## పులివెందులలో ఇంటి వెలివేషన్ తాకుతూ పడిన పిడుగు

### పాక్షికంగా దెబ్బతిన్న ప్రహరీ గోడ
### ఇంటిలో దెబ్బతిన్న విద్యుత్ పరికరాలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో గురువారం రాత్రి పిడుగుపాటుకు భవనం ప్రహరీ గోడ పాక్షికంగా దెబ్బ తినడంతో పాటు,ఇంటిలోనే విద్యుత్ వైర్లు కాలిపోయాయి. వివరాలలోకి వెళితే గురువారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడినటువంటి వర్షానికి రాణితోపు సమీప ప్రాంతాల్లో పురుషోత్తం రెడ్డి వీధి ఆసం రాజారెడ్డి నివాస గృహం రెండవ అంతస్తు మీద పిడుగుపాటు ప్రభావంతో ఎలివేషన్ గోడ పాక్షికంగా దెబ్బతినగా పిడుగు ప్రభావంతో ఇంటిలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడ డంతో యజమాని కుటుంబ సభ్యులు ఆందోళన పడ్డారు. ప్రమాద తీవ్రత పాక్షికం కావడంతో ఇంటి యజమాని ఆసం రాజారెడ్డి ఊపిరి పీల్చుకున్నారు. పిడుగుపాటు నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందు కు ప్రభుత్వం కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా పిడుగుపాటు సమయంలో భౌతిక రక్షణ , సామాజిక అవగాహన తదితర అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

### - సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో, సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని సీఐ టి. నరసింహులు ముస్లిం సోదరులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముస్లిం మైనార్టీ పెద్దలు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకునేలా అందరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై తాహీర్ హుస్సేన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## కడపలో విద్యుత్ శాఖ మంత్రి పర్యటన



ప్రజా భూమి, కడప సిటీ :

శుక్రవారం కడప పట్టణం నందు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ ఉన్నత ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఆయన వారిని జిల్లాలో అమ లౌవుతున్న విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రాజెక్టుల పై మంత్రి గొట్టిపాటి ఆరా తీశారు. పీఎం సూర్యఘర్ పథకం అమలు పై అధికారులను అడిగి తెలుసుకున్నఆయనసూర్యఘర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించిచారు. కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చే సి పనులను త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు చర్య లు చేపట్టాలి అన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులను మరింత వేగవంతం చేయాలని అధికా రులకు సూచించిన ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని అధికా రులకు గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

## శునకాల దాడిలో గాయపడ్డ పొడదుప్పిని కాపాడిన గ్రామస్తులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం గ్రామం రోడ్ నెంబర్ 19 వద్ద శుక్రవారం అటవీ ప్రాంతం నుండి త్రాగునీటి కోసం వచ్చిన ఒక పొడదుప్పిపై కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించి కుక్కల బారి నుండి ఆ వన్యప్రాణిని కాపాడారు. అనంతరం ఒంటిమిట్ట ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించి వారికి అప్పగించారు. అటవీ శాఖ అధికారులు ఆ పొడదుప్పిని ఒంటిమిట్ట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నర్వకాటి పల్లి అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ రామచంద్రారెడ్డి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు. గ్రామస్తుల సమయస్ఫూర్తిని పలువురు అభినందించారు.

## జ్యోతి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనులపై లోకేష్‌కు వినతిపత్రం అందజేత



ప్రజాభూమి, సిద్ధవటం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను సిద్ధవటం మండలానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి గురువారం మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు. కడప జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా, కడప రాజరాజేశ్వరి కళ్యాణమండపం ఎదురుగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా సిద్ధవటం మండల పరిధిలోని జ్యోతి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనుల ఆవశ్యకతను, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మోహన్ రెడ్డి మంత్రికి సమగ్రంగా వివరించి, ఒక వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రి నారా లోకేష్ సానుకూ లంగా స్పందించారని, త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మోహన్ రెడ్డి మీడియాకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి కడప జిల్లాకు విచ్చేసిన నారా లోకేష్‌కు ఈ సందర్భంగా వారు ఘనంగా అభినందనలుతెలియజేశారు. కార్యక్రమంలో సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, సిద్ధవటం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి విశేష పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో ఉదయం నుంచే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కడప జిల్లా వైద్య శాఖలో కాలం చెల్లిన వాహనాలకు వేలం పాట

### వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు



ప్రజా భూమి, కడప సిటీ:

శుక్రవారం కడపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షత నందు రాష్ట్ర గవర్నమెంట్ ఆరోగ్య డిపార్ట్మె శీట్ నందు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ లో ఉన్న పాత వాహ నములకు సంబంధించి, జిల్లా కమిటీ సమావేశము జరిగిన ది.ఈ సమావేశంలో వై. ఎస్ ఆర్ కడప జిల్లాలో, పరిమితి దాటి నిరుపయోగంగా ఉన్న 07 పాత వాహనాలకు ఈ నె ల 30-05-2026 వ తేదీన వేలం వేయుటకు కమిటీ తీర్మా నం చేయడం జరిగినది. గుర్తిం పు పొందిన వేలం పాటదారులుహెచ్ టి టి పి ఎస్ కొనుగోలు. ఏపీ.గొవ. ఇన్./ వెబ్సైట్లో కనీస రుసుము చెల్లి వేలంలో పాల్గొనవచ్చున నికమిటీ చైర్ పర్సన్ జిల్లా వై ద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్ట ర్ కె.నాగరాజు తెలియజేశారు. ఈ కమిటీ సమావేశంలో డి. ఎం. హెచ్ ఓ ఆఫీస్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ విజయ భా స్కర్, మోటార్ వెహికల్ ఇ న్స్పెక్టర్ ఇస్మాయిల్ ఖాన్, అసిస్టెంట్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ జివి. రఘునాథ వర్మ, చీఫ్ మె కానికల్ ఇంజనీర్ ఏ పి ఎస్ ఆర్టిసి ధీలేశ్వరరావు,సర్వీస్ ఇంజనీర్ మురళీకృష్ణ పాల్గొ పాల్గొన్నారు.

## ఈనెల 26న మెగా జాబ్ మేళా

### నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల

నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి విజయ్ వినీల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 26వ తేదీన ఏపీఎస్ఎస్ డి సి ఆధ్వర్యంలో రింగ్ రోడ్ న్యాక్ బిల్డింగ్ సమీపంలో ఉన్న వైయస్సార్ ఇస్తాలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో దాదాపు పది ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని, జాబ్ మేళా కార్యక్రమంలో తమ సర్టిఫికెట్ల తీసుకొని హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు దివాకర్ 9640015507,చంద్రమోహన్ 8309802035 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# కార్పొరేట్ విద్యా దోపిడీని అరికట్టాలి! ఏఐఎస్ఎఫ్

- ముందస్తు అడ్మిషన్ల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లు నిలిపివేయాలి!
- రీఛార్జ్ పద్ధతిలో ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలి!
- విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి!
- పేద మరియు మధ్యతరగతి కుటుంబాలను దోచుకుంటున్న విద్యా మాఫియాను అరికట్టాలి!

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి. మునిచందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయి. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణుల య్యారా లేదా అన్న విషయం కూడా తెలియ కముందే ముందస్తు అడ్మిషన్ల పేరుతో తల్లిదం డ్రులపై ఒత్తిడి తెచ్చి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. 10% నుండి 25% వరకు




ఫీజులు ముందుగానే కట్టించుకోవడం మాత్రమే కాకుండా, విద్యార్థులు తదుపరి తరగతికి ప్రమోట్ కాకముందే యూనిఫాములు, పుస్తకాలు బలవం తంగా కొనిపించడం దారుణమైన చర్య అని అన్నారు. ఇప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థలు కొత్తగా తీసుకొచ్చిన 'రీఛార్జ్ పద్ధతి' మరింత ప్రమాదకరంగా మారింది. బయట బ్యాంక్ అకౌంట్లలో జీరో బ్యాలెన్స్ లేకుండా కనీస మొత్తాన్ని ఉంచాలని ఎలా చెబుతారో, అదే విధంగా విద్యార్థుల పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థల అకౌంట్లలో కూడా ముందుగానే కొంత మొత్తం తప్పనిసరిగా జమ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. అంటే చదువు ప్రారంభం కాకముందే డబ్బులు డిపాజిట్ చేయించుకొని, విద్యను ఒక రీఛార్జ్ వ్యవస్థలా మార్చేస్తున్నారు.ఇది పూర్తిగా మోసపూరిత విధానం. విద్యను సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే హక్కుగా కాకుండా, డబ్బున్నవారికే లభించే 'వివిఐపీ చదువుల'లా మార్చే ప్రయత్నం జరుగుతోంది. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పరిస్థితులను ఆసరాగా తీసుకొని విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా రీఛార్జ్ పద్ధతిలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను తక్షణమే మూసివేయాలి. విద్య హక్కు... వ్యాపారం కాదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించి కార్పొరేట్ విద్యా దోపిడీకి అడ్డుకట్ట వేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు శివ , పట్టణ కార్యదర్శి చైతు, చరణ్, సంతోష్ ,బోస్ తదితరు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి నిర్మూలనే లక్ష్యం.. ప్రత్యేక కిట్లతో పోలీసుల కట్టుదిట్టమైన నిఘా

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



సూళ్ళూరుపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు గంజాయి నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు గంజాయి రవాణా, అమ్మకాలు, వాడకాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక కిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. గతంలో గంజాయికి అలవాటు పడిన పాత కన్స్యూమర్స్, అనుమానితులను గుర్తించి క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, తడ సరిహద్దు ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. డ్రోన్ కెమెరాలు, ఈగిల్ సంస్థ సమాచారం ఆధారంగా హాట్‌స్పాట్స్‌లో తనిఖీలు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గంజాయి వాడకం, రవాణా, అమ్మకాలపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. సమావేశంలో సూళ్ళూరుపేట సీఐ ఎం. మురలీకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రేణిగుంట మండలం చైతన్య పురం గ్రామంలో ఉచి త పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి డాక్టర్. వెంకటరత్నం మరియు నాగరాజు వారి ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఈ



మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యాధికారి డా. అనూష వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. మొత్తం 50 పశు వులకు గాను 26 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది. అలాగే 6 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 4 గర్భకోశ చికిత్సలు,14 దూడలకు డి వార్మింగ్ అందించారు. ఈ వైద్య శిబిరం 25 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు సమ్మర్ లో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, అన్బలగన్ ,రామానుజులు, శంకరయ్య, స్వాతి, నాగమణి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వపార్టీ సమావేశం!



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు, ఎలక్టోరల్ ఫేజ్-3 "స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ షెడ్యూల్‌పై శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు ఒక ముఖ్యమైన కమ్యూనికేషన్ కార్యక్రమం మరియు సర్వపార్టీ సమావేశం నిర్వహించారు.స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, థర్డ్ ఫేజ్ షెడ్యూల్ అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, జాబితాలో తప్పుల సవరణపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఆర్డీఓ రాజకీయ పార్టీల నాయకులకు వివరించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు చొరవ చూపి సహకరించాలని ఆయన కోరారు.

## టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జల జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

బొజ్జల గెలవాలి కాళహస్తి వెలగాలి అని పనిచేసిన ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త కాలర్ ఎగరేసేలా శ్రీ కాళహస్తి అభివృద్ధి పదంలో నడుపుతున్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ కాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తొట్టంబేడు బాలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మా నాయకులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి చెశీగయ్య రమేష్ చరణ్ శ్రీనివాసులు వాసు రాంబత్తయ్య చంద్ర బత్తయ్య రాంబాబు గోపి భాస్కర్ మునెయ్య మహేష్ గంగాధరం అస్సలాం టైలర్ సంగ నాయకులు తదితరులు పాల్గొన్నారులి

## పిల్లల సమక్షంలో "బొజ్జల" జన్మదిన సంబరాలు

**నెమళ్లూరు బుజ్జి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, సాంస్కృతిక విభాగం**

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్, మంచినీళ్లగుంట అంగన్వాడీ కేంద్రము నందు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినన్ని రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి ఆధ్వర్యంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు పలకలు, బాలపాల ప్యాకెట్ లు, స్వీట్ లు, బిస్కెట్ లు, పంచిపెట్టారు. ఈ సందర్భంగా నెమళ్లూరు బుజ్జి మాట్లాడుతూ... పసిపిల్లలు దైవ సమానులని, ఎలాంటి కల్మషం లేని వారు అలాంటి పసిపిల్లల మధ్య ఎమ్మెల్యే పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నెమళ్లూరు బుజ్జి తెలిపారు. ఎమ్మెల్యే కూడ పసిపిల్లల మనస్తత్వం కలవారని ఎలాంటి కల్మషం లేనివారు కాబట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి బాటలో నడుపుతున్నారు. కావున బొజ్జల సుధీర్ రెడ్డి మరియు వారి కుటుంభ సభ్యులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అష్టైశ్వయాలతో, జీవించాలని శ్రీ జ్ఞానప్రసూనాంభికాదేవి సమేత వాయులింగేశ్వరా స్వామి వారిని ప్రార్థస్తున్నాము. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల శేఖర్, శివకుమార్, బాలయ్య, ఆకుల సునీత, నున్నా అనూషమహమ్మద్, రమేశబాబు, సులేమాన్, వంశీకృష్ణ, టైలర్ వాసు, శివ, హరి, తేజ, నాగమ్మ, మునికుమార్, చందు, సాలారఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఇఓ హామీతో స్విమ్స్‌లో ఆమరణ దీక్షలు వాయిదా

- గురువారం నాటి రాత్రి సిఐటియు నేతలతో జేఇఓ శరత్ చర్చలు.
- మూడు నెలల్లో సమస్య పరిష్కారం రాతపూర్వక హామీనిఅందించిన డైరెక్టర్ ఆర్వికుమార్.
- సిఐటియు నేతల ఆమరణ దీక్ష ప్రకటనతో రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు.
- ఇఓ హామీతో 85 రోజులుగా సాగుతున్న రిలే దీక్షల విరమణ.

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి





స్విమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం నుండి సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షలు వాయిదా పడ్డాయి. టీటీడీ ఇఓ స్వయంగా జోక్యం చేసుకోవడం, జేఇఓ శరత్ చర్చల్లో పాల్గొనడం, డైరెక్టర్ ఆర్ వి కుమార్ రాతపూర్వ హామీని కార్మికులకు అందించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ కార్మికులు తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షలు, రిలే దీక్షలను వాయిదా వేస్తున్నట్టు యూనియన్ నేతలు ప్రకటించారు. సమస్య నేపధ్యం ఇలా ఉంది. స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న 816 మంది కార్మికుల సమస్యల పరిష్కారంలో సాగుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్విమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గత 85 రోజులుగా రిలే దీక్షలు సాగుతున్న విషయం విధితమే. ఉద్యమ సమయంలో రూకేష్ బాబు అనే కార్మికుడు మరణించడం కుమారి అనే మహిళ కార్మికురాలు గుండెపోటుకు గురికావడం లాంటి ఘటనలు స్విమ్స్ ఆసుపత్రిలో తీవ్ర ఉద్రిక్తత కు కారణాలయ్యాయి. ఇలాంటి పరిస్థితులలో శుక్రవారం నాటి నుంచి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నగర నేత కే. వేణుగోపాల్ మరికొందరు కార్మికులు ఆమరణ దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నష్ట నివారణకు టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర రంగంలోకి దిగి సిఐటియు నేతలతో మాట్లాడారు. కార్మికులకు జరిగిన నష్టాన్ని సిఐటియు నేత కందారపు మురళి ఇఓ రవిచంద్ర కి వివరించారు. గత నాలుగేళ్లలో ఒక్కో కార్మికుడు ఐదు లక్షల రూపాయలు నష్టపోయారని ఇఓకు తెలిపారు. సమస్య పరిష్కారానికి తానే బాధ్యత తీసుకుంటానని ఇఓ హామీ ఇచ్చారు. తన ప్రతినిధిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జేఈఓ శరత్ ను గురువారం నాటి రాత్రి చర్చలకు పంపారు. స్విమ్స్ ఆసుపత్రిలోని డైరెక్టర్ ఛాంబర్ లో గురువారం రాత్రి జెఇఓ శరత్ తో సిఐటియు నేతలు కందారపుమురళి, వినాగరాజు, కె వేణుగోపాల్ మరియు స్విమ్స్ కార్మిక నేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నేతలు సోదాహరణంగా వివరించారు. చర్చల అనంతరం జెఇఓ శరత్ మాట్లాడుతూ కార్మికులకు ఇంతటి అన్యాయం జరిగిందని తమ దృష్టిలో లేదని, కొంత సమయం ఇస్తే తాము సమస్య పరిష్కారానికి తోడ్పడుతామని ఇఓ హామీ మేరకు ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. రాతపూర్వక హామీని ఇస్తామని సంపూర్ణంగా సమస్యల పరిష్కారానికి టిటిడి యాజమాన్యం తోడ్పడుతుందని తెలిపారు. దీంతో శుక్రవారం నాటి ఉదయం వందలాదిమంది కార్మికుల సమక్షంలో స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ చర్చల వివరాలను యాజమాన్యం ఇచ్చిన హామీలను కార్మికులకు వివరించారు. తాము మూడు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా కార్మికుల సమక్షంలో సిఐటియు నేతలకు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి ప్రసంగిస్తూ గత రెండున్నర ఏళ్లుగా పదేపదే విజ్ఞప్తులు చేసినా హామీలు మినహా సమస్యల పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. స్వయంగా టీటీడీ ఇఓ హామీ ఇవ్వడం, జేఈఓ శరత్ చర్చలలో పాల్గొనడం, రాతపూర్వక హామీ ఇవ్వడంతో తాము దీక్షలను విరమిస్తున్నామని యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి. సుబ్రమణ్యం, ఎస్. జయచంద్ర, జి బాలసుబ్రమణ్యం, కే వేణుగోపాల్, మాధవ్, ఆర్ లక్ష్మి, ముని రాజా నాగ వెంకటేష్, బుజ్జి, సాయి లక్ష్మి జయంతి, రమేష్, వాసు, బాదుల్లా తో పాటు స్విమ్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రవి, మారి ముత్తు, సూరి, గోపి, జయమ్మ లతో పాటు స్విమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, సీఈవో గోపి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( ఏపీఎస్ఆర్టీసీ ) ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలి ఏఐటీయూసీ డిమాండ్

### శ్రీకాళహస్తి అంబేద్కర్ సర్కిల్ నందు ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా ధర్నా

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కత్తి రవి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటైన ఏపీ ఎస్ ఆర్టీసీ ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడం వల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ప్రైవేటీకరణ వల్ల టికెట్ ధరలు అమాంతం పెరిగి, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం నిలిచిపోయే ప్రమాదం ఉంది. లాభం లేని రూట్లను ప్రైవేట్ ఆపరేటర్లు నడపరు. 50వేల మందికి పైగా ఉద్యోగులు, కార్మికుల ఉపాధికి భంగం కలుగుతుంది వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. 90 ఏళ్లుగా ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న డిపోలు, బస్సులు, ఆస్తులు కార్పొరేట్ శక్తుల పరం కావడం అన్యాయం. ఏపీఎస్ఆర్టీసీ లాభాల్లో నడుస్తున్న రాష్ట్రాల్లో మనది ఒకటి. నష్టాల పేరుతో ప్రైవేటీకరించడం సరికాదు. నష్టాలు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి తప్ప, సంస్థను అమ్మేయడం పరిష్కారం కాదు. ఏపీ ఎస్ ఆర్ టి సి ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలి. సంస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించాలి. కార్మిక సంఘాలతో చర్చించి, ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు హామీ ఇవ్వాలి. ప్రజా రవాణా అనేది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ఏఐటీయూసీ నాయకులు జనార్ధన్ తొన్నటి రమేష్ మురళి పాండు పుట్టయ్య బాలాజీ గణేష్ రాంప్రసాద్ రమేష్ సెక్యూరిటీ యూనియన్ గోపి తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం

**-అభిషేక సేవలోనూ 5 వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం**
**-టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగినప్పటికీ సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అత్యంత సమర్థవంతంగా దర్శన ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి టైమ్ మేనేజ్మెంట్, క్యూలైన్ల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించడంతో దర్శనాల సంఖ్యలో గణనీయమైన వృద్ధి సాధ్యమైందన్నారు. ప్రతిరోజూ సాధారణ దర్శనాలతో పాటు అదనంగా 15 వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా శ్రీవారి అభిషేక సేవ సమయంలోనూ ఐదు వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం కల్పించడం ద్వారా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. సాధారణంగా గురువారం నాడు శ్రీవారికి నిర్వహించే వారపు కైంకర్యాల కారణంగా దర్శన సమయం తక్కువగా ఉన్నా కూడా తొలిసారి రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం కల్పించడం టీటీడీ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ప్రతి గంటకు క్యూలైన్ల పరిస్థితిని ఉన్నతాధికారులు సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలను తక్షణమే అమలు చేయడం వల్ల దర్శన ప్రక్రియ మరింత వేగవంతమైందన్నారు. వేసవి రద్దీ నిర్వహణలో టీటీడీ విభాగాలతో పాటు విజిలెన్స్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయడం విశేష ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు, వైద్య సేవలు, క్యూలైన్లలో సౌకర్యాలు నిరంతరాయంగా అందించేలా అన్ని విభాగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని చెప్పారు. సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన దర్శనం కల్పించడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం అధికార యంత్రాంగం అంకితభావంతో సేవలందిస్తోందని అదనపు ఈవో తెలియజేశారు.

# అలిపిరి పరిసరాల్లో ఫుట్ పాత్ లపై దుకాణాలు తొలగించండి

## - డిప్యూటీ కమిషనర్ అమరయ్య

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

అలిపిరి పరిసరాల్లో భక్తులకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్ లపై ఉన్న దుకాణాలను తొలగించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య అధికారులు, వ్యాపారస్థులకు సూచించారు. భక్తులు, వాహన చోదకుల పిర్యాదు మేరకు ఏ ఎస్పీ రవి మనోహరాచారి, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులతో కలసి అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ పై ఉన్న వ్యాపారస్థులతో మాట్లాడారు. ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేయడం వలన ప్రజలతో పాటు భక్తులకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అలాగే టిఫిన్ షాప్, దుకాణాల వ్యర్థాలు జూ పార్కు రోడ్డు పక్కనే వేయడంతో వన్యమృగాలు వస్తున్నాయని తెలిపారు. కావున ఇక్కడ ఇబ్బందికరంగా ఉన్న దుకాణాలను ఇక్కడ నుండి తొలగించాలని, లేకుంటే మేమే తొలగించడం జరిగితుందని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ వెంట డి ఎస్పీ లు కొండయ్య నాయుడు, భక్తవత్సలం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సి ఐ లు రామ కృష్ణ, రామ్ కిషోర్, ఏసీపీ పార్వతి ప్రియ, పోలీస్, హెల్త్, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ఉన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 23 మే 2026

# ఓటర్ల జాబితా సవరణ సమయంలో బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి - తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి నియోజకవర్గంలో, సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఎస్ఆర్)పై పార్టీ బిఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి పాల్గొని బి.ఎల్.ఏలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత, పార్టీ సిఇసి సభ్యులు మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, "బి.ఎల్.ఎ అంటే పదవి కాదని. పార్టీ భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పూర్తి నిబద్ధతతో పనిచేస్తూ, బూత్ స్థాయిలో





పార్టీ ఓట్లను అక్రమంగా తొలగించకుండా కాపాడాలని, అలాగే దొంగ ఓట్లను గుర్తించి తొలగించేలా చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఇటీవల హర్యానా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఓటర్ల జాబితాపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కర్ణాటకలో ఒకే ఇంట్లో 150 ఓట్లు, హర్యానాలో ఒకే ఇంటి నంబరుపై 30 నుంచి 35 ఓట్లు నమోదైన ఘటనలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఎస్ఎస్ఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేసిన పార్టీలు తీవ్రంగా నష్టపోయాయని, మనం అలాంటి



పరిస్థితులు రానీయకూడదని హెచ్చరించారు. ఎస్ఎస్ఆర్ ప్రక్రియ సాధారణ ఓటర్ల జాబితా సవరణ కాదని, ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే అత్యంత కీలకమైన ప్రక్రియ అని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను స్వయంగా ధృవీకరించాలని, అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించాలని, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని, తప్పులను సరిచేయాలని సూచించారు. బి.ఎల్.ఓలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఓటర్ల సంతకాలతో కూడిన రికార్డులను సక్రమంగా అప్‌లోడ్ చేయించే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థ, నవరత్నాల వంటి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి ప్రజలకు చేరవేశామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ కాలంలో జరుగుతున్న అరాచకాలు, స్వప్రయోజన రాజకీయాలు, దోపిడీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలే పార్టీకి కళ్ళు, చెవులు లాంటి వారని, ప్రతి బూత్‌లో పార్టీని ముందుకు నడిపించే పూర్తి బాధ్యత వారి భుజాలపై ఉందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ప్రతిపక్షాల డైవర్షన్ రాజకీయాలను పట్టించుకోకుండా, పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

- సోషల్ మీడియా ఫోటోలు వైరల్ చేస్తానంటూ బెదిరింపులు చేసిన నిందితుడు.
- కేసు నుంచి తప్పించేందుకు సహకరించిన మహిళా అధికారిణి అరెస్ట్.
- పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులు.
- మైనర్ బాలలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి 16 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై ఆమె పిన్ని భర్త అయిన రామ్మూర్తి (51), తిరుపతి జీఎస్టీ డిపార్టుమెంటులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, బాధితురాలిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన ఘటనపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తిరుపతి పోలీసులు తెలిపారు. నిందితుడు తిరుపతిలో తాను నివసిస్తున్న ఇంటితో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా బాధిత బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అదేవిధంగా బాధితురాలితో ఫోన్ మరియు షేర్ చాట్ ద్వారా జరిపిన చాట్స్, కలిసి దిగిన సన్నిహిత ఫోటోలను తన వద్ద ఉంచుకొని, తాను పిలిచిన ప్పుడు రాకపోతే వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని, ఈ విషయం ఎవరితోనైనా చెబితే ఆమె తల్లిదండ్రులను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితురాలి తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్రంలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్కడ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును జ్యూరిస్డిక్షన్ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. సదరు జీరో ఎఫ్ఐఆర్ ఆధారంగా తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు తిరుపతి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీ భక్తవత్సలం గారు కేసును లోతుగా దర్యాప్తు చేసి కీలక ఆధారాలను సేకరించారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు రామ్మూర్తితో పాటు, కేసు నుంచి అతన్ని తప్పించేందుకు సహకరించిన బాధితురాలి పిన్ని మానస, డిప్యూటీ తహసీల్దార్, రైల్వే కోడూరు వారి పాత్ర కూడా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరినీ తేదీ 21-05-2026 సాయంత్రం 5.30 గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి, అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:
మైనర్ బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తిరుపతి పోలీసులు సూచించారు. సోషల్ మీడియా, చాట్ యాప్స్ ద్వారా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మైనర్ బాలల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బాధితుల గోప్యతను పరిరక్షిస్తూ నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుపతి పోలీసులు స్పష్టం చేశారు.

# జె.వి.వి. ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతి గడియారములు, జ్ఞాపికలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ అధినేత పొణకా దేవసేనమ్మ దాతృత్వంలో పదవ తరగతి పరీక్షలలో స్కూల్ టాపర్ గా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు 2000/- రూపాయల విలువగల చేతి గడియారం,



మెమోంటో, జిప్ ఫైలు ముఖ్యఅతిథి మాజీ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి పొణకా దేవసేనమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం దేవసేనమ్మ గారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు మా ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు చేతి గడియారములు , మెమోంటో లు, జిప్ ఫైలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ విద్యార్థులను చూసి రాబోవు విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది మనము కూడా ఒక వేదిక మీద బహుమతులు అందుకోవాలనే ఆలోచన రావాలని కోరారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని మీరు స్కూల్ టాపర్ గా వచ్చినందుకు మీకు మంచి విద్యను అందించిన ఉపాధ్యాయులకు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే మిమ్మల్ని ప్రోత్సహించేందుకు ఈ బహుమతులు అందజేస్తున్నానని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక వారు ఈ కార్యక్రమం చేసినంతకాలం మా ట్రాసు ద్వారా నిరంతరాయంగా సహకరిస్తామని తెలియజేశారు. విద్యార్థులు అందరూ కూడా ఇష్టపడి చదవాలని మీరు చదివిన స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీ ద్వారా అనేకమందికి సహాయం పొందేలా మీరు ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రజనీకాంత్, ఆనంద్, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, ప్రభాకర్, సుబ్బారావు, ముని భాస్కర్, పుల్లంరాజు, స్కూలు ప్రధానోపాధ్యాయులు భారతి కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జన్మదిన పుష్కరించుకొని

# మండల అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్
ప్రజా శ్రేయస్సే తమ ధ్యేయంగా, శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి తన ఊపిరిగా, నిరాడంబరతే తన నడవడికగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మన శాసనసభ్యులు శ్రీకాళహస్తి ప్రజల ఆరాధ్య దైవం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు మన ప్రియతమ శాసనసభ్యులు బొజ్జల



వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు



అక్షింతల క్రిష్ణయాదవ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి ఎస్టి కాలనీ నందు కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు , శ్రీకాళహస్తి జడ్పిటిసి సుబ్బారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ మరియు పిఎసిఎస్ చైర్మన్ బత్తిరెడ్డి , శ్రీకాళహస్తి మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కామేష్ యాదవ్ , మాజీ పిఎసిఎస్ చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీశ్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథ నాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ రేవిళ్ల రమేష్, యూనిట్ ఇన్చార్జులు బత్తి యాదవ్, సుబ్రహ్మణ్యం నాయుడు, దొరై రాజారెడ్డి, చరణ్, సతీష్. తెలుగు యువత మండల అధ్యక్షుడు చరణ్ రాయల్.పార్టీ నాయకులు తిరుపాలు ,కృష్ణం నాయుడు, ముని రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,శివ, ఎర్రి రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బద్దల అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంరక్షకుడు సుధీర్ రెడ్డి!

### -తుపాకుల ప్రసాద్,గిరిజన విభాగం,టిడిపి

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అనే రెండు ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సమర్థ నాయకుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గిరిజనుల సంరక్షకుడు అని తెలుగుదేశం పార్టీ, గిరిజన విభాగం నాయకుడు తుపాకుల ప్రసాద్ కొనియాడారు. శుక్రవారం జన్మదినం జరుపుకుంటున్న తమ ప్రియతమ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న గిరిజనుల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వారి చిత్రపటాన్ని చేత పట్టుకొని,పిల్లల చేతులమీదుగా కేక్ కట్ చేయించి శుభాశీస్సులు



అందజేశారు.తమలాంటి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి అటు రాజకీయంగాను,ఇటు ప్రభుత్వ పరంగా ఉన్నత పదవులు రావాలని, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి పై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు సులేమాన్, గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి,గిరిజన విభాగం నాయకులు తుపాకుల ప్రసాద్, మారయ్య,మునెమ్మ, వెంకటరమణ, గంగమ్మ,రోజా,తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మూర్తుల ఆశీర్వాదం తీసుకున్న గాలి బ్రదర్స్

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
మండలంలోని దిగువ కొడతనేరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి చలపతి నాయుడు,గాలి మురళి నాయుడు మాతృ మూర్తుల ఆశీర్వాదం తీసున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో మారని అమ్మ ప్రేమ మనం ఎంత వేగంగా దూసుకుపోతున్నా,అమ్మ చూపే అనురాగం మాత్రం మారలేదు.ఒకప్పుడు ఉత్తరాల ద్వారా ప్రేమను పంచుకున్న తల్లులు,ఇప్పుడు వీడియో కాల్స్‌లో బిడ్డల ముఖం చూసి మురిసిపోతున్నారు.కానీ



టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మనం అమ్మకు ఇచ్చే 'సమయం' తగ్గిపోతోందా అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి.అమ్మకు మనం ఇచ్చే అత్యంత ఖరీదైన బహుమతి మన సమయం, ప్రేమేనని అన్నారు.వృద్ధాప్యంలో తోడుగా ఉండాలన్న పిలుపుతల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ధోరణి పెరుగుతున్న నేటి సమాజంలో,అమ్మ విలువను గుర్తించడం అత్యంత అవసరం. మనల్ని నడక నేర్పిన చేతులకు, వృద్ధాప్యంలో ఆసరాగా నిలవడమే మనం చేసే అతిపెద్ద పూజ.ఈ మాతృ దినోత్సవం సందర్భంగా "మనల్ని పెంచి పెద్ద చేసిన మాతృమూర్తి కళ్ళలో కన్నీరు రాకుండా చూసుకుందాం" అని గాలి బ్రదర్స్ అన్నారు.సనాతన ధర్మంలో అమ్మ మహిమ భారతీయ సంస్కృతిలో తల్లి స్థానం దేవతలకన్నా గొప్పదని మాతృదేవో భవ అనే వాక్యం కేవలం ఉపదేశం కాదని అది సనాతన ధర్మపు జీవన సత్యం అని తెలిపారు.యశోదమ్మ ప్రేమ ముందు జగన్నాథుడైన శ్రీకృష్ణుడు కూడా చిన్న బాలుడిగా మారిపోయాడు.గణపతి దేవుడు తన తల్లిదండ్రులనే ప్రపంచంగా భావించి లోక విజేత అయ్యాడని తెలిపారు.ఈ మాతృ దినోత్సవం నాడు అమ్మకు ఖరీదైన బహుమతులు ఇవ్వడం కంటే,ఆమెతో కాసేపు మనసు విప్పి మాట్లాడటం,ఆమె కష్టాన్ని గుర్తించడం ముఖ్యం.అమ్మా, నువ్వు మాకు చాలా ముఖ్యం" అని చెప్పే చిన్న మాట ఆమెకు కొండంత బలాన్ని ఇస్తుంది.దైవం ప్రతిచోటా ఉండలేక అమ్మను సృష్టించాడు.అమ్మ లేని ఇల్లు దీపం లేని గది వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ చౌదరి, తెలుగు యువత నాయకుడు నాని పాల్గొన్నారు.

# కొండ్రెడ్డి కండ్రిగ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి మండలం కొండ్రెడ్డి కండ్రిగ చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది.కొండ్రెడ్డి కండ్రిగ చెరువుకు సమీపంలో ఉన్న ఫారెస్ట్ ఏరియాలో ఒక పురుషుడి మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే చంద్రగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, అతను ఎవరు? ఎక్కడి నుండి వచ్చారు? అనే వివరాల కోసం ఆరా తీస్తున్నారు.



# ఏఎం పురం బస్టాప్ వద్ద గుంతలు పూడ్చివేత

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
తిరుపతి జిల్లా సత్యవేడు మండలం అలివేలు మంగాపురం( ఏఎం పురం) బస్టాప్ వద్ద ఏర్పడిన పలు గుంతలను స్థానిక టిడిపి నాయకులు పూడ్చి వేశారు. వి ఆర్ కండ్రిగ టు టిపి పాలెం మెయిన్ రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసమై అధ్వానంగా మారింది. ఈనేపథ్యంలో ఏయం పురం బస్టాప్ వద్ద బావులను తలపించే గుంతలు ఏర్పడ్డాయి.వాహనాలు గ్రామంలో ఒక వేళాలన్న, ప్రయాణికులు బస్సు ఎక్కడానికి ఇక్కడ వేచి ఉండాలన్న ఇబ్బందులు తప్పని స్థితి ఏర్పడింది.ఈ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణానికి ప్రజా ప్రతినిధి భూమి పూజ చేసి రెండు నెలలు పూర్తిగా వస్తున్న రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఏఎం పురం టిడిపి నాయకులు గోపిరెడ్డి,కోటి తదితరులు వారి సొంత ప్రోక్లైన్ వాహనంతో శుక్రవారం బస్టాప్ వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చి చదును చేయడంతో వాహనదారులకు ప్రయాణికులకు కొంతవరకు ఇబ్బందులు తప్పింది.



# శ్రీ పద్మావతి అమ్మవారి ప్రత్యేక అభిషేక వైభవం

**భక్తుల కోరికలు తీర్చే కలియుగ దివ్య మాతగా పద్మావతి అమ్మవారి మహిమ.**

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుచానూరులో వెలసియున్న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం లో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో కళకళలాడాయి. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కలియుగంలో భక్తులకు



కరుణాకటాక్షాలు ప్రసాదించే దివ్య మాతగా శ్రీ పద్మావతి అమ్మవారు ప్రసిద్ధి చెందారు. శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంగా భావించే అమ్మవారిని దర్శించుకుంటే ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ప్రతి శుక్రవారం జరిగే ప్రత్యేక అభిషేక సేవకు విశేష ప్రాధాన్యత ఉండగా, ప్రతి శుక్రవారం రోజు నిర్వహించే కార్యక్రమం మరింత భక్తిశ్రద్ధల మధ్య సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పాలు, పసుపు, చందనం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని చూసి భక్తులు పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయ అధికారులు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించారు.

# ప్రత్యామ్నాయం చూపండి లేదా నష్టపరిహారం ఇవ్వండి మహాప్రభో -ఓ అభాగ్యురాలి వేడుకోలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం రెడ్డిపాలెం బిట్1, 1476 సర్వే నెంబర్ లో తన తండ్రికి కేటాయించిన 3:18 భూమిని వారి అనుమతి లేకుండా అనధికారికంగా చెరువుగా మలిచి తమను తమ కుటుంబాన్ని నిరాశ్రయులు చేసారని ఆ వేదనతోనే తన తండ్రి మరణించారని ప్రస్తుతం తన తల్లి కూడా



అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులుకు గురవుతుందని ఆమె వైద్యానికి భారీగా ఖర్చు అవుతుండడంతో ఒంటరి అయినా తన తల్లి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నష్టపోయిన తమ భూమికి ప్రత్యామ్నాయం భూమి లేదా నష్టపరిహారం తీసివ్వాలని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని ఇప్పటికైనా గౌరవ జీజ గారు తమ మొర ఆలకించి తమకు నష్టపరిహారం కానీ ప్రత్యామ్నాయ భూమి కానీ కేటాయించాలని వాకాడు మండలం నెల్లిపూడి గ్రామ నివాసి షేక్ రిజ్వానా అధికారులను కోరారు.

# ముఠా వర్కర్స్ కూలి రేట్లు పెంచాలి

### . సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి,
గూడూరు,
ముఠా వర్కర్స్ కూలి రేట్లు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్ పేర్కొన్నారు.శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం లో ముఠా వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నెల నెలా ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కూలి రెట్లు సరిపోవడం లేదన్నారు,ముఖ్యంగా కూరగాయలు , గ్యాస్ , ఇంటి అద్దె, కరెంట్ బిల్లు, విద్యార్థుల స్కూల్ ఫీజులు , ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా పెరగడంతో జీవన వ్యయం భారీ గా పెరిగిందని , కానీ కూలి రెట్లు మాత్రం పెరగలేదన్నారు. గత 12 ఏళ్లుగా ముఠా వర్కర్స్ చాలి చాలని కూలీ రేట్లతో జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ అసోసియేషన్ లు వారి శ్రమని దోపిడి చేస్తున్నారు తప్ప , పనికి తగిన కూలీ లు ఇవ్వడం లేదన్నారు.ఇకనైనా వారి శ్రమను గుర్తించి కూలి రేట్లను పెంచాలన్నారు. ముఠా వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అనంతరం గూడూరు ముఠా వర్కర్స్ నూతన సమితి నీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొబ్బిలి మునిశేఖర్ , కార్యదర్శిగా బండి పాపయ్య, ఉపాధ్యక్షులు గా మనుబోలు గోపి, సహాయ కార్యదర్శి మల్లి పెంచలయ్య , కోశాధికారి బండి కృష్ణ ను ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గూడూరు పట్టణ కన్వీనర్ సునీల్ , ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో "ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు సందర్శనలు" కార్యక్రమం

- అకస్మాత్తుగా పెట్టడంతో పలుచగా అర్జీదారులు - తిరుపతి జిల్లా
- రెవెన్యూ అధికారుల తీరుపై బీజేపీ నేత ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు సందర్శనలు" తిరుపతి జిల్లా వాకాడు మండలంలో అకస్మాత్తుగా నిర్వహించడంతో అర్జీదారులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. మీడియా ఈ విషయాన్ని మొదటగా ప్రస్తావించగా తదుపరి సందర్శనకు మండలం మొత్తం ముందుగానే సిబ్బంది ద్వారా చాటింపు చేస్తామని మండల అధికారులు సర్దుబాటు చేశారు.తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో ,రెవెన్యూ అధికారుల తీరుపై బిజెపి అధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మొదటగా రాష్ట్ర అభివృద్ధి కి ప్రధానమంత్రి అయిన నరేంద్రమోడీ సహాయ సహకారాలు అందిస్తుంటే కనీసం కార్యక్రమ ఫ్లెక్సీలో ఫోటోను చేర్చలేదని, వాకాడు మండలంలో మండలాధికారులు, రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వాకాడు మండలంలో రెవెన్యూ ప్రజా సమస్యలను తీర్చే విషయంలో వెనకంజ వేస్తున్నారని చెప్పారు. కూటమిలో భాగస్వాములైన తాము ప్రజల కోసం సేవ చేస్తుంటే అధికారులు విషయాలను జాప్యం చేయడం మంచిది కాదని హెచ్చరించారు. ప్రబలుతున్న రెవెన్యూ సమస్యలు: వాకాడు మండలంలో అనేక రెవెన్యూ సమస్యలు ప్రబలుతున్నాయి. పరిష్కారం చూపి సమస్యను సర్దుబాటు చేసే అధికారం చేతిలో ఉన్నా రెవెన్యూ సిబ్బంది జాప్యం చేస్తూ అర్జీదారులను అనేకమార్లు ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ సమస్యను సమస్యగానే మిగిలిస్తున్నారు. ఇది కేవలం మండలాధికారుల నిర్లక్ష్యం మరియు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య, పర్యవేక్షణ ధోరణి వలనే జరుగుతోందని సామాన్య ప్రజలు వాపోతున్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి.గోవిందరావు మీడియా ముందు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో అనుకోకుండా ఐదు మండలాలకు గాను ఎక్కడ పెట్టాలి అనేది నిర్ణయించడంలో ఉన్నట్టుండి జరిగిందని తదుపరి సందర్శనను ముందుగానే నిర్ణయిస్తామని చెప్పారు.గతంలో జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో 131 అర్జీలకు గాను 54 అర్జీలు పూర్తి చేసి 69 అర్జీలు రిజెక్ట్ చేశామని,8 అర్జీలు పెండింగ్ ప్రాసెసింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాకాడు మండలంలో కొన్ని తీరని సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని త్వరలోనే అన్నిటికీ పరిష్కారం చూపెడతామని చెప్పారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ గోవిందరావు,ఆర్డీవో దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమంలో వాకాడు, చిట్టమూరు ఎమ్మార్వోలు సయ్యద్ ఇక్బాల్, రామయ్య, ఎంపీడీవోలు సాయిప్రసాద్, ఉమామహేశ్వరరావు, ఆయా శాఖల సిబ్బంది మరియు రెండు మండలాలలోని మండల శాఖ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## "హలో కుమ్మర.. చలో శ్రీకాళహస్తి" -- శాలివాహన శంఖారావం మహాసభకు భారీ ఏర్పాట్లు.

**కుమ్మర శాలివాహనుల ఐక్యతకు శ్రీకాళహస్తి వేదిక కావాలి-తిరుణామలి శాలివాహన ట్రస్ట్ చైర్మన్ డా. రూపేష్ బాబు తిరుణామ**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న రెండవ శాలివాహన శంఖారావం మహాసభను విజయవంతం చేసి కుమ్మర శాలివాహనుల ఐక్యతను చాటాలని తిరుణామలి శాలివాహన ట్రస్ట్ చైర్మన్ డా. రూపేష్ బాబు తిరుణామలి పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, రాజకీయ భాగస్వామ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలే మహాసభ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని శ్రీశ్రీశ్రీ పొన్నాలమ్మ దేవస్థానం ఏసీ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి తిరుపతి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీకాళహస్తిలో శాలివాహన అన్నసత్రం, సంక్షేమ భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలోని కుమ్మర కుటుంబాలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడంతో పాటు, నూతన విద్యా విధానం, ఉన్నత విద్య, ఉచిత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపైతల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.కుమ్మర శాలివాహనుల ఐక్యత, సంఘ బలోపేతం, ప్రతి జిల్లాలో సంఘ విస్తరణ, మండలస్థాయి కమిటీల ఏర్పాటు, మొల్లమాంబ, శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం వంటి అంశాలపై మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల రాజకీయాల్లో కుమ్మర శాలివాహనులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుమ్మర కుల బంధువులకు సంక్షేమ కార్యక్రమాలు చేరాలంటే మండల స్థాయి కమిటీలు కీలకమని,యువత నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ సంఘటిత శక్తిగా ముందుకురావాలని డా. రూపేష్ బాబు తిరుణామలిపిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కుమ్మర శాలివాహనులుపాల్గొని మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## బీసీల సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం.**



ప్రజా భూమి ప్రతినిది తిరుపతి.

తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ను తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పి. షణ్ముగం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సమస్యలు మరియు ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై కలెక్టర్‌తో కొంతసేపు చర్చించారు. బీసీ వర్గాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని పి. షణ్ముగం కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లాలో బీసీల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బీసీ వర్గాల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం పి. షణ్ముగం జిల్లా కలెక్టర్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మరియు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుచానూరు ఫ్లై ఓవర్ నుండి దామినేడు వరకు గల జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ రహదారి -71 విస్తరణ పనుల్లో భాగంగా తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం క్రాస్ నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల ప్రధాన సమస్య అయిన పేరూరు సప్లై ఛానల్ నిర్మాణశీ రామానుజ పల్లి జాతీయ రహదారి నందు గల కాలనీ డ్రైనేజీ సమస్య, తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల డ్రైనేజీ సమస్యపై ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, తుడా, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, జిల్లా పంచాయతీ అధికారులను డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వారంలోపు పంపాలని తెలిపారు. ప్రధానంగా జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులకు డ్రైనేజ్ సమస్య ఉందని, జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా దీర్ఘకాలిక పరిష్కార దిశగా పనులను పూర్తి చేయుటకు నిధులను మందులు చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులు పక్కా డ్రైనేజ్ సమస్య లేక జిల్లా కలెక్టర్ గారికి పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈ నరేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి, ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా ఎస్ ఈ రవీంద్ర, కార్పొరేషన్ ఎస్ ఈ శ్యాంసుందర్.. తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద సిమెంట్ బెంచీల బహూకరణ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు మండల పరిధిలోని చెన్నూరు మొదటి హరిజన వాడలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శుక్రవారం ఉదయం రమేష్ బేకరీ అధినేత రమేష్ జయలక్ష్మి వివాహ దినోత్సవ సందర్భంగా ఒక ప్రశంసనీయమైన సేవా కార్యక్రమం జరిగింది. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త, రమేష్ బేకరీ అధినేత రమేష్ ల సంపూర్ణ సహకారంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దాతల హస్తాల మీదుగా బెంచీలను ప్రారంభించారు. దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరు రవికుమార్, వాకాటి శ్రీనివాసులు, స్థానిక భక్తులు దాతలైన కడివేటి చంద్రశేఖర్, రమేష్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారి సేవా గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు,ప్రగతి సేవా సంస్థ కుటుం సభ్యులు పాల్గొన్నారు

## "బడి పిలుస్తోంది"తో ప్రభుత్వ విద్యకు కొత్త ఊపు

**విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం: తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని సత్యనారాయణపురం జెడ్.పి. హైస్కూల్ & జూనియర్ కాలేజీ లో నిర్వహించిన "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు నిర్వహించి విద్యాసంస్థను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపు, ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు గత ఏడు సంవత్సరాలుగా తన సొంత ఖర్చుతో ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్ బుక్స్, జ్యామెట్రీ బాక్సులు అందిస్తున్నానని, ఈ ఏడాది కూడా ఆ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు.తిరుపతిలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పిల్లలను స్కూల్లో చేర్పించడమే కాకుండా వారి క్రమశిక్షణ, ఆటలు, విద్యా ప్రగతిని తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయుల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. గత పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అధిక మార్కులు సాధించిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రవి నాయుడు, దేవనారాయణ రెడ్డి, అన్న అనిత, కుమారి, బాలాజీ, సంధ్య రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లను పరామర్శించిన : మాజీ ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లారు. వెంకటేశ్వర్లు ని పరామర్శించి, ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గఫూర్,బాలిశెట్టి శేఖరు, ప్రమీలమ్మ ,ఆర్కాట్టు శేఖరు, మున్నా రాయల్, పఠాన్ ఫరీద్,శ్రీవారి సురేష్,కోళ్లూరు హరి నాయుడు,పెరుమాళ్ చౌదరి, కుమార్,జీవిక రెడ్డి,శంషాద్,సోనీ తదితరులు పాల్గొన్నారు.

## పీఎన్ఎస్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మహిళల సంక్షేమం, సంఘ బలోపేతమే ప్రధాన లక్ష్యం**




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతిలోని బీటీఆర్ కాలనీ 10వ లైన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పీఎన్ఎస్ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ బలోపేతం, మహిళల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే లక్ష్యంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షురాలిగా బి. సుజాత ను ఎన్నుకోగా, జిల్లా అధ్యక్షురాలిగా దేవి, ఉపాధ్యక్షురాలిగా రాజేశ్వరి, కార్యదర్శిగా స్వప్న, సహాయ కార్యదర్శిగా ఉమా ను ఎన్నుకున్నారు.అలాగే కోశాధికారులుగా సువర్ణ, కృష్ణవేణి లను ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా దుర్గ, మరియమ్మ, చాముండేశ్వరి, సరస్వతి, కళ్యాణి, సులోచన తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, మహిళల సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలు మరియు అవసరమైన వారికి అండగా నిలిచే కార్యక్రమాలను సమిష్టిగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సంఘ సభ్యులందరి సహకారంతో పీఎన్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.సమావేశంలో పలువురు మహిళా సభ్యులు, స్థానిక నాయకులు మరియు సంఘ ప్రతినిధులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## చెన్నూరు పీహెచ్సీని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండలం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పద్మావతి. ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసినారు రికార్డులు తనిఖీ చేయడం ల్యాబ్ పరిశీలించడం నిలవరీ రూమ్ చూసి ఈ నెలలో జరిగిన ప్రసవాలు గురించి తెలుసుకున్నారు. హెచ్పీవీ వ్యాక్సిన్ ఉన్న స్టాకు పొందవలసిన లబ్ధిరాలు గురించి వివరాలు తెలుసుకున్నారు రొటీన్ వ్యాక్సిన్ ఐ ఎల్ ఆర్ పరి తీరు గురించి ఫార్మసిస్ట్ కౌశల్యం ని అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ విషయాలు టెక్నీషియన్ దినేష్ రెడ్డి ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు విషయం స్టాఫ్ నర్స్ జ్యోతి ని వివరాలు అడిగినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఫ్ డి పి రూట్ మ్యాప్ డాక్టర్ కిరణ్ వివరించగా సంతృప్తి వ్యక్తం చేసినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ పద్మావతి గారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ సిహెచ్ సంపూర్ణమ్మ ఎం పి హెచ్ ఎస్ మస్తానయ్య హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ దినేష్ రెడ్డి స్టాఫ్ నర్స్ జ్యోతి ఉండి వివరాలు తెలిపారునేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముస్లిం మైనార్టీ పెద్దలు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకునేలా అందరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై తాహీర్ హుస్సేన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## వెటరన్ జర్నలిస్టుల సంక్షేమానికి కలెక్టర్ భరోసా

**డైరీ ఆవిష్కరణ సందర్భంగా పెన్షన్ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

వెటరన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సానుకూల ప్రతిపాదనలు పంపిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం తిరుపతి కలెక్టర్ ఛాంబర్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025-26 సంవత్సర డైరీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. సమాజానికి సేవలందించిన సీనియర్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరంఉందన్నారు. అర్హులైన వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయడం సమంజసమని భావిస్తున్నట్లు పేర్కొంటూ, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి సానుకూలంగా ప్రతిపాదన పంపిస్తానని భరోసా ఇచ్చారు.అసోసియేషన్‌నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాల్లో వెటరన్ జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ అందజేస్తున్నాయని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మాత్రమే ఈ విషయంలో వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా. టి. జనార్దన్, కె. చంద్రశేఖర్, యం. సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను దుశ్శాలువాతో సన్మానించారు.అలాగే సీనియర్ జర్నలిస్టులు యాసిన్, జి. సుకుమార్, కృష్ణమూర్తి, మునికృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, రాజగోపాల్, అల్లాభక్ష్, కోటయ్య, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**-ఏఐటీయూసీ డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో దగ్గర ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటియుసి రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటైన ఏపీఎస్ఆర్టీసీ ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడం వల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ వల్ల టికెట్ ధరలు అమాంతం పెరిగి, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం నిలిచిపోయే ప్రమాదం ఉందని, లాభం లేని రూట్లను ప్రైవేట్ ఆపరేటర్లు నడపరని, 50వేల మందికి పైగా ఉద్యోగులు, కార్మికుల ఉపాధికి భంగం కలుగుతుంది వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని, 90 ఏళ్లుగా ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న డిపోలు, బస్సులు, ఆస్తులు కార్పొరేట్ శక్తుల పరం కావడం అన్యాయమని, ఏపీఎస్ఆర్టీసీ లాభాల్లో నడుస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటి అని తెలిపారు.నష్టాల పేరుతో ప్రైవేటీకరించడం సరికాదని,నష్టాలు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలే తప్ప సంస్థను అమ్మేయడం పరిష్కారం కాదని,ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే పూర్తిగాఉపసంహరించుకోవాలని సంస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించాలని, కార్మిక సంఘాలతో చర్చించి, ఉద్యోగుల భద్రతకు హామీ ఇవ్వాలని, ప్రజా రవాణా అనేది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు ఎఐటియుసి నాయకులు రమణయ్య బాలు శ్రీనివాసులు, చెంచమ్మ, కోటయ్య కనకమ్మ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యాదమరిలో సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

### ఐరాల మండల కూటమి నాయకులు, కార్యకర్తలకు టిడిపి పిలుపు.



ప్రజాభూమి ప్రతినిధి పూతలపట్టు

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులకు ఐరాల మండల టిడిపి అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు పిలుపునిచ్చారు. పూతలపట్టు నియోజకవర్గంలోని యాదమరి మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.పర్యటనలో భాగంగా ఉదయం 11 గంటలకు యాదమరి మండలం జోడిచింతల గ్రామం సంతగేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు సంతగేట్ ప్రభుత్వ ఆసుపత్రి (పీహెచ్‌సీ)లో రోగులు, వైద్య సిబ్బందితో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు జోడిచింతల గ్రామం సంతగేట్ సమీపంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఆదేశాల మేరకు ఐరాల మండలంలోని కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వ కార్డు ధరించి రావాలని సూచించారు. టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ సభ్యులు, మండల స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఐరాల మండలం టిడిపి కుటుంబ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు అగరంపల్లి ఆర్చ్ సమీపంలోని తేజ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోవాలని గంగారపు హరిబాబు నాయుడు తెలిపారు.

# సమిష్టిగా కష్టపడి పనిచేదాం.... ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం -ఎంపీపీ ఎ వీ బ్రహ్మానందరెడ్డి

### భూసమస్యల లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం -మండల మీట్ లో డిప్యూటీ తహసీల్దార్ ఎం.అన్వర్ భాష

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం.




రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక నెల... ఒక గ్రామం....నాలుగు సందర్శనల కార్యక్రమం ద్వారా మండలంలోని గ్రామాలలో... రెవెన్యూ... భూ సమస్యలను పరిష్కరించి భూ సమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని డిప్యూటీ తహసీల్దార్ ఎం అన్వర్ భాష తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను శాశ్వతంగా పురస్కరించుకోవాలన్నారు. ఎంపీపీ ఎ వీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మనమందరం సమిష్టిగా కష్టపడి పనిచేదాం.... ప్రజలకు మెరుగైన సేవలందిద్దామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య, విద్యుత్ కోతలపట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వైద్యాధికారులు సూచనలు సలహాలు అందజేయాలన్నారు. ఫ్లెక్సీల ఏర్పాట్లపై అధికారులు, సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. పంచాయతీ అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని డిప్యూటీ ఎంపీడీవో ( పంచాయతీరాజ్ ) శ్రీనివాసులు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు మాట్లాడుతూ అనుపల్లె మోడల్ ప్రైమరీ పాఠశాలలో తిరుపతి మారుతి నగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కొర్లగుంట రఘునాథ్ రెడ్డి తన తాత కొర్లగుంట పెద్ద చిన్నమ్మ రెడ్డి, తల్లిదండ్రులు కొర్లగుంట గంగిరెడ్డి, జయలక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఆరు తరగతి గదులు, మౌలిక వసతులను కల్పించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వి ఢిల్లీ రాణి, ఎంపీడీవో పులిరాం సింగ్, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, పశు వైద్యాధికారి జయ కుమార్, వైద్యాధికారి జావిద్, ట్రాన్స్కో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మనీల, రేవతి, ఏటీఎం గురుమూర్తి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతతోనే సమాజ అభివృద్ధి...

### -మహిళల భద్రతపై రాజీ లేదు: జిల్లా ఎస్పీ . సుబ్బరాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌డివిజన్ పరిధిలో మహిళల భద్రత, మహిళ సాధికారత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాజులమండ్యం ఆర్‌పీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళ సాధికారత సమాజ పురోగతికి పునాది అని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనతో ముందుకు వస్తే కుటుంబాలు, సమాజం మరింత బలపడతాయని తెలిపారు. మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కలిగి ఉండాలని, వేధింపులు, గృహహింస, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్పీ, మొదటి తప్పుకే రౌడీషీట్ నమోదు చేసి, పునరావృతమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. యువత డ్రగ్స్, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరంగా ఉండి విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 'శక్తి' యాప్, డయల్-112, మహిళా హెల్ప్‌లైన్-181, సైబర్ హెల్ప్‌లైన్-1930, చైల్డ్‌లైన్-1098 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో నేరాల నియంత్రణకు ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత, ఎస్బీ డీఎస్పీ గీతా కుమారి, సీఐలు, జయచంద్ర, మంజునాథ రెడ్డి ఎస్సైలు, ధర్మారెడ్డి, హర్షిత మహిళా సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.



# అధిక ఉష్ణోగ్రతలు.. ట్రాఫిక్ పోలీసులకు డీజీపీ అండ...

### -రూ.48 లక్షల నిధులతో సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది. పట్టణాల్లో ఉష్ణోగ్రతలు 42 నుండి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఈ మండుటెండలో రోడ్డు మీద గంటల తరబడి నిలబడి ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అనారోగ్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా స్పందించి, సిబ్బంది రక్షణ కోసం శీఘ్రగతిన చర్యలు అమలు చేయాలని నిర్ణయించారు.

రూ.48 లక్షల నిధుల కేటాయింపు...

ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించేందుకు డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.48 లక్షల నిధులు ప్రత్యేకంగా కేటాయించారు. పోలీస్ శాఖ బడ్జెట్ నుండి ఈ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని ఆర్థిక విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం అత్యంత ముఖ్యమైనవని, వారి రక్షణకు ఎలాంటి రాజీ పడబోమని డీజీపీ స్పష్టం చేశారు.




కేటాయించిన నిధులతో ట్రాఫిక్ సిబ్బందికి కింది రక్షణ వస్తువులు అందించనున్నారు:

- యూవీ ప్రొటెక్షన్ గాగుల్స్ --- సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కళ్ళను కాపాడేందుకు..
- వైట్ క్యాప్స్ --- తల మీద నేరుగా పడే ఎండ వేడిమిని నివారించేందుకు...
- ఓఆర్ఎస్ ప్యాకెట్లు --- చెమటతో శరీరంలో తగ్గిపోయే లవణాలను, నీటి శాతాన్ని తిరిగి నింపేందుకు...
- వాటర్ బాటిల్స్ --- నిరంతరం నీళ్ళు తాగుతూ డీహైడ్రేషన్‌ను అడ్డుకునేందుకు...
- ఫేస్ మాస్కులు --- వాహనాల నుండి వెలువడే ధూళి, కాలుష్యం నుండి శ్వాసవ్యవస్థను రక్షించుకునేందుకు....

3,192 మంది సిబ్బందికి లబ్ధి.

రాష్ట్రంలో విభిన్న స్థానాల్లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మొత్తం 3,192 మంది సిబ్బంది ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. నగరాల్లో సిగ్నల్స్ వద్ద, జాతీయ రహదారులపై, బస్టాండులు, రైల్వే స్టేషన్ల సమీపంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఎస్ఐలు అందరూ ఈ పంపిణీలో భాగస్వాములు అవుతారు.

తక్షణ పంపిణీకి ఆదేశాలు..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ కమిషనరేట్లకు మరియు జిల్లా సూపరింటెండెంట్ల ఆఫ్ పోలీస్ (ఎస్పీ)లకు నిధులు వెంటనే విడుదల చేయాలని, సామగ్రి సేకరణ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసి అన్ని యూనిట్లకు పంపిణీ చేయాలని డీజీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన పర్యవేక్షణ బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

సిబ్బందిలో హర్షం...

డీజీపీ తీసుకున్న ఈ చొరవకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. "రోజూ గంటల తరబడి ఎండలో నిలబడి విధులు చేయడం చాలా కష్టంగా ఉంటుంది. డీజీపీ సర్ మా సంక్షేమాన్ని పట్టించుకున్నారు, ఇది మాకు చాలా స్ఫూర్తినిస్తోంది" అని ఒక కానిస్టేబుల్ తన అభిప్రాయం తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టంగా చాటుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ముస్లిం మహిళలపై ఎమ్మెల్యే వ్యాఖ్యల దుమారం

### రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మహిళలు.. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు



రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముస్లిం మహిళలపై చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. గత మూడు రోజులుగా ఈ వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ముస్లిం కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో షేక్ నా జున్ని మదర్ సన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలతో కలిసి భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా టిడిపి ఇంచార్జ్ ముఖరూపానంద రెడ్డి గారిపై కూడా మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ముస్లిం మహిళలు మీకు ఇచ్చిన ఆదరణకు మీరు ఇచ్చిన ప్రతిఫలం ఇదేనా? మా కుటుంబ మహిళల గురించి ఇంత నీచంగా మాట్లాడితే మీరు సైలెంట్‌గా ఉంటారా?" అంటూ ప్రశ్నించారు. కోడూరులో జరిగే ప్రతి కార్యక్రమాన్ని రూపానంద్ రెడ్డి గారే నిర్వహించినట్లు ప్రచారం చేస్తున్నారని, అయితే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేసిన వ్యాఖ్యల బాధ్యత కూడా మీపైనే వస్తుందని మహిళలు మండిపడ్డారు. "ఈ వ్యాఖ్యలు మీ ప్రోత్సాహంతో జరిగాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వెంటనే ముస్లిం మహిళలకు క్షమాపణ చెప్పాలి. లేదంటే రైల్వే కోడూరులో ముస్లిం మహిళలంతా కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టికి ప్రజా సమస్యలు

### - సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, గుడి అభివృద్ధికి నిధులు కోరిన వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాత్రి ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌ను దేశం వెంకటసుబ్బారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల పరిధికి సంబంధించిన ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. అలాగే గిడ్డంగివారిపల్లె గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామానికి రహదారుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డిలు పేర్కొన్నారు.




# రాష్ట్ర ఫిలిం టెలివిజన్ థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ గా సినీ హీరో సుమన్..!

### సినీ హీరో సుమన్‌ను సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన బత్తల నాగరాజ్..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంకు చెందిన బత్తల నాగరాజ్,సినీ హీరో సుమన్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం టెలివిజన్ థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్‌గా నియమించిన సందర్భంగా ఆల్ ఇండి యా సుమన్ అభిమాన సంఘం మాజీ అధ్యక్షుడు బత్తుల నాగరాజు సుమన్ ని కలిసి శ్యాలువతో సన్మానించి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు.ఆయన ప్రతిభను గుర్తించి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి ఆల్ ఇండియా సుమన్ అభిమాన సంఘం మాజీ అధ్యక్షుడు బత్తల నాగరాజ్,మాజీ ఐరాల మండల టీడీపీ అధ్యక్షులు బత్తల సురేంద్ర నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం.ప్రసాద్ లు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బి.రవీంద్ర నాయుడు,వై.క్రిష్ణ మూర్తి, పి.పూర్ణచంద్ర రావు,బి.వేణు నాయుడు,అర్.పార్థసారథి నాయుడు, వి.రమేష్ నాయుడు,వి.జ్యోతి నాయుడు,వి.భార్గవ్,వి.హరికృష్ణ,కె.వాసు నాయుడు శుభాకాంక్షలు తెలియజేసారు.

# సత్యవేడు పరిసర ప్రాంతాల్లో మట్టి మాఫియా ఆగలేదండి..



ప్రజా భూమి ప్రతినిధి : సత్యవేడు

సత్యవేడు పరిసర ప్రాంతాల నుంచి విచ్చలవిడిగా మట్టి తరలిస్తున్నారు.. అధికారులు అనేకసార్లు హెచ్చరించిన కేసులు పెట్టిన అయినా మట్టి దోపిడీ జరుగుతోంది.. సత్యవేడు. ఊతుకోట, పెరియపాలెం, మాదరపాకం, అధికారులు ఈ మట్టి దోపిడి చేస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుచున్నారు. ఈ మట్టి దోపిడి వల్ల ఇటు ఆంధ్ర, అటు తమిళనాడు రోడ్లు ధ్వంసం అవుతున్నాయి .. కనికరం చూపండి.

# అమృత్ భారత్ పథకంతో చిత్తూరు రైల్వే స్టేషన్‌కు కొత్త రూపు

### అన్ని రైళ్ల నిలుపుదలకు కృషి చేస్తున్నాం : ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు రైల్వే స్టేషన్ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న ఆధునీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశిం చినట్లు చెప్పారు. పనుల పురోగతిని ఎప్పటిక ప్పుడు సమీక్షించాలని సూచించారు. చిత్తూరు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చిత్తూరు రైల్వే స్టేషన్‌లో అన్ని రైళ్లు ఆగేలా కృషి చేస్తున్నామని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. శుక్రవారం చిత్తూరు రైల్వే స్టేషన్‌ను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, సీనియర్ నేత చంద్రప్రకాష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రైల్వే అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నిస్తూ, పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమీక్షించారు. రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైల్వే స్టేషన్ అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, చిత్తూరు రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా, సరికొత్త స్టేషన్ భవనం, ప్రయాణికుల వాహనాల కోసం విస్తృత అప్రోచ్ రోడ్డు, భారీ పార్కింగ్ స్థలం, ప్లాట్‌ఫారమ్‌లపై అత్యాధునిక గ్రానైట్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రయాణికుల లిఫ్టులు, ఆధునిక కోచ్ ఇండికేషన్ బోర్డులు, మెరుగైన దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునీకరణ పనులను నాణ్యతతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి సంబంధించి ప్రజల సలహాలు, సూచనలను లిఖితపూర్వకంగా అందిస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఎంపీ తెలిపారు. చిత్తూరు మీదుగా సాగే 104 కిలోమీటర్ల సింగిల్ లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ. 1,332 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ డబ్లింగ్, ఆధునీకరణ పనులు పూర్తయితే చిత్తూరు జిల్లా పారిశ్రామికంగా, రవాణా పరంగా మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అధికారులు ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# దువ్వూరు మునిశేఖర్ రెడ్డి మృతి వైఎస్సార్సీపీకి తీరని లోటు

### అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

### -: ఎంటెక్ బాబు



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణం తీవ్ర విషాదానికి గురి చేసిందని ఉమ్మడి చిత్తూరు--తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎంటెక్ బాబు తెలిపారు.పార్టీ పట్ల అపార నిబద్ధతతో, ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సేవలందించిన నాయకుడిగా మునిశేఖర్ రెడ్డి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన మృతి వైఎస్సార్సీపీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మునిశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంటెక్ బాబు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ప్రజాభూమి

జనరల్

శనివారం, మే 23, 2026

12

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

## రెడ్ క్రాస్ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ / ప్రజాభూమి ప్రతినిధి



స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ నెల 26వ తేదీ మోపిదేవి గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం పోస్టర్లను శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆవిష్కరించారు. కార్యక్ర మంలో మోపిదేవి తహసీల్దార్, రెడ్ క్రాస్ మండల అధ్యక్షులు ముప్పిరిశెట్టి హరనాథ్, రెడ్ క్రాస్ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, టీడీపీ, జనసేన మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్న గోపాల్ (అంకి నీడు), ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, సహకార సంఘ అధ్యక్షులు యలవర్తి రాజనాగ మునేశ్వరరావు, బళ్ళ సీతారాం ప్రసాద్, ఏఎం సీ డైరెక్టర్ పుప్పాల ఏసు, నాయకులు సజ్జా చలపతిరావు, కోసూరు శివాజీ, హేము, కోసూరు నరేష్, భూపతి అశోక్, మింగు శివయ్య, యక్కటి రామాంజనేయులు, గరికపాటి కృష్ణప్రసాద్, గుడివాక నరహరి, గరికపాటి శ్రీనివాసరావు, యలవర్తి వినోద్, యలవర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధే లక్ష్యంగా కిశోరి వికాసం కార్యక్రమం



అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి


పెదప్రోలు గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహి ళా సంఘాల సభ్యులు, కిశోర బాలికలకు ఆర్థిక భద్రత, ఆరోగ్యం, స్వయం ఉపాధి అవకాశాలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పోస్టుమేడం శ్రీవల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పొదుపు పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా "సుకన్య సమృద్ధి యోజన" ద్వారా బాలికల భవిష్యత్తు కోసం చిన్న మొత్తాల్లోనే పొదుపు చేయవచ్చని తెలిపారు.అదేవిధంగా పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాలు, డిపాజిట్ పథకాలు మరియు మహిళల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడే పథకాలపై కూడా వివరించారు. బాలికలు విద్యతో పాటు ఆర్థికంగా కూడా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో CDPO (FAC) ఎండి షహనాజ్ బేగం, CHO శిరీష, ICPS భవాని, వాసవి మహిళా మండలి సభ్యురాలు శాంతి, అంగన్వాడి కార్యకర్తలు నాగమల్లేశ్వరి, శ్రీలక్ష్మి మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బాలికలు, మహిళల సందేహాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు.



# వృద్ధురాలికి అండగా ఇనగుదురు పోలీసులు

## ఏపీకాప్స్ యాప్ సహాయంతో కుటుంబ సభ్యుల వద్దకు చేరిక

మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి



ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రధాన ప్రాధాన్యతనిస్తూ 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్న ఇనగుదురు పోలీసులు మరోసారి తమ మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు. తప్పిపోయిన ఒక వృద్ధురాలిని ఆధునిక సాంకేతికత సహాయంతో చేరదీసి, సురక్షి తంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.అర్ధరాత్రి వేళ '112 కాల్' ద్వారా సమాచారంమే 21 అర్ధరాత్రి సమయంలో మచిలీపట్నం పట్టణంలోని రాజుపేట రామాలయం సమీపంలో ఒక వృద్ధ మహిళ ఒంటరిగా, దిక్కుతోచని స్థితిలో కూర్చొని ఉన్నట్లు '112 కాల్' (వన్ వన్ టూ కాల్) ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే ఇనగుదురు పోలీసులు స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను పరామర్శించారు.'ఏపీ కాప్స్ యాప్' తో లభిం చిన ఆచూకీసదరు వృద్ధ మహిళ తీవ్ర ఆందోళనలో ఉండటంతో తన పూర్తి చిరునామా వివరాలు తెలియజేయలేకపోయింది. కేవలం తన పేరు మాత్రమే వెల్లడించింది. దీనితో పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ 'ఏపీకాప్స్ యాప్' (APCO PS App) సహాయంతో ఆమె వేలిముద్రలు లేదా వివరాల ఆధారంగా కుటుంబ సభ్యుల సమా చారాన్ని వేగంగా గుర్తించారు.పోలీసుల మానవత్వానికి స్థానికుల అభినందనలుఆచూకీ లభ్యమైన వెంటనే వృద్ధ మహిళను పోలీసులు సురక్షితంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. అర్ధరాత్రి వేళ ఎలాంటి హాని జరగకుండా తమ బంధువును క్షేమంగా అప్పగించడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ పోలీసులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సమయంలో కూడా తక్షణమే స్పందించి మానవత్వంతో వ్యవహరించిన ఇనగుదురు పోలీసుల సేవలను స్థానిక ప్రజలు, ఉన్నతాధికారులు ఎంతగానో అభినందించారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ అనే పేరు తీసేసి బ్రోకర్ నాగేశ్వర్ అని పేరు పేరు పెట్టుకో..!

## జనసేన నాయకులు లింగ నాగేశ్వరరావు ఫైర్

ప్రజా భూమి పెడన



రాష్ట్ర ప్రయోజనాల కోసం మరియు అభివృద్ధి ప్రణాళికలు చర్చించడానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ను కలసిన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అసత్య ఆరోపణలు చేసిన ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు.గత ఎన్నికల్లో ప్రజల చేత చీత్కారానికి గురై కేవలం 11 సీట్లకే పరిమితమై, ప్రతిపక్ష హోదా కూడా కోల్పయన జగన్ ను అరెస్టు చేయించాల్సిన పరిస్థితి తమకు కానీ తమ పార్టీకి కానీ లేదని లింగం నాగేశ్వరరావు పేర్కొన్నారు.అంతేకాకుండా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహిస్తున్న గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి రాష్ట్రంలో ఐదు ఉత్తమ పంచాయతీలుగా నిలవడం, అందుకు కృతజ్ఞతలు తెలుపడానికి కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను కలవడం చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు డైరెక్షన్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ అవాకులు చెవాకులు పేలుతున్నారని లింగం నాగేశ్వరరావు దుయ్యబట్టారు.మేధావి ముసుగులో బ్రోకర్ పనులు చేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వర్ కి జగన్ మీద ప్రేమ ఉంటే మేధావి అనే ముసుగు తీసేసి వైసీపీ కండువా కప్పుకోవాలని, అలా కాకుండా ప్రజల నాయకుడు పవన్ కళ్యాణ్ పైన అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.జనసేన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మరియు మంత్రి నాదెండ్ల మనోహర్ నిన్న సాయంత్రం ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టడంతో ఏమి చేయాలో పాలు పోని పరిస్థితుల్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ పవన్ కళ్యాణ్ కు భేషరతుగా క్షమాపణలు చెప్పారని లింగం నాగేశ్వరరావు గుర్తు చేస్తూ ఇంకో సారి మీడియాలో మాట్లాడేముందు మనసు దేహం దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# విగ్రహం పేరుతో స్థల కబ్జా..

# ఇంచార్జ్ బండారు నానిపై మహిళ తీవ్ర ఆరోపణలు

**స్నానాల గదుల వైపు సీసీ కెమెరాల ఏర్పాటు.. మహిళల గోప్యతకు భంగం**

**కులం నుంచి బహిష్కరించామంటూ సామాజిక వేధింపులు**

**తాగునీరు, మురుగునీటి పైప్‌లైన్లు ధ్వంసం.. ఇంటి ముందు అక్రమ గోడ నిర్మాణం**

**రంగంలోకి హైకోర్టు.. విచారణకు కృష్ణా జిల్లా ఎస్పీకి ఆదేశాలు**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం బలరామునిపేట ప్రాంతంలో విగ్రహం ఏర్పాటు పేరుతో అధికార బలంతో ఒక మహిళా కుటుంబానికి చెందిన స్థలాన్ని కబ్జా చేశారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. స్థానిక ఇంచార్జ్ బండారు నాని తన అనుచరులతో కలిసి తమ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, తమ కుటుంబాన్ని మానసికంగా, సామాజికంగా వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు దేవరపల్లి రాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

కులం నుండి బహిష్కరించామంటూ పదేపదే సామాజికంగా వేధిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.మహిళల గోప్యతకు భంగం.. గంజాయి బ్యాచ్‌లతో భయాందోళనలు:బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు ఇంచార్జ్ తమ ఇంటి పరిసరాల్లో కనీస మానవతా విలువులను, మహిళల గోప్యతను పట్టించుకోకుండా స్నానాల గదుల వైపు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో ఇంట్లోని మహిళలు తీవ్ర అసౌకర్యానికి, మానసిక క్షోభకు గురవుతున్నారు. అంతేకాకుండా, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను విగ్రహం వద్ద కాపలా ఉంచి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బండారు నానిపై మండిపడ్డారు. రాత్రి సమయాల్లో అక్కడ గంజాయి బ్యాచ్‌లు చేరుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వారి ఆగడాలు తట్టుకోలేకపోతున్నామని మహిళ కన్నీరుమున్నీరయ్యారు.కక్షసాధింపు చర్యలు.. మౌలిక వసతుల ధ్వంసం కేవలం స్థల వివాదంతో ఆగకుండా, సదరు ఇంచార్జ్ మరియు అతని అనుచరులు కక్షసాధింపు చర్యలకు దిగారని బాధితురాలు ఆరోపించారు. మానవత్వమే లేకుండా తమ ఇంటికి వచ్చే తాగునీటి కుళాయిలను పగలగొట్టారని, మురుగునీరు బయటకు వెళ్లే పైప్‌లైన్‌ను కూడా ధ్వంసం చేశారని వాపోయారు. అంతటితో ఆగక, తమ ఇంటి గుమ్మానికి ఎదురుగానే అక్రమంగా గోడ నిర్మించి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు."ఈ సమస్యపై ఇప్పటికే పలువురు అధికారులను, రాజకీయ నాయకులను కలిసి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికార బలంతో మమ్మల్ని తొక్కివేయాలని చూస్తున్నారు."— దేవరపల్లి రాణి, బాధితురాలువిగ్రహానికి అనుమతులు లేవు: మున్సిపల్ కమిషనర్అధికారులు స్పందించకపోవడంతో న్యాయం కోసం చివరకు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని బాధితురాలు తెలిపారు. బలరామునిపేటలో విగ్రహం ఏర్పాటు కోసం ఎటువంటి అధికారిక అనుమతులు మంజూరు చేయలేదని నగరపాలక సంస్థ కమిషనర్ కోర్టుకు వ్రాతపూర్వకంగా సమర్పించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇప్పటికే స్టే ఆర్డర్ (మధ్యంతర ఉత్తర్వులు) జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ, కేసును వెనక్కి తీసుకోవాలంటూ బండారు నాని తమను తీవ్రంగా బెదిరిస్తున్నారని రాణి ఆరోపించారు.హైకోర్టు సీరియస్.. దర్యాప్తునకు కృష్ణా జిల్లా ఎస్పీకి ఆదేశంఈ అక్రమ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి, వివాదాస్పద స్థలంలో విగ్రహ పీఠం నిర్మాణానికి బాధ్యులెవరో గుర్తించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. తదుపరి విచారణ తేదీ నాటికి పూర్తి నివేదికను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది.అలాగే కోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలులో ఉండేలా చూడాలని, బాధితులకు రక్షణ కల్పిస్తూ ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, పోలీసు శాఖ స్పందించి తమ కుటుంబానికి రక్షణ కల్పించి పూర్తి న్యాయం చేయాలని దేవరపల్లి రాణి వేడుకుంటున్నారు.

# ఉద్యోగాల పేరుతో మహిళలకు వల

**లెక్చరర్ జాషువా లీలలపై భార్య తిరుగుబాటు**

**అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడి నిర్వాకం**

**దేహశుద్ధి చేసి, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మబలికి మహిళలను లోబరుచుకుంటున్నాడనే ఆరోపణలపై అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల లెక్చరర్ జాషువా వ్యవహారం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. తనను మానసికంగా వేధిస్తూ, ఉద్యోగాల పేరుతో పలువురు మహిళల జీవితాలతో ఆడుకుంటున్న భర్త బాగో తాన్ని అతని భార్య స్వయంగా బట్టబయలు చేసింది. ఈ క్రమంలో ఆమె భర్తకు దేహశుద్ధి చేయడమే కాకుండా, ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయడం బందరు ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.దూరంగా ఉంటున్నా మారని బుద్ధి..పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... కృష్ణా జిల్లా బందరు (మచిలీపట్నం) ప్రాంతానికి చెందిన జాషువా అవనిగడ్డ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తీవ్ర విభేదాలు తలెత్తడం తో ఇద్దరూ దూరంగా ఉంటున్నారు. జాషువా బందరు ప్రాంతంలో ఒంటరిగా ఒక అద్దె ఇంట్లో నివా సం ఉంటున్నాడు. అయితే, ఒంటరిగా ఉంటున్న జాషువా తన వికృత చేష్టలను మరింత ముమ్మరం చేసినట్లు భార్య ఆరోపిస్తోంది.ఉద్యోగాల పేరుతో వంచన..ప్రభుత్వ కళాశాల లెక్చరర్ అనే హోదాను అడ్డం పెట్టుకుని, నిరుద్యోగ మహిళలకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ జాషువా నమ్మించేవాడని భార్య ఆరోపించింది. అమాయక మహిళలను లోబరుచుకుని వారిని మోసం చేయడమే కాకుండా, తనను కూడా తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. భర్త అక్రమ సంబంధాలపై పక్కా సమాచారంతో నిలదీసిన భార్య, స్థానికుల సమక్షంలో అతనికి దేహశుద్ధి చేసింది.

# జొన్నలవారి మోడిలో ఘనంగా ప్రారంభమైన షాలెం ప్రార్థన మందిర సువార్త సభలు

**మొదటి రోజు రాత్రి దేవుని నామ మహిమతో వెలిగిన సభ, ప్రత్యేక ఆకర్షణగా స్థానిక క్వయర్ సుమధుర గీతాలు**



మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్



కృష్ణాజిల్లా మచిలీపట్నం రూరల్ పరిధిలోని తాళ్ల పాలెం పంచాయతీ జొన్నలవారి మోడి గ్రామంలో భక్తిశ్రద్ధలు, దైవచింతనల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలోని ఫుల్ గాస్పల్ చర్చి ఆఫ్ ఇండియా షాలెం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 42వ వార్షికోత్సవ క్రీస్తు రక్షణ సువార్త సభలు మొదటి రోజు రాత్రి అత్యంత మహిమకరంగా ప్రారంభమయ్యాయి ఈ ప్రత్యేక ప్రార్థన కూడికల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.సభల ప్రారం భంలో స్థానిక షాలెం చర్చి క్వయర్ బృందం ఆలపించిన సుమధుర భక్తి గీతాలు, కీర్తనలు విశ్వా సులను ఎంతగానో అలరించాయి. తమ గానాలతో సభా ప్రాంగణమంతా దేవుని స్తోత్రాలతో ప్రతిధ్వనించేలా చేశారు.దేవుని ప్రేమను చాటిచెప్పిన కత్తి పట్టిన చేతులతో క్రీస్తు సేవలోకి..ఈ కూడికలో ప్రత్యేక దైవజనులుగా విచ్చేసిన దివిసీమ ప్రాంతానికి చెందిన కిరణ్ పాల్ గారు అందించిన వర్తమానం, ఆయన జీవిత సాక్ష్యం సభకు వచ్చిన ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. ఆయన తన సాక్ష్యాన్ని పంచుకుంటూ:నేను మూడు తరాలుగా రక్త చరిత్ర కలిగిన ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో పుట్టాను. ఒకప్పుడు చేతిలో కత్తి పట్టి, తలలు నరికి, కొన్ని వందల కుటుంబాలలో ఏడుపుకు, అశాంతికి కారణమయ్యాను. బైబిల్‌లో కయీను దేవునితో నా దోషశిక్ష నేను భరింపలేను అది అంత గొప్పది అని అన్నట్టుగానే... నేను చేసిన పాపాలు, ఆ శాపాన్ని నేను గానీ, నా కుటుంబం గానీ భరించలేమని తీవ్ర పశ్చాత్తాపంతో కుంగిపోయాను. ఒకానొక దశలో జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని కూడా అనుకున్నాను.క్రీస్తు ప్రేమతో మారిన హృదయంఇలాంటి భయానక స్థితిలో ఉన్న తనను దేవుడు తన అపరిమితమైన ప్రేమతో హత్తుకున్నాడని కిరణ్ పాల్ తెలిపారు. వాక్య సందేశాన్ని అందిస్తూ... పాపాన్ని ఒప్పుకోవడం అనేది కేవలం తాను మాత్రమే చేయడం లేదని, బైబిల్‌లో నాటి పౌలు, నెబుకద్నెజరు రాజులు కూడా దేవుని శక్తిని, ప్రేమను తెలుసుకొని తమ తప్పులను ఒప్పు కున్నారని గుర్తుచేశారు. దేవుని ప్రేమ ఎంతటి పాపినైనా క్షమించి, కొత్త జీవితాన్ని ఇస్తుందని ఆయన వాక్యపూర్వకంగా వివరించారు.ప్రేమ విందు ఏర్పాటుసభల ముగింపు అనంతరం, సువార్త సభలకు హాజరైన భక్తులు, ప్రజలందరి కోసం షాలెం సంఘ పెద్దలు, నిర్వాహకులు ఎంతో ప్రేమతో ప్రేమ విందు (భోజన సదుపాయం) ఏర్పాటు చేశారు. మొదటి రోజు సభలు దేవుని కృపలో ఎంతో విజయవంతంగా ముగిశాయని, ఈరోజు రాత్రి చివరి సభకు కూడా ప్రజలందరూ పాల్గొని దైవాశీస్సులు పొందాలని చర్చి నిర్వాహకులు స్థానిక సేవకులు కోరారు



# మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన బండి రామకృష్ణ

**వేసవి తాపానికి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి: జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పిలుపు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్( డీసీఎంఎస్ చైర్మన్) బండి రామకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ప్రజలకు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.నెల రోజులుగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలుఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండల, పట్టణ ప్రాంతాలలో జనసేన పార్టీ శ్రేణులు గత నెల రోజుల నుంచే చలివేంద్రాలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజల వేసవి దాహార్తిని తీర్చడానికి నిరంతరాయంగా మజ్జిగ, శీతల పానీయాలు, మరియు మంచినీటి పంపిణీ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలకు బండి రామకృష్ణ పలు సూచనలుజాగ్రత్తలు ముఖ్యం వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బయటకు రావద్దు వృద్ధులు, చిన్న పిల్లలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు రాకపోవడం ఉత్తమం.అవసరమైతేనే తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే, గొడుగు, మంచినీళ్ల బాటిల్ వంటి తగు జాగ్రత్తలతో రావాలి.చేయూతనివ్వండి పాదచారులు, ప్రయాణికుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమ తమ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి తమ వంతు సేవలు అందించాలి.పెద్ద సంఖ్యలో పాల్గొన్న జనసేన నాయకులు ఈ సేవా కార్యక్రమంలో ఈడేపల్లి శక్తిగుడి దేవాలయ ప్రతినిధులు విన్నకోట నరసింహారావు, ఆళ్ల శివ, ఆళ్ళ మాధవ, వేమూరి బుజ్జి, సుధాబత్తుల తిలక్, జోగి అంజయ్య, పులిచర్ల ప్రసాద్, మరియు సూదగాని చరిత్ పాల్గొన్నారు.అలాగే జనసేన పార్టీ ముఖ్య నాయకులు గడ్డం రాజు, గళ్ళా తిమోతి, మహమ్మద్ సమీర్, కర్రి మహేష్, పినిశెట్టి వేణు, కొక్కు రాజేష్, కొట్టె వెంకట్రావు, కూనపురెడ్డి ప్రసాద్, ఈవన మణిబాబు, శాయన శివయ్య, వడ్డీ కిశోర్, ఉడుముల బుజ్జి, గణేషన్ రామారావు, పెద్దసింగు చిరంజీవి, బీరం సుదర్శన్, ఘంటసాల బుజ్జి, జొన్నల సూర్య, మోకా చిరంజీవి, పలనియప్పరెడ్డి కోటి, తోట భాస్కర్, జన్ను నాగరాజు, బొద్దుల పవన్, ముత్తిరెడ్డి పృథ్వి, మహేష్, మంత్రి పృద్వి, మోకా రవి, గంపల కృష్ణ, రామ్ జ్యోతి, గణేష్, సాయి, ఏరువ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వంతో పాటు దాతల సహకారంతోనే పార్కుల అభివృద్ధి

**పర్యావరణ పరిరక్షణలో పార్కుల పాత్ర కీలకం**

**45వ డివిజన్ పార్కును పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

నగరాల అభివృద్ధిలో, పర్యావరణ పరిరక్షణలో పార్కులు ముఖ్యపాత్ర పోషిస్తాయని, ప్రభుత్వ సహకా రంతో పాటు దాతల సహకారం ఉంటే పార్కులను మరింతగా అభివృద్ధి చేయవచ్చని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు అన్నారు.మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సిడింబి అగ్రహారంలోని శ్రీ రాయపాటి శ్రీరాములు మెమోరియల్ పార్క్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. దాతల సహ కారంతో రిపేరు చేయించిన పిల్లల ఆటల వస్తువులు, నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ, పార్కులోని మొక్కలు, ఓపెన్ జిమ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పార్కుకు ఉదయాన్నే వచ్చే వాక ర్స్‌తో కమిషనర్ ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ...గతంలో ఈ పార్కును సందర్శించినప్పుడు పిల్లల ఆట వస్తువులు పాడై పోయి, ప్రహరీ గోడ కూలిపోయి ఉంది. ఈ విషయాన్ని గమనించి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి. ఫణీ కుమార్ స్థానిక దాతల సహకారంతో ఆట వస్తువులను బాగు చేయించి, ప్రహరీ గోడను నిర్మిం చి, ఇనుప వస్తువులకు రంగులు వేయించడం అభినందనీయం. దీనివల్ల పార్కు ఎంతో అం దంగా తయారైంది.మౌలిక సదుపాయాల కల్పనకు హామీపార్కులో లైటింగ్ సరిపోవడం లేదని, మరి కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని వాకర్స్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే క్రింది స్థాయి అధికారులకు సూచించి పనులు త్వరితగతిన జరి గేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఆరోగ్యానికి, ఆహ్లాదానికి కేరాఫ్ అడ్రస్:పార్కుల్లో చెట్లు, పచ్చిక బయ ళ్ళు ఉండటం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రజలు నడక, వ్యాయామం, యోగా చేసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. పిల్లలు పార్కుల్లో ఆడుకోవడం ద్వారా శారీరకంగా దృఢంగా మారడమే కాకుండా, వారిలో స్నేహభావం పెరుగుతుందన్నారు. సామాజిక, సాంస్కృతిక వేడుకలకు కూడా పార్కులు అనుకూలమైన ప్రదేశాలని ఆయన తెలిపారు. పార్కు అభివృద్ధికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పి.వి. ఫణీ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ స్థానికులు ఆర్.వి.ఎస్. మురళీధర్, కాళీపట్నం రఘు, నిమ్మగడ్డ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## సి ఆర్ టి లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం**

**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయిగూడెం**

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్‌గా పనిచేస్తున్న సుమారు 1264 మంది ఉపాధ్యాయులను రెన్యువల్ చేయాలని సి ఆర్ టి యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కలుం వెంకటేశ్ కోరారు. ఈమేరకు శుక్రవారం ఐటీడీఏ కోట రామచంద్రపురం పర్యటనలో భాగంగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్ భార్గవి ని కలిసి సిఆర్టి సమస్యలపై వినతి పత్రాన్ని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి పోసిబాబుతో కలసి వినతి పత్రాన్ని అందజేసారు. 2026- 27 విద్యా సంవత్సరం గాను రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1264 మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం పని చేస్తున్నారని వారిని రెన్యువల్ చేయాలని కోరారు. ఈ సమస్యలపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్ష ప్రధానకార్యదర్శులు తెలిపారు.

### మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల క్షేత్ర గట్టుపై ఉన్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం అధిక జ్యేష్ఠ మాసం శుక్లపక్షం పుష్యమి నక్షత్రం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం నిర్వహించారు. అలాగే వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభు కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, స్నపన అలంకరణ, లలితా సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం అర్చకుడు దేవులపల్లి శ్రీనివాసమూర్తి తీర్థప్రసాదాలు అందించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి వివరాలు తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు భూసేకరణ కూటమి నాయకులకు ఏటీఎం

**మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు**

**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయిగూడెం**




పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం సేకరిస్తున్న భూసేకరణ కుటమి నాయకులకు ఏటీఎంలో మారిందని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విమర్శించారు. బుట్టాయిగూడెం మండలం దుద్దుకూరులో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ప్రభుత్వం సుమారు 4000 ఎకరాలపైగా భూసేకరణ చేస్తుందన్నారు. అయితే ఈ భూసేకరణలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులతో పాటు కొందరు దళారులు, అధికారులు నిర్వాసితుల నుంచి అక్రమంగా కమిషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఒక్కొక్క నిర్వాసితుడి నుంచి 15 నుంచి 20 శాతం వరకు కమిషన్లు తీసుకుంటున్నారని బ్యాంకు లావాదేవీలు కూడా జరుగుతున్నట్లుగా సమాచారం ఉందని అన్నారు. నిర్వాసితుల నుంచి ముందుగానే బ్యాంకు చెక్కులు తీసుకుంటున్నారని ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వం సమగ్రమైన విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. అలాగే భూసేకరణలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు పత్రికల్లో, మీడియాలో వస్తుంటే కనీసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా భూసేకరణలో జరిగే అక్రమాలపై అడ్డుకట్ట వేయకపోతే వైఎస్ఆర్సిపి తరఫున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా పోలవరం నిర్వాసితుల కోసం జరుగుతున్న భూసేకరణలో జరిగే అన్యాయాలు అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. భూసేకరణలో జరుగుతున్న అవినీతిపై సిట్టింగ్ జడ్జితో గాని, సిట్ తో గాని విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతి గ్రామ సచివాలయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశం

- **వడగాల్పులపై అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలి**
- **తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్**

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**





ఆగిరిపల్లి మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నివారణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, వడగాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే ఓఆర్ఎస్ ప్యాకెట్లను మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రజలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలను ఉదయం 10 గంటలలోపే మేతకు తీసుకెళ్లి, అనంతరం ఎండ తీవ్రత సమయంలో బయట ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. వైద్య శాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో హీట్‌వేవ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. అలాగే ఆగిరిపల్లి, చొప్పరమెట్ల గ్రామాల్లో గురువారం మృతి చెందిన వారు వడగాల్పుల కారణంగా కాకుండా అనారోగ్య కారణాల వల్లే మృతి చెందినట్లు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొర్రా దృష్టికి ఏజెన్సీ పాఠశాలల సమస్యలు

**ఆదివాసి టీచర్స్ అసోసియేషన్**

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**



ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపీ మూర్తి దృష్టికి ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ యాజమాన్యాల పాఠశాలల సమస్యలను తీసుకువెళ్లినట్లు ఆదివాసి టీచర్ అసోసియేషన్ తెలిపింది. ఎమ్మెల్సీ గోపి మూర్తి ఏజెన్సీ మండలాల పర్యటనలో భాగంగా శుక్రవారం బుట్టాయగూడెంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశమయ్యారు . ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని ట్రైబల్ వెల్ఫేర్,మండల పరిషత్,జిల్లా పరిషత్ యాజమాన్యాలలోని అనేక సమస్యలను ఏ టి ఏ ప్రతినిధులు ఎమ్మెల్సీ గోపి మూర్తి దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ లో ఇటీవల పదోన్నతులు పొందిన భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పొజిషన్ ఐ.డి.ల పురోగతి గురించి తెలుసుకోవాలన్నారు. ,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల రేషనలైజేషన్ పేరిట కొన్ని పాఠశాలల స్థాయిని తగ్గించడం వలన భవిష్యత్ లో ఎదురయ్యే పరిణామాలు వివరించారు. ఆశ్రమ పాఠశాల్లో నిర్బంధంగా చేయిస్తున్న నైట్ స్టడీ అవర్స్, టర్న్ డ్యూటీస్ వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలోని మండల పరిషత్ యాజమాన్యంలో 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా గుర్తించి వాటికి పి ఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు కోసం అభ్యర్థించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో అనేక సంవత్సరాలుగా సి ఆర్ టి లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించుటకు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సోదెం రాజు,రాష్ట్ర కార్యదర్శి ఇరపా సూర్యచంద్రరావు,ఏలూరు జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం గంగరాజు,జిల్లా కార్యదర్శి మల్లం శ్రీను,జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పైదా సురేష్,ఉపాధ్యాయులు తెల్లం దుర్గయ్య,బరగడ శ్రీను,కూరం బాబూరావు, తాతి వెంకటేశ్వరరావు, ఎన్.సత్యనారాయణ మరియు సి ఆర్ టి అసోసియేషన్ నాయకులు పోసిబాబు,కలుం వెంకటేశ్వరరావు,కంగాల గోపాల్ పాల్గొన్నారు.

## వరి అవశేషాలకు నిప్పు - భారీస్థాయిలో ఎగసిపడి చుట్టు ముట్టిన మంటలు





- **మూడు కిలోమీటర్ల మేర అంటుకున్న వరి అవశేషాలు**
- **పచ్చని చెట్లుకు తాకిన మంటలు**
- **అండ్రంగిలో భారీ మంటలతో ఉలిక్కిపడ్డ గ్రామ ప్రజలు**
- **ధాన్య రాశులకు తృటిలో ముప్పు ఊపిరిపీల్చుకున్న రైతులు**

**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

రైతులు వరి అవశేషాలకు నిప్పు పెట్టడంతో ఎండ తీవ్రతకు ఒక్కసారిగా భారీ మంటలతో ఎగసిపడి సుమారు మూడు కిలోమీటర్ల మేర మంటలు వ్యాప్తి చెంది అండ్రంగి గ్రామానికి చేసుకోవడంతో ఆ గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ పరిణామంతో అప్రమత్తమైన గ్రామ ప్రజలు, రైతులు సాహసోపేతంగా ధైర్యం చేసే ఎక్కడకక్కడ నీళ్లు చల్లడం, స్ప్రేర్లతో పిచికారి చేయడంతో ఎవరికి ప్రాణం నష్టం ఆస్తి నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోగల వట్రపూడి, భీమకోసుపాలెం సరిహద్దుల్లో రైతులు వరి అవశేషాలకు నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ నుండి సుమారు మూడు కిలోమీటర్ల మేర కాకినాడ జిల్లా కాజులూరు మండల పరిధిలోని అండ్రంగి గ్రామానికి భారీ స్థాయిలో విపరీతమైన మంటలతో చెలరేగి చేరుకుంది .దీంతో ఈ అనూహ్యమైన సంఘటన గ్రామంలో ప్రజలను, రైతులను ఒక్కసారిగా భయాందోళనకు గురిచేసింది. మంటలు వేగంగా వ్యాపించి గడ్డి మేట్లు, చెట్లను అంటుకోవడంతో సమీపంలో ఉన్న ధాన్య రాశులకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. దీంతో అప్రమత్తమైన రైతులు తమతమ ధాన్యపురాసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో రక్షించుకోగలరు. వేసవితాపంతోఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో కొందరు రైతులు నిర్లక్ష్యంగా చేలల్లో వరి కంకులు, గడ్డి తగలబెడుతుండటంతో ఇలాంటి ప్రమాదాలు ఇటీవల రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోనే ఎక్కువగా చోటు చేసుకోవడం పరిపాటయింది. రైతులు సైతం మాకు పనైపోయింది మిగతావారి సంగతి మాకు ఎందుకులే అన్నసందాన పలువురు వ్యవహరిస్తున్నారు మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సమీపంలోని ధాన్య రాశులు పెట్టిన రైతులు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వెంటనే రామచంద్రపురం అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించగా, హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎట్టకాలకు భారీ మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది దీంతో స్థానిక రైతులు, గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**అధికారులు హెచ్చరికలు రైతులు భేఖాతర్**

ఇటీవల రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో కాజులూరుకే గంగవరం రామచంద్రపురం మండలాల్లో వరి కోతలు పూర్తి కావడంతో రైతులు పలుచోట్ల వరి చేల్లో మిగిలిన అవశేషాలకు నిప్పు పెట్టటం పరిపాటయిపోయింది. అయితే దీంతో పలుచోట్ల భారీ స్థాయిలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుని ఆస్తి ,ప్రాణ, నష్టాలు జరిగినప్పటికీ రైతుల మాత్రం పట్టువదలను విక్రమార్కుల్లా గడ్డి అవశేషాలు మాత్రం కాల్చకుండా ఉండలేకపోతున్నారు. రెవిన్యూ పోలీస్ వ్యవసాయ యంత్రాంగం ఎప్పటికప్పుడు వరి చేల్లో గడ్డికి నిప్పు పెట్టవద్దని ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ అధికారులు హెచ్చరికలను లెక్కచేయకుండా రైతుల మాత్రం వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. దీంతో శుక్రవారం వరి కంకులకు నిప్పు పెట్టడంతో మరో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అయితే అండ్రంగి గ్రామం మీదుగా జగన్నాథగిరి నుండి ఎర్రపోతవరం వెళ్లే ప్రధాన రహదారి అడ్డుఉండడంతో కొంతమేర ఈ ప్రమాదం అక్కడతోటే ఆగిపోవడం జరిగింది. ఈ రహదారి లేని పక్షంలో మరో రెండు మూడు కిలోమీటర్ల మేర ఈ భారీ మంటలుతో మరింతగా ఆయా గ్రామాల్లో చుట్టుముట్టేలా వ్యాపించేవి.

**హెచ్చరికలు కాదు జీవో పాస్ చేయాలి**

వరి కంకులు కాల్చవద్దు అంటూ రైతులకు ఎచ్చరికలు జారీ చేయడమే కాకుండా దీని మీద స్పష్టమైన జీవో తీసుకొచ్చి ఇలాంటి ప్రమాదాలకు పాటుపడిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షించేలా చేసిన నాడు భయపడతారని లేనిపక్షంలో ఇవి ఇలా కొనసాగుతూనే ఉంటాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా శుక్రవారం జరిగిన ప్రమాదంతో గ్రామస్తులు మాత్రం భయంతో తమ తమ ఏర్పాట్లు చేసుకోవడంతో ఎటువంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చూసుకోగలరు దీనికి తోడు అగ్నిమాపక తల సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడం కూడా ప్రమాదం నుండి బయటపడ్డారు. వ్యవసాయ అధికారులు వరి కంకులు, గడ్డి, పిచ్చి మొక్కలు దహనం చేయడం వల్ల నేల సారానికి ఉపయోగపడే అవశేషాలు, వానపాములు, పంచేంద్రియ జీవులు నాశనం అవుతాయని రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు రైతులు వాటిని పట్టించుకోవడం లేదని అధికారులు తెలిపారు. చేలల్లో మంటలు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలతో పాటు పొగ కారణంగా రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశముందని హెచ్చరించారు. ఇకపై మండలంలో ఎవరైనా నిర్లక్ష్యంగా పంట పొలాల్లో మంటలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మండే ఎండల్లో పెరుగుతున్న బీర్ అమ్మకాలు



**ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో బీర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. మండుతున్న ఎండల కారణంగా ప్రజలు చల్లని పానీయాలతో పాటు బీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నా యి. ఏప్రిల్ 2025తో పోలిస్తే ఏప్రిల్ 2026 లో బీర్ అమ్మకాలు 31.44 శాతం పెరిగా యి. గత ఏడాది ఏప్రిల్‌లో 22.73 లక్షల కేసులు అమ్ముడవగా, ఈ ఏడాది అదే నెలలో 29.88 లక్షల కేసులు విక్రయమయ్యాయి. అలాగే మే నెలలో కూడా అమ్మకాలు భారీగా పెరిగాయి. మే 2025లో తొలి 22 రోజుల్లో 16.42 లక్షల కేసులు అమ్ముడవగా, మే 2026లో అదే కాలానికి 22.21 లక్షల కేసుల అమ్మకాలు నమోదయ్యాయి. ఇది 35.27 శాతం వృద్ధిని సూచిస్తోంది. తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు, వేసవి సీజన్ ప్రభావంతో బీర్‌కు డిమాండ్ పెరిగిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాయంత్రం వేళల్లో వైన్ షాపులు, బార్ల వద్ద వినియోగదారుల రద్దీ కూడా పెరిగినట్లు సమాచారం.

## గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య పరీక్షలు



**ప్రజాభూమిప్రతినిధి - ఆగిరిపల్లి**

గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు, మూత్రంలో చక్కెర శాతం పెరగడం వంటి సమస్యలపై అవగాహన కల్పించే దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జగన్ మోహన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఆయా గ్రామ సచివాలయాల్లో ఆరోగ్య సిబ్బంది గర్భిణీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తీవ్రమైన తలనొప్పి, కళ్లకు మసకగా కనిపించడం, చేతులు కాళ్లు ఉబ్బడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ లక్షణాలను అదుపులో ఉంచితే ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనివ్వడంతో పాటు తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ జగన్ మోహన్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మండల స్థాయి వరకు సుమారు 30 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఇదే కార్యక్రమం ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సంధ్యాప్రియ తెలిపారు.

## పశ్చిమఏజెన్సీలో సినిమా షూటింగ్ సందడి



**ప్రజాభూమిప్రతినిధి - బుట్టాయగూడెం**

పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో సినిమా షూటింగ్ సందడి తిరిగి మొదలయ్యింది. మండలంలోని ధర్మామిడి ప్రాంతంలో శుక్రవారం మొదలైన ఈ షూటింగ్‌కి ముఖ్య అతిధులుగా హాజరైన జాతీయ మానవ హక్కుల నేర నిరోధక విభాగ ఏలూరు జిల్లా చైర్మన్ నడపాల సోమరాజు, పండు భాస్కర్ ప్రథమ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ అనిలా అవినాష్ క్రియేషన్స్ బ్యానర్ క్రింద నిర్మాత టోకూరి వెంకటేష్, ఆర్.ఎస్.ఎన్ నాని దర్శకుడిగా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో గణేష్ రామ్ హీరోగా, స్రవంతి హీరోయిన్ గా నటిస్తున్న ట్లు వివరించారు. మే 7 నుండి ప్రారంభమై చిత్రీకరణ 4 వారాల వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ సినిమా షూటింగ్ దొరమామిడి, బుట్టాయగూడెం, చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్ఎస్ఎన్ నాని మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఉన్నటువంటి ప్రకృతి ప్రదేశాలను చూపిస్తూ మంచి కథని ఆడియన్స్ కి అందజేస్తామని అన్నారు.

## వడదెబ్బ నివారణకు అప్రమత్తంగా ఉండాలి : వైద్యుల విజ్ఞప్తి


**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



మండల పరిధిలోని ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ నరేంద్రకృష్ణలు మండల ప్రజలకు వడదెబ్బ (సన్ స్ట్రోక్) పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీరు, మజ్జిగ, పళ్లరసాలు వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం కలిగిన తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలని, రోజుకు కనీసం 15 గ్లాసుల మంచినీరు తాగాలని తెలిపారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ రోజుకు రెండు పూటల శుభ్రంగా స్నానం చేయాలని, భోజనం మితంగా చేయాలని సూచించారు. అత్యవసరం లేకపోతే ఎండ వేళల్లో బయటకు వెళ్లకుండా ఇంటి పట్టునే ఉండాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండ ప్రభావానికి త్వరగా గురయ్యే అవకాశముండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే సన్ స్ట్రోక్ నుంచి రక్షణ పొందవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

## రైతులు ఖరీఫ్ సాగుకు సమయాత్తం కావాలి

**కాజులూరు మండల వ్యవసాయ అధికార అశోక్**




**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

2026 ఖరీఫ్ సాగు కోసం మండలంలో రైతులంతా సమయాత్తం కావాలని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ రైతులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారంకాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో "ఖరీఫ్ 2026 - సాగుకు సమాయత్తం " శీర్షికన మండల వ్యవసాయ అధికారి వి అశోక్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ ఖరీఫ్ నందు ఎల్నినో ప్రభావం ఉంటుంది అనే హెచ్చరిక మేరకు రైతులందరూ ఖరీఫ్ సాగుకు ఏ విధంగా సమాయత్తం కావాలనేది ముఖ్యంగా వివరించారు. ఈ మేరకు జూన్ 1వ తారీకు నాటికి సాగునీరు అందుబాటులో ఉంటుందని కావున రైతులందరూ ముందస్తుగా వరి నారు వేసుకొని ,జూన్ 15 నుండి 30వ తారీకు లోపు వరి విత్తనాలు చల్లుకుని, నారుమళ్ళ సిద్ధం చేసుకోవాలని సూచించారు.అలాగే జులై 31 నాటికి వరి నాట్లు పూర్తి చేయాలని , నాటే పద్ధతి లో ఊడ్చే విధానాన్ని అవలంబించాలని , రాయితీ విత్తనాలు, యంత్ర పరికరాలు మరియు మొదలైన వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ సమాచారాన్ని మొత్తం ఒకే మొబైల్ యాప్ అయినటువంటి ఏపీఎంస్ ద్వారా రైతులు వారి స్మార్ట్ మొబైల్ ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. రైతుల సాగుచేసిన విస్తీర్ణానికి మొత్తాన్ని పీఎం ఎఫ్బి వై పథకం ద్వారా ఇన్సూరెన్స్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎరువుల సమతుల్య వినియోగంపై భారతీయ వరి పరిశోధన సంస్థ తరఫున విచ్చేసిన సీనియర్ శాస్త్రవేత్త సిహెచ్ సువర్ణరాణి చే రైతులకు ఎరువుల వినియోగం మరియు మట్టి నమూనా పరీక్ష కిట్ ఏ విధంగా వినియోగించాలని దానిపై అవగాహన కల్పిస్తూ లైవ్ డెమోను చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, కాజులూరు సిహెచ్ ప్రశాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు సత్యదేవి, సాహిత్య, సౌమ్య మరియు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 23, మే 2026

## జిల్లాలో జనగణన 86.39 శాతం పూర్తి చేసినట్టు వెల్లడి

-జిల్లా కలెక్టర్ కె వైత్రీ ఎల్వి.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో జనగణన ను 86. 39 శాతం పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ కు తెలియజేసారు. రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం ఇంటింటి జనగణన కార్యక్రమంపై రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె. నివాస్ తో కలిసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో ఎస్.ఎస్.రావత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ రావత్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్లగణన కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 18 లక్షల 97 వెల 469 మంది కి గాను, 16 లక్షల 39 లక్షల 307 జనాభా గణన పూర్తిచేశామన్నారు. మిగిలిన జనగణనను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పెషల్ సీఎస్ రావత్ కు తెలియజేసారు.

## ఓటరు నమోదుకు సహకరించాలి:ఆర్డిఓ సరళవతి.

-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజనపై రాజకీయ పార్టీలతో సమావేశం.




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

నెం.42 రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి , రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. సరళావతి కోరారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల దరఖాస్తుఫారాలైన ఫారం 6, 7, 8 ల స్థితి, ఓటర్ల మ్యాపింగ్, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ (డీఎస్ఈ), పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై చర్చించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించిన షెడ్యూల్, బూత్ లెవల్ అధికారుల ఇంటింటి సందర్శనలు, ఫారాల పంపిణీ, కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి అవసరమైన పత్రాలు వంటి అంశాలను విపులంగా వివరించారు.ఇంత వరకు ఓటర్ల మ్యాపింగ్ నియోజకవర్గం నందు 64.32శాతం అయ్యినదని, 1200 ఓట్లు దాటిన పోలింగ్ స్టేషన్ లను గుర్తించి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ లో బాగంగా కొత్త పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్లను (బి ఎల్ ఏ) నియమించి, 100% ఓటరు నమోదుకు బి ఎల్ ఓ లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలకు ఆర్డీఓ సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో టీడీపీ టౌన్ మాజీ అధ్యక్షులు ఉండవల్లి శివ, టిడిపి నాయకులు చప్పిడి సతీష్; వైఎస్ఆర్సీపీ నాయకులు కొయ్య బంగారు బాబు,పోతంరాజు బాబూరావు,పొలినాటి వర ప్రసాద్ , జనసేన టౌన్ సెక్రటరీ ఎస్. శ్రీహరి పంతులు, టౌన్ ప్రెసిడెంట్ జి. కృష్ణ, బి.ఎస్.పి. పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్. కాళీ పాల్గొన్నారు. అధికారుల తరపున తహశీల్దార్,రామచంద్రపురం, కాజులూరు , కె. గంగవరం ,మున్సిపల్ కమిషనర్, రామచంద్రపురం, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్లు, ఎన్నికల ఆపరేటర్లు హాజరయ్యారు.

## పాడా పరిధిలో అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు

- పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి బ్యూరో- కాకినాడ

పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) పరిధిలో చేపట్టుతున్న వివిధ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, పాడా చైర్మన్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పాడా పరిధిలో పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన పలు ప్రాజెక్టు పనుల పురోగతిపై పాడా, పిఠాపురం మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, డ్వామా, మత్స్య శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పాడా పీడీ డా. ఎన్.వి. శివరామ్ ప్రసాద్ వివిధ శాఖల వారీగా ప్రస్తుత పనుల స్థితిగతులు, పురోగతి అంశాలను అలానే నియోజకవర్గంలో సెజ్, విద్యుత్తు శాఖ అలానే సంక్షేమ వసతి గృహాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జనగణన, టెంపుల్ టూరిజం, వరదల కారణంగా దెబ్బతిన్న పనుల పునరుద్ధరణ, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, మినీ గోకులాలు, పాఠశాల అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్ తదితర అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గంలో పాడా పరిధిలో రూ.469.23 కోట్ల అంచనా వ్యయంతో 74 రకాల అభివృద్ధి పనులు



చేపట్టినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే రూ.93 కోట్ల వ్యయంతో 62 పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణం పరిస్థితులు నిర్మాణ పనులకు అనుకూలంగా ఉన్నందున వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేసి పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి రాజీ లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఏపీఎంఎస్ఐడీసీ శాఖల ద్వారా అధిక సంఖ్యలో పనులు కొనసాగుతున్నాయని, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పూర్తయిన పనులకు వెంటనే క్లోజర్ ప్రక్రియ పూర్తి చేయాలని, అమలులో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సమావేశంలో ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం కమిషనర్ కనకారావు, గొల్లప్రోలు కమిషనర్ శ్రీనివాసరావు, పిఠాపురం మరియు గొల్లప్రోలు తహసీల్దార్లు, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, ఏపీఎంఎస్ఐడీసీ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారులకు అండగా ఇన్వెస్టర్స్ డెస్క్

- జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు
- సింగిల్ విండో సెల్‌తో వేగవంతమైన సేవలు
- పారిశ్రామిక అభివృద్ధికి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నూతన చొరవ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా చేయూతనందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఇన్వెస్టర్స్ డెస్క్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, స్థానిక వనరుల వినియోగ సామర్థ్యమూ మెరుగుపడి సుస్థిర అభివృద్ధికి వీలవుతుందని పేర్కొన్నారు. కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లోని ఇన్వెస్టర్స్ డెస్క్ - సింగిల్ విండో సెల్ ద్వారా ఔత్సాహికులకు అన్ని విధాలా చేయూతనందించేందుకు ఏర్పాట్లు



చేసినట్లు తెలిపారు. ఈ డెస్క్ ద్వారా పెట్టుబడిదారులు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు, లైసెన్సులు, శాఖల సమన్వయం వంటి అంశాలలో సులభతర సేవలు అందించడంతో పాటు, వివిధ రకాల సేవలకు మార్గనిర్దేశనం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, ప్రోత్సాహకాలు వంటి సమాచారాన్ని అందించడంతో పాటు పారిశ్రామిక యూనిట్లను విజయవంతంగా నడిపించేందుకు మార్గదర్శనం లభిస్తుందని వివరించారు. పరిశ్రమలు నడపటంలో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటి పరిష్కారానికీ చేయిపట్టి నడిపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, కొత్త పరిశ్రమల స్థాపనకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించాలనుకునే పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలకు అనువైన, అవసరమైన భూమిని సమకూర్చడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డీఐసీ జనరల్ మేనేజర్ ఎం.మధు (98857 29555), ఇన్వెస్టర్ డెస్క్ ఇన్‌ఛార్జ్ డా. సుమన్ (94943 75951)ను సంప్రదించవచ్చని తెలిపారు.

**జి.కొండూరులో సీబీజీ ప్లాంటు!:**

ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లాలో ఐవోసీ-జీపీఎస్ సంస్థచే స్థాపించబోయే కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటు ప్రతిపాదనకు ఆమోదం లభించిందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశ్రమ జి.కొండూరు మండలంలోని కడింపోతవరం గ్రామం పరిధిలో రానుంది. ఇందుకు అవసరమైన భూమిని ఐవోసీ జీపీఎస్‌కు ఈ సంస్థ మాతృ సంస్థ అయిన ఐవోసీ లిమిటెడ్ తనకు చెందిన భూమిలో కొంత భూమిని కేటాయిస్తున్నారన్నారు. ఈ పరిశ్రమ ద్వారా జిల్లాకు రూ. 120 కోట్ల పారిశ్రామిక పెట్టుబడులు రానున్నాయని.. ఈ పరిశ్రమ ద్వారా 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

## ఈ నెల 24న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- 10,119 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 23 కేంద్రాలు
- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈ నెల 24న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. అయినా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. యూపీఎస్సీ ఇన్‌స్పెక్టింగ్ అధికారులు హర్వేష్ కుమార్, సునీల్ కుమార్‌తో కలిసి కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. విజయవాడలో 23 ఉప కేంద్రాల్లో 10,119 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ నెల 24న ఆదివారం ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు పేపర్-2కు పరీక్ష జరగనుందన్నారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే కేంద్రం లోపలకు రావాల్సి ఉంటుందని.. అందువల్ల అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఐటీ గాడ్జెట్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లైజన్ ఆఫీసర్ కమ్ లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్స్, వెన్యూ సూపర్‌వైజర్లు, ఇన్విజిలేటర్లు తదితరులను నియమించినట్లు వెల్లడించారు.

రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, మునిసిపల్, పోస్టల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీరుతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, సమన్వయ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో తీవ్రమైన వడదెబ్బ (హీట్ వేవ్) పరిస్థితులు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా స్థాయి అత్యవసర సహాయ కేంద్రం (కాల్ సెంటర్) నెంబర్: 98499 03879.
- మే 23 నుండి నెల రోజుల పాటు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" (మన కాకినాడ - మన బాధ్యత)
- జూన్ 5 నుండి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం.
- జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి బ్యూరో - కాకినాడ

వేసవి నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేటు వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించి జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న హీట్ వేవ్ పరిస్థితులలో ఆరోగ్య రక్షణకు ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, అత్యవసర ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టరేటులో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ సేవలు, ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా పట్టన పారిశుధ్య డ్రైవ్ ల నిర్వహణ, జిల్లాలో జూన్ 5 నుండి ప్రారంభమౌతున్న ఓటరు జాబితాల స్పెషల్ ఇంటన్సీవ్ రివిజన్ ప్రక్రియకు ప్రజా సహకారం అంశాలపై వివరించారు.

**హీట్ వేవ్ పరిస్థితుల పట్ల జాగ్రత్తలు వహించండి**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా తీవ్రమైన ఎండలు, వడదెబ్బ (హీట్ వేవ్) పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ కోరారు. ముఖ్యంగా ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయట తిరగవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో డీహైడ్రేషన్ కారణంగా కొన్ని మరణాలు కూడా సంభవించిన దృష్ట్యా, రాబోయే నాలుగు ఐదు రోజులు వృద్ధులు, చిన్న పిల్లలు, మరియు గర్భిణీ స్త్రీలు ఈ సమయంలో బయటకు రాకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎక్కువ నీళు తాగాలని, నీడ ఉన్న చోటనే ఉండాలని కోరుతూ, ఇందుకోసం నగరంలో చలివేంద్రాలు, బస్ షెల్టర్ల వద్ద షేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో కానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కానీ సంప్రదించాలని, అక్కడ ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరియు అవసరమైన మందులన్నీ సిద్ధంగా ఉంచామని స్పష్టం చేశారు. అలాగే ఉపాధి హామీ కూలీలు, వెజ్ సీకర్లు పనులు త్వరగా పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లేలా ఆదేశాలు ఇచ్చామని, వ్యవసాయ కార్మికులు కూడా ఉదయం 10:00 గంటల



తర్వాత పొలాల్లో ఉండకూడదని కోరారు.

**సమస్యల తక్షణ పరిష్కారానికి 24 గంటల ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (కాల్ సెంటర్): కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్**

జిల్లా స్థాయిలో ప్రజలు ఎదుర్కొనే వివిధ అత్యవసర సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో 24 గంటలు అందుబాటులో ఉండే ఒక ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. జిల్లా ప్రజలు తమ సమస్యల కోసం 98499 03879 నెంబర్‌కు ఏ సమయంలోనైనా కాల్ చేయవచ్చని తెలిపారు. వరి/ధాన్యం కొనుగోలులో దళారుల సమస్యలు ఉన్నా, ఎవరైనా అనధికారికంగా డబ్బులు డిమాండ్ చేసినా, లేదా మంచినీళ్ల సమస్యలు, అగ్ని ప్రమాదాలు, వైద్య అత్యవసరాలు తలెత్తినా ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. వీటితో పాటు వరదలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, లేదా రౌడీ షీటర్లు ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా ప్రజలు భయపడి లొంగిపోకుండా వెంటనే ఈ కాల్ సెంటర్ నెంబర్‌కు సమాచారం అందిస్తే జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

**రేపటి నుంచే "మన కాకినాడ - మన బాధ్యత" పేరిట ఆపరేషన్ క్లీన్ స్వీప్**

ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రేపటి నుండి (మే 23) రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' పరిశుభ్రత డ్రైవ్‌ను కాకినాడ జిల్లాలో "మన కాకినాడ - మన బాధ్యత" అనే నినాదంతో నెల రోజుల పాటు అన్ని అర్బన్ స్థానిక సంస్థలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రకటించారు. రేపు ఉదయం 6:00 గంటలకే కాకినాడ నగరంలోని గాంధీ పార్క్ వద్ద ఈ క్లీన్ లైన్ డ్రైవ్ ప్రారంభమవుతుందని, కలెక్టర్ స్థాయి నుండి సానిటరీ వర్కర్ వరకు అందరూ ఇందులో ప్రత్యక్షంగా పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు పనులు జోన్-1 లోని వార్డులు 40, 44, 45, 46 లలో మరియు జోన్-2 లోని వార్డులు 38, 39, 41, 42, 43 లలో మొదలవుతాయని వివరించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో నాలుగు వారాల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని వారం వారం ఒక థీమ్ తో నిర్వహించడం జరుగుతుందని , అందులో భాగంగా మొదటి వారం రోడ్ల శుభ్రత మరియు గార్బేజ్ పాయింట్స్ (ఎల్లో/ఆరెంజ్ స్పాట్స్) తొలగింపు, రెండో వారం డ్రైన్లు మరియు నాలాల క్లీనింగ్, మూడో వారం హోటళ్లు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్ల వంటి బల్క్ వేస్ట్ జనరేటర్ల నుండి తడి-పొడి చెత్త సేకరణ మరియు ప్రాసెసింగ్, నాలుగో వారం పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రతను చేపడతామని స్పష్టం చేశారు. పట్టణాలను సుందరంగా, ఆరోగ్య ప్రదంగా తీర్చిదిద్దే లక్ష్యంగా చేపడుతున్న ఈ బృహత్తర పరిశుభ్రతా డ్రైవ్‌లో ప్రజలు, స్వచ్ఛ వాలంటీర్లు, ఎన్జీఓలు అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**జూన్ 5వ తేదీ నుండి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ**

ఓటరు జాబితాలను స్వచ్ఛతతో, పారదర్శకతను పెంపొందించేందుకు ఎన్నికల కమీషన్ చేపట్టిన జూన్ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ) కార్యక్రమం 5వ తేదీ నుండి ప్రారంభం కానుందని కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ తెలియజేశారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు బీఎల్ఓలు (దీూా), వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు మరియు ఎన్నికల అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకూ బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందజేసి, నింపిన వాటిని తిరిగి సేకరిస్తారన్నారు. అనంతరం జూలై 21న ముసాయిదా ఓటరు జాబితాలను ప్రచురిస్తారని, జూలై 21 నుండి ఆగష్టు 20 వరకూ ఈ జాబితాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. జూలై 21 నుండి సెప్టెంబరు 18వ తేదీ వరకూ ప్రజల నుండి అందిన వినతులు, అభ్యంతరాలను ఈఆర్ఓలు పరిశీలించి, 2026 సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటరు జాబితాలను ప్రచురించి ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈఆర్ఓ లు తిరిస్కరించిన వాటిపై జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టరుకు అప్పీలు చేసుకోవచ్చున్నారు. అలాగే క్వాలిఫైయింగ్ తేదీ 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. అనర్హులను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేకర సవరణ కార్యక్రమం సాగుతుందని, ప్రజలు ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.